SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

ఆర్యమూర్తి, మరళూరు

ఉపవాసచికిత్స

బెజవాడ, 1922

Record no. 621

Āryamūrti, Maraḷūru

Upavāsacikitsa

Bejavāḍa, 1922

Record no. 621

Bibliographic Record Target

ఆర్యమూర్తి, మరళూరు.

ఉపవాసచికిత్స / మరళూరు ఆర్యమూర్తిచే వ్రాయబడినది.- బెజవాడ : ప్రకృతి కార్యాలయము, 1922.

6, 2, 2, 109, 3, 4 p. ;18 cm.

Record no. 621

Āryamūrti, Maraḷūru.

Upavāsacikitsa / Maraḷūru Āryamūrticē vrāyabaḍinadi.- Bejavāḍa : Prakṛti Kāryālayamu, 1922.

6, 2, 2, 109, 3, 4 p. ;18 cm.

Record no. 621

పరిష్కృతి గ్రంథమాల 5.

ఉపవాసచికిత్స.

మరభూరు ఆర్యమూర్తిచే
వ్రాయబడినది.

ప్రకాశకులు:

పరిష్కృతి కార్యాలయము,

బెజవాడ.

1922.

[వెల రు 1-0-0

…ల శాశ్వత చందాదారులకు 0-12-0

ప్రకృతి గ్రంథమాల.

గ్రంథమాలా గ్రంథములన్నిటిని ఎప్పటికప్పుడు తప్పక కొనుట కంగీకరించి ప్రవేశరుసుము 0—4—0 ముందుగా నొసగువారు శాశ్వతచందాదారులుగ జేర్చుకొనబడుదురు.

ప్రకృతి గ్రంథమాలా శాశ్వత చందాదారులకు రు 1-0-0 కి రు 0-4-0 చొ॥ ధర తగ్గించబడును.

తగ్గింపుధరలు ప్రకృతి పత్రిక చందాదారులకు కావుసుమా ?

1. తొట్టి స్నానములు. త్వరలో వెలువడును.

	ఇతరులకు.	చందాదారులకు.
2. మలబద్ధకము	0 -8-0	0 -6-0
3. సూర్యకిరణ చికిత్స	0-12-0	0 -9-0
3 ఎ, ఆరోగ్యప్రభాకరము (అనుబంధము)	0 -4-0	0 -3-0
4. ఆరోగ్యాదర్శము	0 -8-0	0 -6-0
5. ఉపవాస చికిత్స	1 -0-0	0-12-0

6. కశేరుకాసమీకరణచికిత్స (త్వరలో వెలువడును).

7. సిఫ్ చికిత్సావిధానము (త్వరలో వెలువడును).

అడ్రెసు:—మేనేజరు, ప్రకృతిఆఫీసు,
బెజవాడ.

ప్రకృతిగ్రంథమాల. నెం. 5.

ఉపవాసచికిత్స

మరఖూరు ఆర్యమూర్తిచే

వ్రాయబడినది.

ప్రకాశకులు

ప్రకృతి కార్యాలయము

ఆంధ్ర గ్రంథాలయ ముద్రాక్షరశాల, లిమిటెడ్,
బెజవాడ.

1922

కాపీరైటు] [వెల రు 1-0-0

OM!

DEDICATED.

TO

The Sacred Memory

OF

My Revered & Affectionate Mother,

MARALOOR NARANAMBA.

ఈ పుస్తకము నా ప్రియజనని యగు
మరళూరు నారణాంబ కంకితము చేయబడినది.

ఓమ్

ప్రాకృత చికిత్సాభిమానులారా!

గ్రంథరచనమున నియ్యదియె ప్రథమ ప్రయత్నమగుటచే నిందేలోపములుండిన చికిత్సాభిమానులు నాకు దెలిపిన వందన శతంబులతో నందుకొని యానందముతో కృతజ్ఞతాపూర్వకముగ సంస్కరించుకొన నభిలషించుచున్నాడను.

ఏతద్గ్రంథమును స్వీకరించి నాకత్యంత ప్రోత్సాహమొసగినట్టి మన్మిత్రులగు శ్రీయుత పుచ్చా వేంకటరామయ్యగారికిని నాకుండిన దీర్ఘ శిరోవేదనమును ప్రకృతి చికిత్సతోనే మాన్పి నాకీ చికిత్సయందు దమితాభిమానము గలుగం జేసిన మత్ప్రియ గురువర్యులగు శ్రీముదార్య నారాయణమూర్తిగారికిని ఏతద్గ్రంథ రచనమునకు సహాయముగ గైకొన్న ప్రకృతి చికిత్సాగ్రంథముల కర్తలకును నేనెంతయు కృతజ్ఞుండను.

ఇట్లు విన్నవించు,

ది 11-11-21 దొడ్డబళ్ళాపురము. } బుధజనవిధేయుండు, మరళూర్ ఆర్యమూర్తి.

ఈలఘుపుస్తక రచనమునకై చదివి మరి యాధారముగ గైకొన్న ప్రకృతి చికిత్సాగ్రంథములు.

గ్రంథము.	భాష.	గ్రంథకర్త.
1 అభినవవైద్యశాస్త్రము	తెనుగు	లూయికూనెగారు
2 ముఖవైఖరీవిద్య	,,	,,
3 రోగారోగ్య వివేకము	,,	,,
4 ఋషిజీవనప్రకాశము	తెనుగు	నారిశెట్టి హనుమయ్యగారు
5 మలబద్ధకము	,,	పుచ్చా వెంకటరామయ్యగారు
6 తొట్టిస్నానములు	,,	,,
7 Practical water healing	ఇంగ్లీషు	K. L. శర్మ, B. A. B. L.
8 ఉపవాసచికిత్స	హిందీ	బాబూరామచంద్రవర్మ
9 ఆరోగ్యజీవనము	కన్నడము	ఎం. ఎం. హార్డేకర్
10 Return to nature	ఇంగ్లీషు	Adolf Just
11 ఆరోగ్యదర్శనము	తెనుగు	మహాత్మాగాంధి గ్రంథమున భాషాంతరీకరణము; పుచ్చా వెంకటరామయ్యగారు
12 మానవ ఆయుష్యము	హిందీ	డా. సాకవళేకరు
13 దుగ్ధచికిత్స	,,	పండిత రామనారాయణశర్మ
14 వైదికచికిత్సాశాస్త్రము	,,	దామోదరశర్మ సాకవళేకరు
15 ప్రకృతి పత్రికా సంపుటములు	తెనుగు	
16 భారతీయ యువక శరీర రక్షక	,,	ప్రొఫెసర్ మాణిక్యారావు
7 How to live long	ఇంగ్లీషు	Dr. W. W. Hol, A. M. M. D

ఓమ్

దొడ్డబళ్ళాపురము ప్రకృతి చికిత్సా మండలివారు ముద్రింపదలచుకొన్న స్వాభావిక వైద్యగ్రంథములు.

1 వాయుచికిత్స	2 హవనచికిత్స
3 దుగ్ధచికిత్స	4 మానసిక చికిత్స
5 మృణ్మయచికిత్స	6 వ్యాయామచికిత్స
7 యోగచికిత్స	8 ప్రకృతిజీవనము ఆనందజీవనం
9 ఆయుర్వృద్ధి	10 సంతానకల్పద్రుమ

పై గ్రంథములలో నేగ్రంథమైనను నంకితమొనర్చుకొన నిచ్ఛగించు ప్రకృతి చికిత్సాభిమానులు రూ (80) మండలి కార్యదర్శిపేరఁ బంపిన, వారిని మండలి పోషకులుగఁ జేర్చుకొని మిక్కిలి కృతజ్ఞతావందనములతో నుత్తమప్రతులు పది వారికొసగబడును.

మరియు ముద్రించు ప్రతిపుస్తకమును వారి కుచితముగ బంపఁబడును.

Dodballpur.

M. A. MURTHY,
Naturo-Pathic Association.

విషయసూచిక.

రెండవభాగము.

నివేదనము.

ప్రపంచమందలి సమస్తజనులును ఆయురారోగ్యము లపేక్షించుట ప్రతివారికిని విదితమే. అయిన నపేక్షించు టెంత సులభమో, యార్జించుటయు నంతకష్టమే. కాని కష్టమని విడుచుట శుభాపేక్షకుల లక్షణమా? కాదు కాదు. "కష్టే ఫలే" యన్నట్లు కష్టసహనుల కిష్టార్థంబు లబ్బకపోవు. కాని పారమార్థికచింతతో ప్రపంచవాంఛలను పారదోలి దీర్ఘాయురారోగ్యంబులం బడయుచుండిన భారతీయు లప్పు డైహికానందముల కాసించి, ఆచారవిచారములం బాటించక వివిధ నవీనవైఖరుల జిక్కినారు. మరియు వారివారి వివిధేచ్ఛలను దీర్చుకొనన నిచ్చగించి ప్రకృతిదేవి (శాసనము) యాజ్ఞలనతిక్రమించుచున్నారు. గనుక దండనలు విధవత్తములు. దండనలను బహువ్యాధులంజిక్కి భారతీయులు నిర్బలులు, నిస్తేజులు, నిరుత్సాహులు, మరి నల్పాయుష్యులును, నగుచున్నారు. కాబట్టి వచ్చియుండు రోగమును పోగొట్టుకొనుటకన్న రోగమునే రాకుండ జేసికొనుట అత్యుత్తమము. Prevention is better than cure) యనునట్లు ఆరోగ్యాపేక్షకు లందరును ఆంగ్లము లోనుండు నీసామెతను జ్ఞప్తియందుంచుకొని విహితమగు అహారాచరణముల నాచరించుట మంచిది. ఇదియే యుత్తమమార్గము. మన మెప్పుడు ఆహారపానీయవిహారాది విషయములలో నుండు నియమములను నతిక్రమింతుమో యపుడే యేదో యొక వ్యాధి మనలను జుట్టుకొనక మానదు. అదియే మన యపరాధమునకు శిక్ష. ప్రకృతియొక్క (Nature) నియమోల్లంఘనమువలన మనుష్యుడు పశిక్ష ననుభవింపవలసివచ్చునో

యది యే రోగమని "డాక్టరు H. F. మాడ్ లాక్సు యనునతడు చెప్పినాడు. న్యాయమగు ప్రభుత్వమున నాయా యపరాధమున కనుసారమగు దండన నేలాగున విధింపఁబడుచున్నదో నట్లే నీప్రకృతి సామ్రాజ్యములోను శాసనోల్లంఘనమునకు తగు శిక్ష తప్పక రోగరూపమున విధింపబడుచున్నది. ఆ యపరాధి రాజాధిరాజుగాని, సేవకుడుగాని, పండితుడుగాని, పామరుడుగాని, ధనికుడుగాని, యథవా దరిద్రుడుగాని ప్రకృతి విధించు శిక్షను అనుభవించియే తీరవలయును. అది యెవనికిని దప్పినది కాదు. కనుక రోగము కనుపడినయుత్తరక్షణముననే తా నపరాధనని యెరిగి న్యాయమగు చికిత్సయను ప్రాయశ్చిత్తమును పొందవలయును. ఇది మధ్యమమార్గము. ఇట్లు జేయక కనుపడినవారియొద్దనెల్ల వివిధౌషధములను బుచ్చుకొని నిరోగికానెత్నించిన నది రెండవయపరాధముగ పరిణమించి మరింత విశేషశిక్షకు గురి కావలసివచ్చుచున్నది. ఇది కనిష్టమార్గము. కాబట్టి రోగమను పెనుభూతమునుండి ప్రథమముననే దూరముగానుండుటకు తగు సాధనోపాయముల నెరుగుట మానవకర్తవ్యము. కాబట్టి నీ లఘుపాత్రమున రోగము రాకుండఁజేసికొను కొన్నిసులభమార్గములను, మరియు రోగులు నిరోగులగుటకు తగు ప్రాకృతోపచికిత్సావిధానములను గురించియు వ్రాయఁబడియున్నది. అభిమానులీగ్రంధమందలి మార్గావలంబకులై ఆయురారోగ్యముల బొందినను నితరులకు నీ ప్రాకృతచికిత్సను తెలియజేసినను నీ గ్రంథరచనలో నాకు కలిగిన పరిశ్రమ సఫలత నొందినట్లు భావించెదను.

—మా. ఆర్యమూర్తి.

ఉపవాసచికిత్స.

మొదటి భాగము.

ఆరోగ్యమహాత్వము.

శ్లో॥ ధర్మార్థ కామమోక్షాణాం మూలముక్తం కళేబరం।
తచ్చా సర్వార్థసంసిద్ధై భవేద్యది నిరామయం॥

—భావప్రకాశము

మనుష్యుడు సుఖమపేక్షించియే రాత్రింబవళ్లు నేదైన నొక నియమితకార్యమునుఁ జేయుచునే యుండును. అపేక్షించు సుఖ మిహాపరలోక సంబంధమై యుండవలయును. ఏ సుఖమపేక్షించినను దేహముండియే తీరవలయును. ఇయ్యదిలేక ధనధాన్య వస్తువాహనాది సుఖోపభోగమును పొందుట సాధ్యము కాదు. పరలోక సుఖముసహా యీజడదేహ సహాయముతోనే పొందవలయును. కాబట్టియే కాళిదాసుడు "శరీరమాద్యం ఖలుధర్మసాధనం" ధర్మసాధనమునకు దేహమే మూలమైయున్నదని చెప్పినాడు. భావప్రకాశములోఁజూచిన ఈ దేహము ధర్మసాధనమునకు మాత్రమే కాదు. ధర్మార్థ కామ మోక్ష సంపాదనములకు ముఖ్యసాధనమని చెప్పఁబడినది. "ప్రొఫెసర్ హాక్సలే" యను పాశ్చాత్య పండితుడు Be careful your body is the living temple of god యీ దేహము దేవు

డుండు మందిరముగాన దానిని చాలజాగరూకతతోఁ గాపాడుడని చెప్పినాఁడు. మనకేదియో నొకసమయమున నుపకరించు గొడుగు, కోటు మొదలగు పదార్థములను నెంతో శ్రద్ధతోఁ జూచుచుండ ప్రతినిమిషములోను మనసుఖసంపత్తి కాధారమగు దేహమును మనమెట్లు చూడవలయును? దీనిని చాల శ్రద్ధతోను, మిక్కిలి యక్కరతోను కాపాడుట మానవధర్మము. మన యిహపరసుఖసాధనములకు దేహమత్యావశ్యకమనుటెల్లరెరిగినదే. అయితే యది ఆరోగ్యదశయందు మాత్రముండవలయును. లేనిచో దీనినుండి నేప్రయోజనమును బొందక రోగపీడితమగు దేహమునుండి కష్టప్రాప్తియగుటేకాక విశేషనష్టమును గలుగుచున్నది. అన్నిసుఖముల కాధారభూతమగు దేహారోగ్యదశలో లేనిచో నేయిష్టార్థమును బొందజాలకుండుటయేగాక గడుకష్టములఁజిక్కి తుదకు నరకయాత్ర మాత్రము జేయవలసివచ్చును. గనుకనే ఆరోగ్యము దేహమునకన్న మహత్వమైనది. ఇట్టిమహత్తరమైన ఆరోగ్యములేనియెడల అష్టైశ్వర్యములుండినను నిర్భాగ్యజీవనమగును. జనులు నిరోగులుగనుండుదనుక వైద్యులకు వేతనములిచ్చి రోగిష్టులైనయెడల డాక్టర్లకు జీతములివ్వక నిలిపివేయుపద్ధతి చైనాదేశమున నున్నది. ఇందుచే ఆదేశీయులు ఆరోగ్యమహత్వమును నిరోగులుగనుండినపుడే తెలిసికొనియుందురు. మనవారట్లుగాక రోగము వచ్చినపుడు ఆరోగ్యమహత్వమును తెలిసికొందురు.

దేహారోగ్యము సున్నయైనప్పుడు సమస్తసుఖసంపత్తులును అంకెలేని సున్నవలె వ్యర్థమగును. రోగమునుండి బాధప

డునపుడు దాని నివారణోపాయముతప్ప మరేసుఖాపేక్షయునుండదు.

ఎట్టి త్యాగికైనను ఆరోగ్యభాగ్య మావశ్యకమన్నచో, భోగికి ఆరోగ్యమక్కరలేదా? ప్రతివాడును నారోగ్యమే లేనియెడల తనకత్యంత ప్రియతమమగు ప్రాణమును సైతము గోల్పోవ నిచ్చగించును. కాబట్టి ఆరోగ్యమహత్వ మెట్టిదో తెలియుచున్నదిగదా! ప్రభువుగాని, భృత్యుఁడుగాని, యువకుఁడుకాని లేక వృద్ధుడుకాని సకలజనులును సర్వావస్థలందును, ఆరోగ్యమపేక్షించువారే యైయున్నారు. కాబట్టియే భావప్రకాశగ్రంథకర్త ధర్మాదిచతుర్విధ పురుషార్థములను సాధించుట కారోగ్య మత్యావశ్యకమని చెప్పినాఁడు. "అపాల్పోను" యను పాశ్చాత్య పండితుఁడొక్కఁడు (Health is the worknig man's capital) యని చెప్పియుండు టెంతయో సమంజసము కదా? సాధ్యమైనంతవరకు మొదట ఆరోగ్యమును సంపాదించుము. (Let us get health if we can.) యని అమెరికాలో మహాపండితుఁడని ఖ్యాతివడసిన "ఏమర్సన్" అనునతడు చెప్పినాఁడు. గనుక నారోగ్యసంపాదన సర్వత్రావశ్యకము.

౨. ఆహారము:—ధాన్యములు.

ధాన్యములలో గోధుమలుత్తమము. మనుష్యజీవనమునకావశ్యకమగు జీవతత్వము గోధుమలం దధికముగనున్నది.

గోధుమలను మాత్రమే తిని జీవించవచ్చునని పెక్కుమంది చెప్పినారు. అయినను భరతఖండమున దక్షిణభాగపు ప్రజలకు శీతోష్ణస్థితినిబట్టి గోధుమలంత హితకరముగ పరిణమించవు. బియ్యముమాత్రము ప్రతిభాగపువారికిని ననుకూలమగు ధాన్యముగ నున్నది. దీనితోపాటు నేదైన ద్విదళధాన్యము నుపయోగించియే తీరవలయును. ఎందుకన వాటిలో "నైట్రోజన్" తత్వము బియ్యములోకన్న నెక్కువగ నున్నది. అట్లని కందులు, శనగలు, పెసలు, అనుములు, మినుములు మొదలగు ద్విదళధాన్యములను హెచ్చుగ నుపయోగించుటయు మంచిదికాదు. ఇంగ్లాండు డాక్టరు "హేగ్" అనునతడు ద్విదళధాన్యముల దినుటచే దేహములో నొకవిధమగు క్షారము (acid) కలుగుచున్నదనియు, దానిచే దేహమునకు అపాయమగుచున్నదనియు చెప్పినాడు. గనుక మితముగ వాడవలయును. గోధుమలమీదనుండు తౌడును తియ్యరాదు. ఆతౌడులోనే దాని ముఖ్యమగు సత్వమిమిడియున్నది. గోధుమలను విసిరి వాటిపొట్టును తీసివేసి రొట్టెను చేయరాదు. పొట్టుతో సహా రొట్టెను చేయవలయును. పొట్టుతీయని పిండితో జేసిన రొట్టెకు రుచి యెక్కువ. మరియు బలమెక్కువ. త్వరగా జీర్ణమగును. పొట్టుతీసి చేసిన, ఇవన్నియు వ్యర్థమగును. గోధుమల సారమీ పొట్టులోపోవును. యంత్రములో తయారుచేయు పిండికన్న చేతిలో విసిరిన పిండి శ్రేష్ఠతరము. పొట్టుతీసిన పిండియొక్క రొట్టెను నొకకుక్కకు వేయుచూరాగా కొన్నిదినములలో నది మృతిజెందెననియు, ననంతరము పొట్టుసహితమగు

పిండితో తయారుచేసిన రొట్టెను మఱొకకుక్కకు వేయగ నది మిక్కిలి చులుకుదనము కలిగి బలయుతమై యుండెననియు డాక్టరు "ఓంక్" అనునతడు చెప్పినాడు. కనుక ఉపవాస చికిత్సానంతరము భుజింపబడు నాహారములో నీలోపములు కలుగకుండ నుండవలయును. మఱియు కన్నులకింపు కలిగింపనెంచి ముఖ్యసత్వమును నశింపజేయకుడు. ఆవిరినుండి పక్వముచేసిన భోజ్యములే చాలహితకరములు. కాల్చిగాని వేయించిగాని తయారుపరచిన పదార్థములు మిక్కిలి చెడ్డవి. అవి తినుటకెంత రుచిగానుండునో అంత యపాయమును దప్పక కలుగజేయును.

౩ ఆహారము - పాలు - (Milk.)

పాలు మనుష్యులకు ముఖ్యాహారమని డాక్టరు "మెక్ ఫెడన్" మొదలగు ప్రకృతిశాస్త్రజ్ఞులు తీర్మానించడమేకాక బహుబలకారియనియు, జీర్ణకారియనియు, ననుభవముచే దృఢీకరించినారు. పాలలో ఆవుపాలు శ్రేష్ఠము. కాని నీళ్లుచేర్చరాదు. పాలను పితికినతోడనే త్రాగుట మంచిది. పాలను కాచరాదు. కాచిన జీవతత్వము మార్పుజెంది జీర్ణమగుట కష్టమగును. పాలలో నెప్పుడు పంచదారనుగాని, బెల్లమునుగాని చేర్చరాదు. మంచిపాలు దొరకకపోయినచో గోధుమగంజియే పాలుగ వాడవచ్చును. ఆహారమన్నిటిలోను దుగ్ధాహారమత్యంత శ్రేష్ఠమైనది. పాలంత జీర్ణకారియు, బలకారియు, మరేపదార్థమును లేదు. పాలను బుచ్చుకొన్న కొన్ని నిమిషములలోనె పచనక్రియ ప్రారంభమై రక్తముగ మారుచున్నది. "సద్యః

శుక్రకరః పయః" యన్నట్లు క్షీరము తత్కాల వీర్యోత్పత్తిని జేయు తత్వముగలదిగానున్నది. (Milk is the most completely digestable food) పితికినవెంటనే పచ్చిపాలను పుచ్చుకొనవలయును. కాచినచో మందమేర్పడి జీర్ణాశయమున కాటంకము కలుగును. లేక బిడ్డలకు దూడలకు సైతము పాలు ముఖ్యాహారము. అవెప్పటికిని కాచితాగవు. కనుక పాలయొక్క యమోఘగుణమును మనము పొందవలయునన్న పిండినతోడనే పచ్చిపాలనే పుచ్చుకొనవలయును.

౪ ఉప్పు, కారము, పులుసు.

వీటిని బొత్తిగ విడిచిపెట్టుట చాలయుత్తమము. విడుచుట సాధ్యముకాకపోయినచో మిక్కిలి మితముగ నుపయోగించవలయును. వీటిని సేవించుటచే నానావ్యాధులతో నిడుమలు పడవలసివచ్చును. శాకవర్గమందలి ప్రతిపదార్థములోను పైవస్తువులు కొంచెముండుటవలన వాటినిసయితము నమితముగ వాడరాదు. ఉప్పు తినుటచే రక్తము చెడుచున్నదనియు, నందుచే ననేకవ్యాధులు వచ్చుననియు, దీనిని సంపూర్ణముగ విడిచిపెట్టవలయుననియు, జనులకు తెలియజేయుటకై ఇంగ్లాండులోనొక సంఘమేర్పడియున్నది. ఉప్పును మానుటచే బహుప్రయోజనమాయెననియు, దగ్గు, గుల్ము, అమ్మపోటు, రక్తస్రావము మొదలగు మూలవ్యాధులును ఉప్పును మానుటచే అనేకులకు కుదిరినవని మహాత్మగాంధిగారు స్వానుభవముతో చెప్పినారు. కారమమితముగ దినుటచే

పచనేంద్రియమునకు మిక్కిలి యపాయము సంభవించుచున్నది. ఇందుచే గొందరికి సంగ్రహణిరోగముసహా కలుగుచున్నది. కనుక ఆవ, దాల్చిని, వామింట, జీలకర్ర, మొదలగు మసాలాలు, ఉత్తేజకపదార్థములునగు ఎఱ్ఱగడ్డలు, ఉల్లిగడ్డలు, తిరుగబోతలు మున్నగువాటి నతిస్వల్పముగ నుపయోగించవలయును. ఇవన్నియు ప్రకృతమునకు మిక్కిలి హితముగాను రుచిగాను నూతనముగాని పరిణామములో నహితమునే గలిగించును.

చాలమంది వీటిని మిక్కుటముగ మెక్కుచున్నారు. కనుకనే వారికి సస్యాహారముయొక్క యమోఘ ప్రయోజనము గలుగలేదు. మఱికొందరికి లవణము నెక్కువగ కావలయును. ప్రతిపదార్థమునకు ప్రత్యేకముగ దీనిని వడ్డించియే తీరవలయును. లేనిచో వారికి భోజనమే తృప్తికరముగ నుండదు. ద్రోణిమిరపకాయి లపల్యము, పచ్చిమిరపకాయిల పచ్చడి, నెల్లికాయిలయూరగాయలుండిన తృప్తితో భుజింతురు. కాని యనంతరము పొట్టబరువుతో బాధపడుట నిజము. కొందఱికి పులుసనిన మిక్కిలిప్రీతి. ఇట్టివారికి ప్రథమమున నేయపాయము లేకపోయినను తుట్టతుదకైన భయంకరరోగముతో పీడింపబడుటమాత్రము తప్పదు. కనుక ఉపర్యుక్తవస్తువులను సాధ్యమైనంత తగ్గించుట చాలమంచిది. సాత్త్వికాహారముచే ఆయుర్బలాదులే హెచ్చి సుఖానందములు గలుగుచున్నవి.

శ్లో॥ ఆయుఃసత్త్వబలారోగ్యసుఖప్రీతివివర్ధనాః।
రస్యాఃస్నిగ్ధాః స్థిరాహృద్యా।ఆహారాఃసాత్త్వికప్రియాః॥

మఱియు,

శ్లో॥ కట్వామ్ల లవణాత్యుష్ణ తీక్ష్ణరూక్షవిదాహినః।
ఆహారా రాజసస్యేష్టా దుఃఖశోకామయప్రదాః॥

అని భగవద్గీత ౧౭ అధ్యాయమందు చెప్పబడినది. భగవద్గీతాపారాయణు లెవరైన ఆహారవిచారమును పాటించినారా? కారము, పులుసు, తీపి, ఉప్పు, చేదు మొదలగు తీక్ష్ణపదార్థముల సేవనముచే దుఃఖప్రాప్తి యగుచున్నదని స్పష్టముగనున్నది. కనుక సాధ్యమగువరకును చప్పిడి సాత్త్వికాహారమును పుచ్చుకొని పూర్ణారోగ్యవంతులగుదురని నమ్ముచున్నారము.

౫. భోజన మెన్నిమారులు ?

భరతఖండమునందు రెండుపర్యాయములు భుజించు వాడుకయె మిక్కుటముగ నున్నది. వ్యవసాయదారులును కూలిపనివాండ్రును మూడుమారులు మాత్రము భుజించుచున్నారు. కాని యిటీవల సుశిక్షితులనియు నున్నతవిద్యావంతులని ఖ్యాతినొందినవారును, ఇంగ్లీషువారి పద్ధతి ననుసరించి నాలుగైదుమారులు సయితమాహారమును బుచ్చుకొనుట కలవాటుపడియున్నారు. ఉదయము పడకనుండి లేచినతోడనే ఉపమా, దోసె, పకోడీలు, వడలు మొదలగు పెనముమీద వేయించిన పదార్థములుగాని లేక కొన్ని యుడికించిన ఇతర పదార్థములనుగాని యుపాహారములుగ గైకొని "టీ" అథవా "కాఫీ"ని త్రాగుట విధిగ నేర్పఱచుకొని యున్నారు. ఈయలవాటు మంచిదికాదు. ఇందుచే పచనక్రియ చెడు

చున్నది. రాత్రియంతయు విశ్రాంతితో నుండిన పచనేంద్రియము మేల్కాంచిన పిదప 4, 5 గంటలకాలము పనిచేసిన మీదటగాని యాహార మపేక్షింపదు. అప్పు డాహార మెంత రుచిగానుండునో యనుభవమున దెలియవలయునుగాని వ్రాయనలవిగాదు. ఇంగ్లాండు అమెరికా మొదలగు పాశ్చాత్యదేశములం దిప్పు డనేకమంది సంఘములను స్థాపించి ఉదయభోజనమును విడిచి (no breakfast plan) దినమునకు రెండుపర్యాయములే భుజించవలయునని బోధించుచున్నారు. "డ్యూ" యను డాక్టర్ సదరు విషయమును గురించిన పొత్తమొకదాని రచించినాడు. మన ప్రాచీనకాలపు మంచిపద్ధతులను పాశ్చాత్యు లనుసరించుచుండగ మనము వాటిని పెడచెవిని బెట్టి వారి చెడ్డనడతల నవలంబించుటెట్టి నాగరికతయో తెలియదు.

ప్రాతఃకాలమందలి యాహారమువలన జీర్ణేంద్రియము మీద తటాలున భారమువైచిన పచనక్రియము జరుగదు. అనంతరము ఆడువారి నిర్బంధమువలననో లేక ప్రతిదినాభ్యాసవశముననో మధ్యాహ్నభోజనము చేయవలసివచ్చును. అప్పుడు నిజమైన యాకలి కలిగియుండుటలేదు. ఎట్టిపదార్థమైనను రుచించదు. జిహ్వాచాపల్యమునకు లొంగి కొంతవఱకు జేర్చుదురు. గాని తృప్తియు రుచియు నుండదు. జఠరాగ్ని ప్రదీప్తమైయుండినగదా! ఆహారము రుచించును. మధ్యాహ్నభోజనమునకు కొంతతడవైనయుపుడే, కాఫీహోటేలుకుపోయి యేదైన చిఱుతిండిని తినినగాని వానికి తృప్తియుండదు. రాత్రిభోజనమాల

స్యమని సాయంకాల మదేరీతి చేయుదురు. జిహ్వాపేక్షకు జిక్కి ప్రకృతి నిరోధించు ప్రతివాఁడును "శరీరం వ్యాధిమందిరం" బన్నట్టు సదా రోగియగుచున్నాఁడు. అథవా తిండిపోతును సోమరియునగును. వీరికి ఆకలియనునెట్టిదో భోజనసమయమన్న నెప్పుడో నితాంతముగ దెలియదు. ఉదయ ముపాహారముచే యున్న కడుపుమంటయనియు కన్నులు మంజు క్రమ్ముచున్నవనియు, తలతిరుగుచున్నదనియు జెప్పుదురు. ఇట్లగుట యాకలివలన నెన్నటికినిగాదు. స్వాభావికమగు క్షుద్బాధచే నిట్టి విపరీతపరితాపములు సంభవింపవు. ఇవన్నియు నజీర్ణచేష్టచే తటస్థించునవిగా నున్నవి. అప్పుడు పచనక్రియ ప్రారంభమైనదని యెఱుగవలయును. ఆసమయమున ఒకటి రెండు గంటలైనను నాహారమేమియు బుచ్చుకొనక యుండిన నీ పరితాపములకు మారుగా నానందము కలుగును. తరువాత నిజమగు నాకలి గలుగుచున్నది. అప్పుడు మితముగ భుజించి, మధ్య మధ్య నేమియు దినకనుండిన తిన్నదంతయు జీర్ణమై, నొకవిధమగు నుత్సాహము జనించును. కాలము నతిక్రమించక, రెండుమారులు భుజించిన పచనక్రియ నతిక్రమముగ ప్రవర్తించి సరియగు నాకలి గలిగించును. మన దేశీయుల నేకులీ పద్ధతినే చాలకాలముగ ననుసరణీయముగ నుంచుకొని యున్నారు. దినమునకు రెండుసార్లు భోజనముచేయవలయునని శ్రీభీష్మాచార్యులు యుధిష్ఠిరునకు బోధించినారు. (మహాభారతము శాంతిపర్వము ౨.౨౧ వ అ॥) ప్రాచీనకాలపు గ్రీకులు (గ్రీసు దేశీయులు) బహుకుశాగ్రబుద్ధిగలవారై యుం

డిరనుట సర్వజనవిదితమే. అట్టివారు సయిత మప్పుడు రెండే పర్యాయములు యాహారము గైకొనుచుండునటు లనేక యుదాహరణములున్నవి.

ఆరోగ్యానుకూలమగు సదాచారసత్పథమును వదలి, పెక్కుమంది నెక్కువతూరు లాహారమును భుజించెడు నాచారము ననాచారమని చెప్పిన నేమియు లోపముండదు. పదునైదవ శతాబ్దమున నొక పాశ్చాత్యపండితుడు చెప్పినదేమనగ "నొకసారి భుజించువాడు దేవదూత, రెండుసారులు భుజించువాడు మనుష్యుడు, మూడుసార్లు తినువాడు పశువు" మనలో సయిత మీలోకోక్తి యున్నది.

"ఏకభుక్తి సదాయోగి, ద్విభుక్తి సదాభోగి, త్రిభుక్తి సదారోగి" ఇందుచే ప్రతివారును రెండుపర్యాయముల కన్న నెక్కువభుజించకూడదని విదితమగుచున్నది. పూర్వులిట్టి యాహారక్రమబద్ధులై యుండిరి గాననే యకాలమృత్యువులు, అన్యాయవ్యాధులు ప్లేగ్ మొదలగు ఘోరరోగములు లేక సదారోగ్యయుక్తులై యుండిరి. అక్కడికిని నెన్నియో యుపవాసవ్రతములను సల్పుచునే యుండిరనుటకు మనగ్రంథములే సాక్ష్యములు.

ఇప్పుడన్ననో నియమబద్ధరహితులై పూర్వాచారమును మాటుమణచి, విచ్చలవిడిగ తినుచుండుటచే ప్రత్యేకముగ నీ యుపవాసచికిత్స యను నొకదానిని వ్రాయప్రమేయము కలిగినది.

౬. ఆహారపరిమాణ మెంత?

దినమున కెన్నిపర్యాయములు భుజించవలయుననుట మాత్రము దెలిసిన చాలదు. ప్రతిపర్యాయ మెంతయాహారమును సేవించవలయుననుట తెలిసికొను టత్యావశ్యకము. ఇట్లన కొందరి కాశ్చర్యముగ దోచవచ్చును. వారివారి పొట్ట పట్టినంత తిందురుగాని యెక్కువ నెట్లుభుజింతురని వింతపడుచున్నారు. ఇందు కొకనియమము కల్పించుట విహితముకాదనియే చాలమంది యభిప్రాయము. కొందరు కడుపు కావశ్యకమగునంతయే భుజింతురుగాని, కొన్నివేళలందు ఆహారపరిమితినతిక్రమించి యిష్టానుసార్యముగ పొట్టను నింపుకొనుచుందురు.

కొందరు అన్నకోశము కుత్తుకవఱకున్నదని యంతవఱకును యాహారముచే నింపుచున్నారు. ఇందుచే మిక్కిలి యాయాసమునందివమనము చేసికొనువార నేకమంది యుండుట కొందఱిగియేయుందురు. భోజనద్వయమును మాని యేకభుక్తముతో జీవించువా రెందరో సుఖారోగ్యజీవితమును నడుపుచున్నారు.

ఇట్టివారినిగురించి డాక్టరు అట్కిన్సన్ అనువారు చెప్పియుండినది యేమనగా, "మనము భుజించుటకై పుట్టియుండలేదు. కాని జీవించుట కెంతపదార్థ మావశ్యక మో యంత పదార్థమును భుజించవలయునని జ్ఞప్తియందుంచుకొనుము." (Remember that we should not live to eat but eat to live) అయినను అందరికిని యాహారము సమానప్రమాణముగ నుండవలయునని యెవరును చెప్పరు.

బాలురకు కావలసినంత యువకులకు చాలదు. యవ్వనులకు కావలసినంత వృద్ధులకు నావశ్యకము. మానసికపరిశ్రమ చేయువారికి చాలినంత యాహారము దేహపరిశ్రమముచేయు వారికి చాలదు.

ఇట్టి యాహారపరిమాణ వ్యత్యాసముండినను తమ కెంత యాహార మావశ్యక మో యనుటను నిర్ధరించుకొనుట సర్వజనసాధ్యమైయున్నది. తమకు కావలసిన యాహారము కన్న నధికముగ భుజించువా రిప్పు డెక్కువమంది గలరు. అందువలననే యొకపండితుడు ఆహారములేక జచ్చువారికన్న నెక్కువభుజించి మరణించువా రధికమని చెప్పినాడు. అల్పాహారముచే నేయపాయమును సంభవించదుగాని, యమితాహారముచే తప్పక చెరుపుగలుగుచున్నది. కాబట్టి నెట్టి రుచికల యాహారమైనను నెక్కువ భక్షించరాదు.

అన్నకోశమున నర్ధభాగ మాహారము, నాల్గవభాగము నీరును మిగత నాల్గవభాగము వాయువు నుండవలయునని యాయుర్వేదములో చెప్పబడినది. నాలుగవభాగము వాయువునకై విడుచుటచే శ్వాసాభ్యాసములు సునాయాసముగ జరిగి పుచ్చుకొన్న యాహారము చక్కగ పచనమగుచున్నది. నీరు త్రాగిన భక్ష్యము లెక్కువదిన సాధ్యముకాదని దాహముసయితము పుచ్చుకొనక నాహారమునే యమితముగ భుజించుచున్నారు. ఇంతియే కాదు. ఎంతతినినను తృప్తిలేక మిక్కుటముగ దిని కడుపునొప్పిచే నేలమీదదొర్లి మరికొంత సేపటికి మరల భుజించు భోజనప్రియులు ప్రపంచమున నున్నా

ను. అనేకులు పాసినయన్నమును, చలిదిపదార్థములను పారవేయజాలక భుజించి ఆరోగ్యభగ్నులగుచున్నారు. బంధు మిత్రులెవరైన విందుజేసి భోజనమున కాహ్వానించిన నిటివారికి బహు దొడ్డ సంతసము. నాటిదినము మితిమీరి యారగింతురు.

అనంతరము దానిలో నుప్పతక్కువ, దీనిలో కారమెక్కువ, నెయ్యి లెస్సలేదు, చక్కెర చాలదని చెప్పుకొనుచు భుజించుచుందురు. కాని తినుటమానివేయరు. మొదటనే యీలోపములను గుర్తించి యాపదార్థములను వదలిన న్యాయమే. అట్లుగాక మిక్కుటముగ మెక్కినమీదటనే యీకారణములను జూపుచు లేచుచుందురు. ఈవ్యత్యాసములే వారికి లేకపోయిననింకెంత భుజించి పొట్టలనిండ పట్టించుకొనుచుందురో తెలియదు. హెచ్చుగవడ్డించుట చాలామందికి ప్రీతి. ఎక్కువగ భుజించువారిని గాంచినను వీరికి సంతోషమే. వద్దువద్దన్నను వడ్డించుటయే ప్రేమలక్షణముగ పరిణమించినది. ఇప్పటి తిండిపెట్టెడి లక్షణమంతయు రోగకారణముగ నున్నది. ఈవిధములుగ నానారీతులుగ జరుగుచున్న యతిభోజనమును గురించి మహాత్మగాంధిగారు చెప్పియుండునదేమనగా "మనుష్యుడు భుజించుటకై పుట్టియుండలేదు. కాని తనయొక్క కర్తవ్యమును దెలిసికొని దానిం బూర్తిజేయ జన్మమెత్తినాడు. దేహపోషణమన్ననో ఆహారము వినా జరుగదు. కాబట్టి దేహరక్షణమున కెంతయావశ్యకమో యంతమాత్రమే భుజించుట శ్రేష్ఠమైన యాచారమైనది. పశుపక్షులనుజూడుడు. క్షుద్బాధనివృత్తికిమాత్రమా

హారముగొనుచున్నవి. పశుపక్షులకన్న మనుష్యులమైనమనము బుద్ధిమంతులమని జెప్పుకొనుచున్నారము. కాని కడుపునే కడుగొప్పదైవముగ నమ్మి నిరంతరము దానిసేవానిరతులమై యేయుండిన పశువులకన్న నికృష్టులముగామా? అసత్యము దొంగతనము, మొదలగు దురాచారముల కన్నిటికిని మనయింద్రియముల స్వేచ్ఛాప్రవృత్తియే కారణమైనది.

మన నాలుకను బిగబట్టిన మిగత యింద్రియములను స్వాధీనపఱచుకొనుట యతిసులభము. రుచికై యెక్కువభుజించుట పాపమని మనము తెలిసికొనలేదు. అసత్యము, దొంగతనము, వ్యభిచారము మొదలగునవి యవినీతులని గొప్పగొప్ప పండితులు తమయుత్తమోత్తమపాత్రములలో వ్యక్తీకరించినారు. కాని రసనేంద్రియమును ఎవరు వశపఱచుకొనుచున్నారో వారివిషయమై మాత్రము ఎవరున్ను వ్రాయలేదు. ఇయ్యది నీతిశాస్త్రమునకు సంబంధించినదనికూడ తెలియదు. ఎందుకన మనమందరము నొకేపద్ధతి నవలంబించినవారముగ నున్నారము. దొంగలు దొంగలనుగాంచి పరిహసింతురా? దొంగల గ్రామమున దొంగతనమెట్లపరాధమని తెలియబడదో యట్లే నాలుకకు దాసానుదాసులమైన మన మతిభోజనము నపరాధమని భావించము. ఇంతియేకాదు. మనుష్యుడు పక్వాన్నములను భుజించుటలో తనయొక్క ఘనత గౌరవములు, సుఖములున్నవని భావించుకొనుచున్నాడు. వివాహోపనయనాది శుభకార్యములందున్ను, పండుగపబ్బములందున్ను, నిచ్చవచ్చిన మంచియాహారములను జేయించి

యమితముగ తినుటయు, బంధు మిత్రులు వచ్చినపుడు వివిధ పిండివంటలనుఁ జేసి పుచ్చుకొనుట వివేకుల కార్యమనియే భావించుచున్నారము. భోజన విచారమున నిది యత్యంత నింద్యమైనదిగా నున్నది. జిహ్వాచాపల్యమునఁ జిక్కి మనకావశ్యకమగు దానికన్న నెక్కువ భుజించుట యనిన అన్యుల యాహారము నపహరించినట్లే సరి. రెండు భావులకు నొకే జలమార్గముండి రెండు భావులవారికి నెంత కావలయునో అంతే నీరువచ్చుచుండగ ఒక భావివారు హెచ్చుగ నీటిని వాడి పాడు చేసిన ఇంకొక భావివారికి నీరు తక్కువయగుటచే నెట్లు ఆ నీటిని నపహరించినట్లాయెనని నీతివంతులు చెప్పుచున్నారో, అట్లే యతిభోజనమువలన నాహారపదార్థములను పాడుచేయుటకూడా యవినీతియనియే తెలియవలయును.

ఈవిధమున నైతికదృష్టితోఁ జూచినను అతిభోజనము అయుక్తమనియే సిద్ధమగుచున్నది. మీ కెంత యాహారమావశ్యకమో దాని నెఱుగుటంత కష్టము కాదు.

౭ ఆహారనిర్ణయ విషయసూచకము.

1 రాత్రులయందు సుఖనిద్రపట్టక యోచనాపరుఁడై యుండుట.

2 నానావిధ స్వప్నములు కానిపించుట.

3 ప్రాతఃకాలమున నాలుకమీఁద తెల్లని విలక్షణపదార్థము కప్పియుండుట.

4 ముక్కులు స్రవించుట.

5 కఫము (పడిసెముపట్టినట్లుండుట)

6 తల బరువుగానుండుట.

7 దౌర్బల్య నిరుత్సాహములతో నుండుట.

8 ఆహారము పుచ్చుకొనిన వెంటనే పడక నలంకరించుట.

9 నాలుకకు గ్రహణశక్తి తగ్గుట.

10 క్రమవిరేచనము లేక పోవుట.

పైపదిలక్షణములలో నేలక్షణముండినను, ఆహారమెక్కువైనదని నెఱుగవలయును. కాబట్టి, వారివారికి తగినంత యాహారమును మాత్రము నిర్ణయించుకొని, బహుశ్రద్ధతో యాహారపరిమాణమెఱిగి యట్లు నడుచుకొన్న వ్యాధియే యుండదు. పై పదిదుర్గుణములు కలుగక భుజించుచుండిన యారోగ్యమబ్బినట్లె. ఇట్టివారి కెట్టి వికారలక్షణములును కాన్పించక, పూర్ణారోగ్యమునుఁ బడయుదురు. ఇట్టివారి మలము గట్టిగాను, గొంచెము నలుపుగాను, హెచ్చుదుర్గంధము లేకయు నుండును. నాలుక రుచికిగాని, మిత్రులదాక్షిణ్యమునకుగాని, మరల మరల భుజించి, అజీర్ణము కలిగించుకొనరాదు. మనము తినునదంతయు మనకు శక్తిని కలుగఁజేయదు. మన మెంత జీర్ణించుకొందుమో యంతే శక్తియు ప్రాప్తమగును. మిగత మలద్వారముగుండఁ బోవునపుడు, పచనేంద్రియమునుఁ జెఱచి యనారోగ్యమును గలుగజేయుచున్నది. కనుక ఆరోగ్యాపేక్షకులందరును మితాహారులు కావలయును.

౮. ఎట్లు భుజించవలయు ?

ఎట్టియాహారము నెన్నిమార్లు నెంతప్రమాణముతో సేవించవలయుననునది వివరించబడియెను. ఇక భోజనముచేయురీతి తెలుపబడుచున్నది. భోజనమెట్లుచేయవలయుననుట సయిత మెరిగియుండరు. ఆకలిదీర్చుకొనుటకేదో యొకవిధమున భుజించి, తృప్తిజెందుదురుగాని, విధులను పాటించరు. అందువలన ననేకులు అజీర్ణము, మలబద్ధకము, మొదలగు గుప్తవ్యాధులతో, బాధపడవలసినవారై తుదకు పెక్కునష్టకష్టములకు గురియగుచున్నారు. ఆహారమును జీర్ణముచేయు ఇంద్రియములలో నోరు మొదటిది. కనుక నోట (Entrance) లో కొంతకాలముండినగాని ముందుకుబోవుటకు సాధ్యముకానియట్లు, దంతములచేతను, జిహ్వాతోను, ఉమ్మినీటితోను కొంతవరకు తయారై జీర్ణరసమను (Certificate) యోగ్యతాపత్రమును పొంది, లోపలికిబోవలయును. అపుడే యది త్వరగా జీర్ణమై రక్తముగ మారుటకు నర్హమైనది యగును. ముద్దలట్లనే మ్రింగిన జీర్ణాశయమునకు నెక్కువ బాధకలుగుచున్నది. కనుక ప్రతికబళమును చక్కగ నమలి ఉమ్మినీటితో బాగుగ కలిసినయనంతరము మ్రింగవలయును. నిజమైన యాకలిగలిగినపుడు జఠరరసము ఆహారముతో మిళితమై నోటికి రుచియు, మ్రింగుటకు నునుపును, జీర్ణమగుటకు అనుకూలమును గలిగించును. ఒకకబళమును 40 మార్లు నమలి మ్రింగవలయునని ఆరోగ్యశాస్త్రజ్ఞులు చెప్పియున్నారు.

ఇంగ్లాండుదేశపు ప్రసిద్ధమంత్రివర్యులును, బహుదేహారోగ్యనిరతులును నైయుండిన "గ్లాడిస్టన్" యనునతడు ఒకకబళమును ముప్పదియారుతూర్లు నములుచుండిరి. ఇట్లు భుజించు మితాహారులకు నజీర్ణమే యుండదు. ఈవ్యాధి లేనిచో మరే రోగమును నుండదని తీర్మానించినారు.

కాబట్టి దంతములుండువరకును వాటి సదుపయోగమును చేయవలయును. భుజించు కబళములు పెద్దవిగా నుండక జఠరరసముతో మిశ్రమమై లోపలికి సునాయాసముగ పోవునట్టివిగ నుండవలయును. ఆహారమెక్కువ ద్రవరూపముగ నుండక గట్టిగ నుండవలయును. ఇందువలన ఉమ్మినీరు ఆహారములో చేరును. చారు, మజ్జిగ, పాయసము మొదలగు నీరుపదార్థము లెక్కువతినుటచే నిందులో జఠరరసము చేరక అజీర్ణవ్యాధి సంభవించుచున్నది. ఇన్నినియమములతో భుజించుట చాలమందికి అయిష్టముగను, విసుగుగను తోచవచ్చును. ఎందుకన, పొట్టబాధకు భుజించువారెక్కువ నుందురు. భోజనసమయమువరకు పనిలోనో, అథవా పేకలాటలలోనో కాలముబుచ్చి తిండికి వచ్చినతోడనే మిక్కిలియాత్రము నత్యవసరమును చేయువారే లెక్కకు యెక్కువగనున్నారు.

కొందరు పాఠశాలకు పోవలయుననియు, కొందరు కోర్టుకచ్చేరీలకు పోవలయుననియు, మఱికొందరు వ్యాపారమునకు వెళ్లవలయుననియు మిక్కిలి యాత్రభావముతో నుడుకుచుండునదియైనను, కబళముమీద కబళమును వేయుచు నీమధ్య యెక్కిళ్ళువచ్చిన నీరుత్రాగుచు యీబాధకు దేహమంత

చెమటబట్టి ముక్కునుండి నీరుగారుచు కనులు రెండు నెఱ్ఱనై తేలుచు తుట్టతుదకు యీ రాక్షసభోజనమును ముగింతురు.

వీరు రాత్రింబవళ్ళు కష్టపడి ఆర్జించినదానిని నిదానముగ ఆనందముతో హాయిగాభుజించు భాగ్యము వీరికి లేకపోయెగదా !

ఆహారసేవనము జీవరక్షణ యొక్క పవిత్రమగు కార్యమని యనేకు లెరుగరు. ఇది యేమి? పొట్టకూటికి నింత పనియేమి? ఎట్లుతినిన నేమియని తలంచవచ్చునా? భోజనమున కుపయోగించు గంటకాలమును వ్యర్థమనితలచి యెవరు మిక్కిలి యాత్రముతో భుజింతురో అట్టివారు వారి యాయుస్సులో రోగముతో ననేకగంట లిందుకు అనేకమాసములు వ్యర్థపుచ్చుట సిద్ధము. వారి యమూల్యకాలము వ్యర్థమగుటయేగాక వారి సేవాశుశ్రూషలలో యితరులకాలమును వ్యర్థమగుచుండును. కనుక సావకాశముగ పవిత్రాహారమును చక్కగ నమలి సంతోషపూర్వకముగ భుజించుట కాలయాపనము కాదు. ఒక గంట ఆహారమునకై వినియోగించుట, మరియు నాకాలమున మనోవ్యథ లేమియులేక హర్షచిత్తులైయుండుట ఆరోగ్యదాయకము. మరియు తినినయాహార మతిత్వరగ పచనమగును.

భోజన కాలమున శాంతచిత్తముతో విశాలమనస్కులై యుండవలయును. కోప, తాప, శోకములు, మనోచింతలును నుండకూడదు. భుజించుసమయమున నట్టి మనోవికారము లుండిన ఆహారముపచనముగాక అజీర్ణవ్యాధి సంభవించును. ఆహారముమీద ఆ మనోవికారముయొక్క దుష్టపరిణామము

కలుగుచున్నది. తల్లి కోపముగనుండి పాలు కుడిపినందుకు బిడ్డలుమృతిజెందిన నుదాహరణములు పెక్కులున్నవి. కోపముచే రక్తము వేడిమిచెంది నొకవిధమగు విషోత్పత్తి యగుచున్నది.

కాబట్టి భోజనకాలమున సర్వదా కోపతాపము లుండరాదు. సంతోషభావముతోనే భోజనముచేయవలయును. ఆహారసమయమున నొక్కరొక్కరే భుజించక, అన్నదమ్ములు అక్కచెల్లెండ్రతో నేకకాలమున సరససల్లాపములతోను, నగుమొగములతోను, బిడ్డల బాలభాషలతోను, నిదానముగ భుజించిన ఆయుర్బలాదులుకలిగి, ఆరోగ్యవంతులగుదురు. పెక్కుమంది నొక్కమారు భోజనమునకు కూర్చొనిన, నెంతో యానందమును, సంతోషమును కలుగును. ఇట్టి సంతోషపద్ధతినిమాని నేకాకిగ గబగబమ్రింగుట మానవయాహారమగునా?

పూర్వము "స్పార్ట" దేశములో లాయకర్గస్ యను రాజనీతి విశారదు డుండెను. అతడు తన దేశమున ప్రతిభోజనశాలలోను చూచినతోడనే మిక్కిలి హర్షముకలిగి, నవ్వువచ్చునట్టి యొకప్రతిమను యుంచవలయునని, రాజశాసనము చేసియుండెను. భోజనసమయమున సమస్తజనులు సంతోషచిత్తులై యుండవలయునను టే యాతని ముఖ్యోద్దేశ్యమై యుండెను. మనోవృత్తికిని, దేహారోగ్యమునకును మిక్కిలి సంబంధమున్నది. అందువలన క్రోధ, ద్వేష, కపటాసూయలు, మరియు, మోసము దుఃఖము, భయము, చింత మొదలగువాటి నుండి తప్పక అనారోగ్యము కలుగుచున్నది. అందులో

భోజనకాలమున నీమనోవికారచింతలుండిన మరింత చెరుపు కలుగుచున్నది. కనుకనే మన ప్రాచీనులు, దుర్గుణాళిని, నశింపఁజేయుటకై ఉపవాసము చేయుచుండిరి. ఇప్పటికిని మన వారు కోపతాపములు కలిగినప్పుడు "అలిగినానని" రెండు మూడుదినము లెంతబలవంతముచేసినను ఆహారమును పుచ్చుకొనక నొక యేకాంతస్థలమున కూర్చుని నుపవాసవ్రతమును చేయుట ప్రతివారికిని వేద్యమే. ఏయుద్దేశ్యములేకనే చేసి తుదకు మంచిఫలమునే పొందుదురు. ఉద్దేశ్యపూర్వకముగ చేసియుండిన మరింత అధికసుగుణమునే పొందియుందురు.

చాలమంది భోజనమునకు వచ్చినపుడే నెక్కువ కోపము జెందుచున్నారు.

ఇట్టివారు వచ్చినతోడనే ఆడవారు భయపడి నెప్పుడు వీరిభోజనము ముగిసి బయటికివెళ్ళుదురో యని నెదురుచూచుచుందురు. ఎక్కడలేనికోపమును ముఖములోనే నించుకొని భోజనమునకు వత్తురు. వంట వేడిగనుండిన కోపము, చల్లారిన కోపము, బిడ్డలేడ్చిన కోపము, ఉప్పు కారము లెక్కువైన కోపము, తక్కువగనుండిన తాపము, సమముగనుండినను పరితాపము. దేహాంతరేంద్రియములకు కోపమునుండి కలుగునంత యపాయము మరిదేనినుండియు సంభవించదు. భోజనసమయమున కోపముగనుండిన నొకవిధమగు విషమును సేవించినటులే యగును. కాబట్టి అల్పకాలమగు నాభోజనకాలమందైనను సంతోషముగనుండి భుజించవలయును. అనేకులు నానావిధయోచనలను తలలో నింపుకొనియే తిండికిపోతురు.

అప్పుడు వారితలంపులొకవైపు. భోజనమొకవైపు. భోజనానంతరము తినిన పదార్థము నయితము కొందరికి తెలిసియే యుండదు. కొందరింతపరవశులై భుజించుచున్నారు. చేతికి చాలదినములుగ వాడుకగనుండుటచే కబళమును నోటికిసూటిగ తీసికొనివెళ్ళుచున్నది. లేనిచో చెవికడకు తీసికొనిపోవునేమో తెలియదు. ఇది కొందఱి కతిశయోక్తిగనుండవచ్చును గాని గ్రంథకర్త యిట్టి విపరీతమును గన్నులార గాంచినాఁడు. భోజనమునకు మొదట స్నానము అనంతరము దైవధ్యానము జేయుటయు ఆరోగ్యసూత్రములే. ఉదయస్నాన సంధ్యాది ప్రాతఃకాలకృత్యములన్నిటిని సూర్యోదయమునకు పూర్వమే నెరవేర్చుకొనుట మనపూర్వుల యాచారవిధియై ఆరోగ్యమార్గమైయుండెను. ప్రతిగృహస్థుని మందిరమందును పావనములేక సాంబ్రాణికడ్డీలైనను వెలిగించి వాయుశుద్ధియుఁ జేయుచుండిరి. కొన్నినిమిషములైనను దైవచింతనముచేసి భక్తిభావముచే దుష్టమనోవికారములన్నిటిని త్యజించుచుండిరి. ఇంటిలో శాంతము, దయ, ఓర్పు మొదలగు భగవద్గుణములు కలిగి ఆనందముగనుండుసమయమున భోజనముచేయుచుండిరి.

ఇది ఆరోగ్యమునకు మిక్కిలి యనుకూలమార్గమై యుండెను. మనపూర్వుల యాచారములన్నియు నారోగ్యముకొఱకేర్పడిన సదాచారములైయున్నవి. కనుక ప్రతిదానిని విడువక యాచరించుట యారోగ్యసూత్రములన్నిటిని గ్రహించి నడిచినట్లేయగును.

ఇందుచే నిజమైన ఫలము తప్పక కలుగును. ఇందును

గురించిన విపులాభిప్రాయములు ముందు ముద్రింపబోవు హిందూ ఆచారధర్మబోధిని యను పొత్తమునఁ జూడనచ్చును.

౬ ఫలాహారము

ప్రపంచమునగల యేప్రాణులైనను వాటియాహారమును నుడకబెట్టి దినుచున్నవా? లేదు. కాని మానవుఁడు మాత్రమీపద్ధతిని కలిగియుండ నేల? ఇది కాలక్రమేణ కలిగిన యలవాటు. మనప్రాచీను లేయాహారమును నుడకబెట్టిగాని కాల్చిగాని తినుచుండలేదు. శ్రీరామలక్ష్మణు లరణ్యమున కందమూలఫలాదులనే భక్షించి సంపూర్ణారోగ్యమును బొందియుండిరి. పాండుకుమారులు సయితమీ సస్యాహారభక్షణమువలననే బలపరాక్రమవంతులై యుండిరి. ఆశేషమున మనవారందరును పచ్చి కందమూలఫలములనుదిని జీవించియుండిరి. కనుకనే యప్పటివారి నాడీమండలము మిక్కిలి దృఢతరమై యుండెను. దీర్ఘాలోచనపరులై యుండిరి. కష్టములను సహించుశక్తి వారి కమితముగానుండెను. రోగమన నెట్టిదో యాకాలపువారికి తెలిసియుండలేదు. ఫలభక్షణమే వారి ముఖ్యాహారమైయుండెను. కనుకనే వారు నిండు దీర్ఘాయుష్మంతులై యుండిరి. (ఆస్పిటల్స్) వైద్యాలయములు, మందులు, సీసాలు వారికాలమున లేవు. స్వాభావికాహారము, ప్రాతఃకాలచన్నీళ్లస్నానము, సూర్యవేడిమి, శుద్ధవాయువు వారికి మందులై యుండెను. యథేచ్ఛముగ నెండలో తిరుగుచు నిజముగ నాకలి కలుగునందాక నేమియుభుజించక నిరాహారులై దైవధ్యానముతో నుండుటయే వారిచికిత్స

మై యుండెను. ఇప్పుడు ప్రతియాహారమును నుడకబెట్టి దాని సహజగుణమును రసస్వాదపౌష్టికత్వమును పాడుజేయుచున్నారు. ఇట్టి కృత్రిమాహారమును భుజించుటచే నసంఖ్యాకరోగములు మానవులందు నెలకొనియున్నవి. పశుపక్షులట్లుగాక ప్రకృతి నియమబద్ధములై స్వాభావికాహారమునే తినుచుండుటచే మిక్కిలి యారోగ్యవంతములై చాల చాకచక్యము కలిగియున్నవి. ప్రాణికోటుల కావశ్యకమగు సమస్తదేహపోషణ పదార్థములును ఫలములందును కాయలందును దేవుడిమిడ్చియున్నాఁడు. కనుక మానవుని సహజాహారము ఫలభక్షణమనియే సిద్ధాంతమగుచున్నది. ప్రతిఫలమును కావలసినంత సూర్యుని వేడిమిని పొందినతరువాతనే పక్వమగుచున్నది. ఇట్టిప్రకృతిచేత నాపక్వమైన ఫలములనుకాయలను దిననభ్యసించినవంటయొక్కయావశ్యకతతగ్గును. కాని ఫలభక్షణమువలన రక్తము మిక్కిలి పుల్లదనము (Acid) నొందునని చెప్పుచుందురు. ఇదియును పొరబాటు. ఫలములెక్కువ పుల్లదనము కలిగియుండుట నిశ్చయమేకాని పుల్లదనమును గొంతవరకు పరిహారముచేయు క్షారములు (Alkalis) కూడా వాటియందున్నవి. ఇంతేకాక ఫలములలో ఆమ్లములు (Acids) జీర్ణకోశములోని క్షారములతో కలిసి రక్తములో సూటిగ ప్రవేశించెను. సాధారణ లవణములు జనించి (పొటాశియం) సోడా, సున్నము వీటియొక్క కర్బనితములు (Corbonates) కలుగును.

తద్వారా రక్తము క్షారము జెందును. ఫలములలోని యామ్లములకు సున్నముతో నేకీభవించు శక్తియుండుటముఖ్య

మైయున్నది. దీనిమూలమున నాగరిక సంఘములందెల్ల సాధారణవ్యాధి యైయున్న ధమనులు సుద్దకట్టుట (Classification of the arteries) నివారణ యగును. ఇంకను ఫలములలోని ఆమ్లములు వాతములుగల సందులలో (Gouty joints) చేరెడు సోడాను కరిగించుటకును కర్మము నుండి మూత్రికామ్లమును (uric acid) వెడలించుటకును తోడుపడును. అయినచో కేవలము ఫలాహారముమీద నే మనుష్యుడు జీవించవచ్చునా? మరియు ఫలములవలన బలముకలిగి జీవయాత్రనడుపుటసాధ్యమా? అని కొందరడుగు దురుగాని వారిప్రశ్నలు శాస్త్రసమ్మతములా? అని విచారించినకాదు. అల్పానుభవముతో నడుగుప్రశ్నలు. ఇందుకు నిదర్శనముగ పెక్కుమం దిప్పుడు ఫలాహారజీవనముతో, ఆనందారోగ్యములతో నున్నారు. వారు ఫలాహారముతప్ప నే పదార్థమునుదినక బహుయారోగ్యకాయులై దనరుచున్నారు. మాన్చెస్టరు పట్టణమున శాఖాహారసంఘములో (The Vegetarian Society 257 Deansgate Manchester) బహుమంది ఫలాహారులై యనేక పందెములలో జయమొందినారు. మరి అందరికన్న కుశాగ్రబుద్ధిగలవారై దీర్ఘాయుస్సు కలవారుగ నున్నారు.

మహాత్మగాంధిగారు దక్షిణాఫ్రికాలో యుండినప్పుడు అనుభవమునకై ఆరుమాసములు ఫలములుదప్ప మరేమియు భక్షించియుండలేదు. ఫలాహారముతో నుండినపుడు వారు మిక్కిలి యారోగ్యముగ నుండిరనియు, నపుడు మానసిక

శ్రమ నెంతజేసినను ఆయాస మింతమాత్రము గలుగుచుండలేదనియు వారి యనుభవమును వ్రాసినారు. వివిధఫలములు, కాయలు, దుంపలు మొదలగునవి నిజమగు స్వాభావికాహారమై యుండుటచే వీటిని సేవించువారు రోగోపద్రవములులేక వైద్యుల నపేక్షించక వైద్యాలయములలో కాలిడక ఆరోగ్య భాగ్యానుభవులై దివ్యసుఖము అనుభవించవచ్చును. ఫలభక్షణ మభ్యసించిన ప్రతిపురుషుని యిల్లాండ్రకు చెరశాలయైయుండు వంటశాల దివ్యమగు పాఠశాలయై పరిణమించును. వంటశాలకు బానిసరాలై తన యావత్తుజీవితమును, అస్వాభావికమును ననారోగ్యములు నగు వివిధ పాకములను వండుటలో నేర్పరియై పిల్లపాపలను తిండిపోతులుగజేసి అనారోగ్యము హెచ్చించును. పై పాపమునుండి దూరము కావలయునన్న ఫలభక్షణ ప్రచారముజేయుచు ప్రతిపాకమందిరమును ఫలనికేతనముగ మార్చవలయును. ఇందుచే గృహిణి మనుష్యజాతిసుధారణకు తోడ్పడి ఆరోగ్యశాస్త్రములను సత్యాసత్యవిమర్శనాగ్రంథములను జదివి తన సంసారమును స్వర్గప్రాయముగ జేయును. ఇట్టిమార్పుల నవలంబించు గృహిణులును, కామక్రోధవశులుగాక శాంతసమాధానయుక్తులై లోకోపకారులుగ దనరుచున్నారు. కాని బహుకాలముగ ననేకవిధములగు రుచిపదార్థములను సేవించి జిహ్వాచాపల్యమునకు దాసులమైన మనము నొక్కటితూరిగ నన్నిటిని విడుచుట సాధ్యమా? కాదు. క్రమక్రమముగ ఫలభక్షణమభ్యసించవలయును. బిడ్డలకు బాల్యమునుండియు ఫలాహారమభ్యసింపజేసిన ననన్యమగు నారోగ్య

ము బుద్ధికుశలత గలుగును. పిల్లల పురోభివృద్ధి నపేక్షించు తలిదండ్రులీవిషయమున నుపేక్షచేయుట యుక్తముకాదు. పిల్లలారోగ్యమునకై పాటుపడువారి సంతానములు ధన్యములు. వారి యారోగ్యానందములు శాశ్వతములు.

ఇట్టి సత్యయుగ మెపు డుదయమగునో ఆనాడే యారోగ్యసామ్రాజ్యధ్వజము ప్రజ్వరిల్లును.

కొన్ని ఫలముల గుణధర్మములు.

సమస్తఫలములందును ఫలశుద్ధి గుణమధికముగ యున్నది.

1 మామిడిపండు:—బహుపౌష్టికము. కొంచెము జఠరము.

2 అంజూరము:—బహుపౌష్టికము. కొంచెము జఠరము. వేసవికాలమున ప్రాతఃకాలమే నీ ఫలమును భక్షించుట చాల హితకరము.

3 ద్రాక్ష:—జీర్ణకారి, రక్తశుద్ధిఁజేయును. క్రొవ్వును వేడిమిని వేగముగ కలుగఁజేయును. గుండెయొక్క మందతను గుండెచుట్టు చేరెడు రక్తాధిక్యతకును మేలు చేయును.

4 సేబు:—త్వరితముగ జీర్ణమగుచున్నది. అశక్తులకు బాలలకు అత్యుత్తమమైనది.

5 అరటి:—పౌష్టికము, మరి మలశుద్ధిగుణమధికము.

6 కిత్తలి:—జీర్ణకారి, రక్తశుద్ధిఁజేయును.

7 సీమరేగు:—శ్రేష్ఠమైన యాహారమును, నౌషధమునై యున్నది. శరీరమును పరిశుభ్రపరచును. రోగపదార్థమును వెడలించును. వాతమును, గుండె కొట్టుకొనక పోవుటను మాన్పును. భోజనమునకుముందే వీటిరసమును పుచ్చుకొన్న పులిత్రేపులు నివారణమగును. వీటిరసము సూక్ష్మజీవుల నపహరింపగలదు. విషజ్వరశిలీంధ్రముల నిది జంపును.

8 బేరిపండ్లు:—చెక్కుతీయకుండ తినినచో విరేచనకారులును, చెక్కుతీసి తినినచో గ్రహణినివారకములునై యున్నవి. పుట్టకొక్కు విషమునకు విరుగుడుగ నుపయోగించును.

9 అనారస:—భోజనానంతరము పుచ్చుకొనిన నిది మిక్కిలి జీర్ణకారి యగును. గండమాల యను వ్యాధిలో గొంతుకనుండి రసికారుట మాన్పుటకై నీఫల ముపయోగింపఁబడుచున్నది. ఈపండ్లరసము మొటిమలను పులిపిరికాయలను హరించును.

10 బాదముపప్పు:—మానవులకు సహజాహారము. వీటిని చిరుతిండిగగాక ముఖ్యాహారముగ యుపయోగింపదగినది. ఇది మిక్కిలి బలకరములయినవిగనుక మితముగ నుపయోగించవలయును. వస్తుగుణదీపికయందు "ఇది సమశీతోష్ణమైనది. క్రొత్తకాయలలోని పప్పు శ్రేష్ఠమైనది. వేడిచేసి చలవచేయును. వీర్యవృద్ధి దేహపుష్టిని కలిగించును. మేహవాతమణచును. రొమ్మునకు

బలమిచ్చును. మూత్రపుసంచిలోని పుండ్లను మాన్పును. అన్ని అవయవములకు సత్తువగలిగించును. గొంతుకను, రొమ్మును మృదువుపరచును. దగ్గు, కార్జపు (liver) నొప్పి, క్షయ వీటినణచును. మంచివీర్యమును బుట్టించును. గురదాలకు (kidneys) బలముచేయును. వాతమును హరించును. పళ్ళనొప్పి దేహమార్చుకొనిపోవుట శిరోరోగములను పోగొట్టును. విడిచివిడిచివచ్చే జ్వరమును పోగొట్టును." అని వ్రాయబడినది. ఈపప్పులు తినుట కారంభింపగనే శరీరమం దిదివరకు చేరియున్న రోగపదార్థము వెలువడ ప్రారంభించును.

11 వేరుశనగ:—ఇది బ్రెజిల్ (Brazil) దేశపు పంటయందురు. ఇప్పుడన్ని దేశములలోను పైరుచేయబడుచున్నది. మన దేశమునకు కొద్దికాలముక్రిందటనే పోర్చుగీసువారు తెచ్చిరని చెప్పుదురు. (Chinees almond) అని వాడుచుండిరి. ఈపప్పులు మిక్కిలి బలకరమైనవి. పశ్చిమదేశములలో చాలమందికి ముఖ్యాహారము. వస్తుగుణదీపికయందు "వేరుశనగపప్పు మిక్కిలి రుచిగానుండును; బలమును, వీర్యవృద్ధిని కలిగించును" అని వ్రాయబడినది. వీటిని వేయించిగాని కాల్చిగాని తినరాదు. పచ్చివిగానే తినవలయును. వీటిని తిన ప్రారంభించిన రోగపదార్థము బయల్వెడ ప్రారంభించును.

12 టెంకాయ:—ఇది మానవుని ముఖ్యాహారమని చెప్పవచ్చును. మనుష్యున కావశ్యకమగు ఆహారతత్వములన్నియు నిందిమిడియున్నవి. చాల బలమును వీర్యవృద్ధియు జ్ఞానాధిక్యతను కలిగించునది. టెంకాయమాత్రము దిని జీవించవచ్చునని యనేకమంది వ్రాసినారు.

శరీరసంఘటనము.

ప్రతి ప్రాకృతశరీరమును, తనలోనేవిధమైన బాహ్యాభ్యంతరపదార్థములవలన నేదేని దోషముత్పన్నమైనయెడల నాదోషము బలప్రయోగాదులచే వృద్ధినొందక స్వాభావికస్థితియందున్నంతవరకు శరీరమే యథాసాధ్యముగ ననావశ్యకమును, హానికరమునునగు దోషమును, లోపలనుండకుండ బహిర్గతముగ ద్రోసివేయు సామర్థ్యముగలదిగ భగవంతునిచే నిర్మింపబడియున్నది.

ఈదేహముయొక్క సంఘటన మహాలాగున సదాప్రయత్నము చేయుచుండుట మనకు ప్రత్యక్షము. మన శారీరకయంత్రమందు సర్వదా యనిష్టపదార్థముత్పన్నమగుటయు, నది బహిష్కృతమగుటయు జూచుచునే యున్నారము. మలమూత్రస్వేదాది నానావిధములగు వికారపదార్థములు వెడలుటకు మన శరీరములే స్వయముగ పని చేయుచున్నవి. ఇందువలన మనము మన దేహయంత్రబలమునకు ప్రతిబంధకములగను శక్తినిరోధకములగుపదార్థములుగాని, పనులుగాని, లోపల ప్రవేశింపజేయుటయు, నాచరించుటయు, రోగహేతువులని దృఢముగ తెలిసికొనవలయును. మానవుని యన్యాయకార్యములలోనెల్ల నిది మొదటి యన్యాయమైయున్నది. ఈశారీరక

సామర్థ్యమునకు మించి యొకపనిని జేయబోయినప్పుడును, దీనికి హానికరమగు కర్మ జరిగినప్పుడును దీని బాహ్యాంతరాంగములకు విపత్తు సంభవింపబోవునప్పుడును, తత్క్షణమే యొక వైశేషికమగు అవాఙ్భాషారూపమున "ఈపని నింతటితో చాలింపుము! ఇదిగో నీకపాయము కలిగినది! కలుగబోవుచున్నది!" ఇత్యాదిగ హెచ్చరించుచున్నది. ఈవిధముగ మన శరీరము తనకు సంభవించు బాహ్యాభ్యంతర యనిష్టములనుండి తన్నుతాను రక్షించుకొనుచున్నది. ఈ రక్షకసూచకమును నిర్లక్ష్యపఱచుటయే మన తప్పితమై యున్నది. మనశరీరమందలి దూషితాంశములను బయటికి బహిష్కరించెడు యవయవములలోగల బలమును, సామర్థ్యమును, వాని చాకచక్యమును, మన ముపర్యుక్తమగు సదుపదేశములను పెడచెవిని బెట్టి యుదాసీనముగ నుండుటవలన క్షీణించి క్రమక్రమముగ మనశరీరమన్యపదార్థముతోగూడి రోగగ్రస్తమగుచుండును. భోజనము ప్రకృతి విరుద్ధముగను, పరిశ్రమ మధికముగను చేయవద్దని మనశరీరసంఘటనము విస్పష్టముగ జెప్పుచున్నది. నిరంతర పరిశ్రమమును, బొత్తిగ పరిశ్రమలేని యధిక విశ్రాంతియును మనయొక్క శరీరమునకు తప్పక హాని చేయునని జ్ఞాపకముంచుకొనవలయును. ఆవిశ్రాంతి పరిశ్రమలు రెంటిని అత్యధికముగగాని యత్యల్పముగగాని యాచరింపకూడదు.

శారీరాంతరక్రియ-వ్యాయామము

శారీరశాస్త్రజ్ఞులును గొప్పభిషగ్వరులును చెప్పునదేమన, మనుష్యజన్మమెత్తినదిమొదలు మరణపర్యంతమును శరీరమున నొకవిధమగు విషపదార్థ మేర్పడుచునేయుండి శరీరసుఖావహంబుల కాటంకములు కలిగించును. శరీరమందు చిన్నచిన్న రక్తకణములున్నవి (cells). ఇవి శరీరాంతరక్రియలచే తమంతట తామే నశించుచున్నవి. కాని మరియును రక్తసంచలన సహాయముతో నప్పటికప్పుడే నూతనకణము లేర్పడి నశించిన వాటిస్థానమును నాక్రమించుకొనుచున్నవి. ఈపరివర్తనము సదా జరుగుచునేయుండును. ఇది వృక్షజాతిలోను జరుగుచున్నది. ఈక్రియకు నాంగ్లమున (Metabolism) మెటబాలిజం అందురు. ఈకణములు అవిశిష్టముగ బహిష్కారముగాకున్న విశిష్టావయవములకు విషపదార్థమేర్పడి మిక్కిలి హాని కలుగజేయును. కనుక యాదూషితపదార్థమును బహిష్కృతమొనర్చుటయే మన శరీరాంత్రిక ముఖ్యధర్మము. ఇట్టి అన్యపదార్థ బహిర్మార్గమునకు ప్రధానము త్వగింద్రియము. కనుక రోగపదార్థము చెమటరూపముగను మూత్ర శ్వాస గుదములమూలమున సయితము వెడలుచుండును. మరికొంత ఆక్సిజన్ (Oxygen) మూలమున నశింపజేయబడుచున్నది. కనుక శుద్ధవాయుసేవనము వ్యాయామము లేకపోయిన దుష్పదార్థము దేహమందునిలిచి వ్యాధికి కారణమగుచున్నది. తుదకు భుజించిన యాహారమైనను పచనముకాకను, అంగాంగములకు పోషణద్రవ్యములను పంపబడకను విషమేర్పడి ముదము సంభవించు

ష. కాబట్టి వ్యాయామ విశ్రమములు తప్పక కలిగియుండ వలయును. ఉఛ్వాస నిశ్వాసములగుండ ప్రాణవాయువు లోపల జొచ్చి, మాలిన్యమును హరించుచుండును. మరియు మల మూత్ర స్వేదరూపముగ కొంత నెట్టివేయబడుచున్నది. ఉపర్యుక్త కార్యము కొన్నిదినములాగి చెమటనయితము పట్టకపోయిన, మరణము సిద్ధించును. కనుక బహిర్భూమికి వెళ్లి, ఉఛ్వాస నిశ్వాసములను విడుచునంతశక్తి యుండగనే ఆరోగ్య సూత్రావలంబులు కావలెను. మనమెపుడధికపరిశ్రమలు చేయుదుమో యపుడే రక్తకణము లధికముగ నశించును. కాని క్రొత్తవి యపుడే నుత్పత్తియగుచుండును. అప్పుడు పరిశ్రమములను మాని విశ్రాంతిని బొందవలయునని వైజ్ఞానికుల యభిప్రాయము. అర్థాత్ శరీరారోగ్యమునకై పరిశ్రమ వ్యాయామములు అత్యావశ్యకములు. శారీరక మరియు మానసిక విశ్రాంతిలేనిచో నప్పుడే దేహము కృశించును. కనుక విశ్రాంతి ఆవశ్యకము.

విరామములేక బనులుచేయుచుండిన నూతన కణోద్భవము కలుగక నవజీవనసంచార మాగిపోవును. దినదినమును దుర్బలులమగుదుము. కనుక ప్రాకృతవిశ్రాంతి రాత్రి నిద్రయైయున్నది. నిద్రావస్థలోనే నశించిన రక్తకణములు వృద్ధినొంది, శారీరకోన్నతిని కలిగించుచుండును. ఇట్లు విశేషవిశ్రాంతి బొందినను మిక్కిలి చెరుపే గలుగును. పరిశ్రమ విశ్రాంతులు రెండును శకటిగతిని బోలినవి. పరిశ్రమయున్న విశ్రాంతి, విశ్రాంతియున్న పరిశ్రమము యుండియే తీరవలయును. ఈద్వ

త్వసమత్వము లోపించినయప్పుడే యారోగ్యలేమియు సిద్ధించును. కనుకనే అంగాంగములకు విరామ మొసగుటచే వాటి నియమిత కార్యములు చక్కగ నెరవేర్చుచు ఆరోగ్యమును ప్రాప్తింపజేయును. పరిశ్రమవిరామములు రెండును మనుష్య, పశు, పక్షి, జలచర, స్థలచర, వనస్పత్యాది వృక్షములలో నయితమేకరీతియుండుట జూచుచున్నారము. ఇయ్యది ప్రకృతి శాసనము.

నియమోల్లంఘనము

మనమొక జింకను మాంసాహారముబెట్టి పోషించినచో సఫలత నొందజాలము. మానవులదేవిధమున నభక్ష్యపదార్థముల సేవనముచేత చెడిపోవుచున్నారు. మానవప్రకృతికి విరుద్ధములైనట్టియు, నస్వాభావికములైనట్టియు, హానికరములైనట్టియు పదార్థములనుభుజించి రోగమను పంటను పోషించుచున్నారము. ఇదిగొప్పయన్యాయము. ఇట్టి యనుచితములును ననావశ్యకములునగు కార్యముల జేసి మన దివ్యశరీరములు చెడిపోయినవి. మన ప్రాచీనులాచరించిన యారోగ్యవిధులను ప్రకృతిచికిత్సలను పెడచెవిని బెట్టి నవీన వైఖరీవ్యామోహమున జిక్కినారము. పూర్వము బ్రాహ్మముహూర్తమున అనగా ప్రాతః కాలము 4 గంటలకే నిద్రలేచి బహిర్భూమికి వెళ్ళి నుదయకర్మములనెల్ల నెరవేర్చుకొని శుద్ధవాయుసేవనము చేయుచు సూర్యోదయమునకు పూర్వమే స్నానసంధ్యలు చేయుచుండిరి. ఇపుడ స్నానసే నిద్రలేచినతోడనే కాఫీ, ఉపమా మొదలగు నల్పాహా

రములును, అనంతరము బీడి, చుట్ట, సిగరెట్ లేక నస్యముల
నుపయోగించుట, మరి హ్యాట్, బూట్, కోట్, సూట్ మొద
లగు నవీనములగు నుడుపులను ధరించుట, తదుపరి మిత్రమండ
లిని దర్శించుటకు వెళ్లుట, మరియు నర్ధగంటకు భోజనము, బజారు
నకు వెళ్లినచో కంటికగబడిన పదార్థముల అనవసరముగ కొని
తినుట మొదలగు పనులు చేయుచున్నారము. తద్దోషపరిహార
ముకొరకు భేదిమాత్రలను సేవించవలసివచ్చుచున్నది. కొందరి
మిత్రుల సహవాసముచే పరిమితనియమములను పాటించక
మరల కాఫీ,టీలను ప్రకృతివిరుద్ధ యాహారములను భుజించి ప్రతి
దిన ముదయసాయంకాలములు కల్లుసారాయియంగళ్లకు పోవు
పానప్రియులవలె సీసాలను బట్టుకొని యంగవికారములతో
బోవుచుందురు. వారిస్వదోషముల నెరుగక సిగ్గుమాలి వారిరోగ
మహాత్మ్యముల నెరుగజేయుచుందురు. స్వయంకృతాపరాధముచే
సంపాదించుకొనిన నక్రమ వ్యాధులను గురించి "నేనేల చేయు
దును; నాపాలిటి శని మంచివాడు కాడు; ఇదినాకర్మ"యని తన
యొక్క దుర్నడతలను దీనతతో చెప్పుచుండు నెంతసిగ్గు, యెంత
పరితాపము. మర్మాంగములను కత్తిరించుకొందురు. విషప్రా
యములగు మందులుద్రాగుదురు. అంగవిహీనులైనగుదురుగాక.
వారి నియమోల్లంఘనము నెరిగి తద్దోషనివారణకు దగుచికిత్స
జేసికొనరు. అట్లునడువరు. ఉచితముగ నొసగబడు నౌషధముల
మరి నవీనడాక్టరుల సహాయముతో నెట్టివ్యాధియైనను పోగొ
ట్టుకొనవచ్చునను పిచ్చిభ్రాంతిచే మరిమరి నియమోల్లంఘనము
చేసి ప్రకృతిదేవిచే వ్యాధియను శిక్షను బొందుచుందురు.

మరియు హాస్పిటల్ అను చెరశాల ప్రవేశమునుచేయుదురు. మన
స్త్రీలు వారిసంతానవిషయమున జేయు నపచారములు మితి
మీరిపోయినవి. బాలబాలికలకు కాలనియమములేక శనగ
పప్పులు బొరుగులు మొదలగు రసస్వాదపుష్టిరహితములగు తిండి
నిచ్చి రోగపదార్థమును హెచ్చించుచున్నారు. ఇది బాలురకు
మహోపకారము చేసినట్లు భావింపబడుచున్నది. ఇంతే కాక
తాంబూలమునమలుట, సోడాత్రాగుట, లడ్డూ, మిఠాయి
లను తినబెట్టుట గొప్పతప్పు. ఇయ్యది బిడ్డలయందలి ప్రేమయని
తలచుచున్నారు. ఈలాగున నశనవసనగ్రామాదులన్నిటియందును
మనము సదా నియమోల్లంఘనము చేయుచున్నారము. ఈ
యుల్లంఘనమువలన మన శరీరమందు విషమును వృద్ధిచేసికొ
ని యావిషమునుహరించుటకు నౌషధరూపములగు విషముల
నుబుచ్చుకొనుచున్నారము. ఇది రెండవ యన్యాయమైయున్నది.

భారతీయుల ఆయుర్దాయము

ప్రాచీనకాలపు భారతీయులు దీర్ఘాయు రారోగ్యము
లుగలవారై యుండిరి. వారి జీవితకాలపరిమితిని చెప్పిన నెట్టి
వారికైనను ఆశ్చర్యము గలుగకమానదు. ఎందుకన మనమిప్పు
డంత అల్పాయుష్కులమైయున్నారము. సాధారణముగ నా
లుగుసహస్రవత్సరముల క్రితము జరిగిన భారతీయయుద్ధములో
అత్యంతపరాక్రమము జూపినవేళ శ్రీ భీష్మాచార్యులు
170 నూటడెబ్బది వత్సరముల వయస్సుకలవారై యుండిరని
శ్రీమాన్ శ్రీపాద దామోదరసాతవళేకరు యను పండితులు

అనేకాధారములతో దృఢీకరించినారు. మరియు వ్యాసమహర్షికి భారతయుద్ధసమయమున 157 సం॥ వయస్సుండెననియు యుద్ధానంతరము భారతమును రచించను 3 సంవత్సరములకాలము పట్టినదనియు $1\frac{1}{2}$ శతమానములుమీరిన వృద్ధాప్యమందిట్టి అద్భుతకావ్యరచనాశక్తి యుండెనని వ్రాసినారు.

వర్తమానకాలమందలి దీర్ఘాయుష్మంతులు.

1 బా. మల్హారీ (గడరియా) (సావంతవాడి) ఆయువు 115సం॥ వీరు చనిపోయి 22 వత్సరములైనది.

2 పం. ప్రభాకరశాస్త్రి (బొంబాయి) ఆయువు 108సం॥

3 అంకల్ జాని (Dealintan Kej) ఆయువు 131 సం॥ సజీవులు.

Good Health Vol. LV. No. 5.

4 ము. రాశేట్ భురక్కి సునార (సతార) ఆయువు 105సం॥

5 స. మహామదఖాన్ (కొల్హాపూర్) ఆయువు 103సం॥

John Shell, now living at Greasy Creek, Leslie country, Ky, at the age of 131 years, is probably the oldest inhabitant of the United States and perhaps of the world. He never used tobacco........His mind and memory are remarkably bright ....His oldest living child is ninety-seven years old ....Two doctors examined him while in Lexington and they said he had the blood pressure of a man of forty-five years...........He walks unaided.

Good Health Vol. LV; No. 4 April 1920.

ఆయుర్వృద్ధివిచారమంతయు పెక్కు ఉదాహరణము

లతోను, శాస్త్రాధారములతోను, ఆయుర్వృద్ధి మార్గముల తోను ముద్రింపబడును. అందులో విపులాభిప్రాయములను గాంచవచ్చును.

ఎం. వి. ఎం.

ఇంచుమించు రెండు సహస్రసంవత్సరముల వెనుక "అరాయన్" యను చైనాదేశపు చరిత్రకారుడు స్వానుభవముతో ఆకాలపు భారతీయులను గురించి వ్రాసియుండునదేమనగా "హిందూస్థానములో 140 నూటనలువదిసంవత్సరములు వయస్సుగల జనులనేకులున్నారు. శతవత్సరములు వయస్సు గతించినతోడనే వారికి నొక విలక్షణమగు నామమిడుదురనియు వ్రాసినాడు. ఇట్టి దీర్ఘాయుస్సు భారతీయులకెందుకిప్పుడు లేదు. కారణములెక్కువ. ప్రాచీనకాలపు వారిసంగతి నటుండనిండు. నాలుగైదు శకములక్రింద బ్రతుకుచుండినంత కాలమైనను జీవించుచున్నారా?

మనపూర్వులు వృద్ధాప్యమునొందియే మరణమందుచుండిరిగాని యిప్పటివారివలె అకాలమృత్యువునోటబడి జీవితోద్దేశ్యములు నష్టపరచుచుండలేదు.

మనయంతటి యల్పాయుష్కులు ప్రపంచమందెవ్వరుచెప్పట్టనులేరు.

యూరపుఖండపువారి సరాసరి (Average) వయస్సు ౨౩ సంవత్సరములు అమెరికాఖండపువారి ఆయుష్మానముసరాసరి ౫౫ సంవత్సరములు జపానువారి ఆయుఃపరిమాణము ౪౪ సంవత్సరములునైయున్నది. భారతయుద్ధసమయమున

నీ ఖండపువారి సరాసరి ఆయుస్సు ౧౦౦ సం॥ లైయుండెను. అయితే మన దేశపు ఆయుర్విచారమన్ననో ౨౪ సంవత్సరములు సరాసరియైయున్నది. గడచిన శతయానముక్రితము నిదే సరాసరి 33 సంవత్సరములుండెను. ఈప్రకారమీ దేశజనుల ఆయుర్వృద్ధి దినదిన క్షీణదశనొందుచుండు టెంతయు విచారకరము. ఇట్టి అల్పాయుష్కులమగు మన మేమహాత్కార్యమును చేయుదుము? స్వహితము గాని లేక పరహితముగాని సాధించదలచిన దీర్ఘకాల జీవితోపాయములను వెదుకుటావశ్యకము కాదా. కాబట్టి దీర్ఘాయుస్సును బడయగోరి భారతమాతను పునరుద్ధారణగావించుట ప్రతిభారతీయుని ప్రథమకర్తవ్యమని నొక్కి వక్కాణించుచున్నాను.

ప్రపంచసుఖమును త్యజించి త్వరగా మరణించ నేరను నిచ్చగించరు. సర్వజనులును దీర్ఘకాలముండవలయునను సదుద్దేశ్యముతోనే పాటుపడుచున్నారు. కాని అట్టియుద్దేశ్యమును సార్థకమగునటుల నడుచుటమాత్రము మరుదు. మరణమునకు గురియగు కార్యములనే పెక్కుమంది యాచరించుచున్నారు. ఆయుక్షీణతకు గురియగు నాచరణముల నాచరించుట ఆత్మహత్యయనియే చెప్పవచ్చును. కాబట్టి నికనైన నీభయంకరమగు దురాచార దురభ్యాసములను త్యజింపజేసి దేశోద్ధారణము చేయుండు. దీర్ఘాయురారోగ్యములు వర్ధిల్లుగాక!

భారతీయుల ఆరోగ్య భాగ్యము.

మనదేశపు సోదరులు అల్పాయుష్కులైనను తమజీవితముల ఆరోగ్యముగ గడుపుచున్నారా? లేదు. ఈ యల్పజీవితమునుసహా నానారోగపీడితులై గడుపుచున్నారు. వైద్యులు వైద్యాలయములు హెచ్చుచుండినకొలది రోగముల సంఖ్య వృద్ధియగుచున్నదనుటకు ప్రబలనిదర్శనము. వర్తమానకాలపు పత్రికావలోకనము జేసిన నూతనసమాచారము లరయుటకు మారు ముక్కాలుభాగము నౌషధసంబంధమగు ప్రకటనలే కానబడుచున్నవి. రోగులయొక్కయు రోగములయొక్కయు సంఖ్య హెచ్చుచున్నదనుట కిదియొక దృష్టాంతము. ఈరీతి రోగులతో నిండియుండు దేశ మేఘనకార్యమును చేయును? ఇది ప్రపంచమునకే భారమగుచున్నది. మనుష్యుడు రోగియగుటచే తానితరులకు చేయవలసిన మేలుతప్పుటేకాక తా నితరులనుండి సహాయమపేక్షించవలసి వచ్చుచున్నది. అందువలన రోగినుండియు నుభయకష్టనష్టములు సంభవించుచున్నవి.

ప్రకృతికి వ్యతిరేకమగు మన స్వయంకృతాపరాధములచేతనే మనము రోగులమగుచున్నారము. కనుక రోగియైనానని చెప్పుకొనుచు నితరుల సహాయము నపేక్షించుట తన మనోదౌర్బల్యమును అల్పత్వమును జాటుటెగదా? ఇదియెంత సిగ్గు?

ఇతర పశుపక్షిప్రాణులెందుకు మనుష్యులవలె నానావ్యాధులతో బాధపడక జీవితాంతమువరకును నిరోగులై

యుండి సుఖపడుచున్నవి. మరి మానవులకు పెక్కువిధముల సహాయమునుం జేయుచున్నవి. ఇందుకు కారణము:—ప్రకృతి ధర్మబద్ధమై నడచుకొనుటయే. ఇందుచే మానవులు పశువులకన్న నికృష్టులైనట్లు వేద్యమగుచున్నది. కారాగృహవాసి యనుభవించు కష్టముకన్న వైద్యాలయములలో రోగులనుభవించు కష్టతాపములంగాంచిన రోగులే గొప్పయపరాధులని తేటపడక మానదు.

ఏకుటుంబములో లేక జాతిలో అథవా దేశములో రోగులసంఖ్య హెచ్చుచుండునో ఆకుటుంబము అథవా జనాంగము లేక దేశము తప్పక హీనదశనొందునని ఖండితముగ నెరుగవలయును. "జనుల ఆరోగ్యమే జాతియొక్క అభివృద్ధి" (The health of the people is the prosperity of the nation) అని ఇ. మైల్స్ యను పాశ్చాత్య పండితుడు చెప్పినాడు. మనదేశమందన్ననో రోగులసంఖ్య హెచ్చుచున్నది. ప్రజలల్పాయుష్కులగుచున్నారు. ఇది భరతఖండమునందొక్క కళంకము. ఇప్పటి జనులు వృద్ధులకన్న దుర్బలులు, నిరుత్సాహులు, నిస్తేజులు, నిర్వీర్యులు నైయున్నారు.

ఇట్టివారివలన దేశసుధారణ కలుగునెట్లు?

ఎవరు సుఖజీవనమపేక్షింతురో, యెవరు నితరుల సహాయమపేక్షించక నితరులకు ఋణస్థులుగాక నుండనిచ్ఛగింతురో, ఎవరు వారిజాతికొక మహాత్మ్యమును జేయనుద్యుక్తులుగనున్నారో, నెవరు జన్మభూమి పునరుద్ధారణకు పూని మాతృభూమి ఋణవిముక్తులుగా నెంతురో అట్టివారు దివ్యమగు ఆరోగ్యభాగ్యమును తప్పక ఆర్జించవలయును.

ఆరోగ్యము వినా నేదియు లభించదు.

ఆరోగ్యసూత్రములు.

డాక్టరు W. W. హాల్ ఎ. ఎం. ఎం. డి. యను ప్రసిద్ధ పండితుడు వ్రాసియుండు "How to live long" యను గ్రంథమందలి కొన్ని ఆరోగ్యసూత్రములు.

1 క్రొత్తబట్టను బహుశ్రద్ధతో నుపయోగించిననదెట్లు చాలకాలముపయోగింపబడునో నట్లే నీ దేహమును నెక్కువ లక్ష్యముంచి కాపాడిన బహుదినములదనుకను దృఢతరమైయుండును.

2 మన యజ్ఞానముచేగాని నథవా ఆహారవిహార పానీయములందుపేక్షచేయుపట్లగాని మనలో రోగోత్పత్తియగునే గాని, స్వాభావికముగ దేహమందు రోగమున్నటికిని కలుగదు.

3 ఎవరు నెప్పుడును నౌషధమునే నుపయోగించు పద్ధతి గలిగియుందురో అట్టివారు సదా రోగపీడితులైయుందురనుట మాత్రము జ్ఞప్తియందుంచుకొనుడు.

4 దేనిని భుజించినను దానిని చక్కగ నమలి, ఉమ్మి నీటితో కలిసి ద్రవమగునట్లు చేయవలయును. అప్పుడది సులభముగ జీర్ణమగును. త్వరగా రక్తముగమారి, బలమును ప్రసాదించును.

5 భుజించునపుడు అధైర్యముగాని, చెడ్డభావముగాని మనోక్లేశముగాని యుండక సద్భావపూరితులై యుండవలయును. చిత్తచాంచల్యముకలిగి, దురాచారదుష్టభావములుండిన భుజించునాహార మెంతబలప్రదమైనదైనను జీర్ణముకాక బలమునకుమారు రోగపదార్థమును కలిగించుచుండును.

6 శీతకాలమున నెయ్యి, నూనె, మరియు బాదము వేరుశనగకాయ మొదలగు క్రొవ్వుపదార్థములను సేవించవలయును, ఎందుకనగ కొంచె ముష్ణముకలిగించును. ఉష్ణకాలమందు పండ్లు, కాయలు, కందమూలములను కొంచెమెక్కువగ భుజించవలయును.

7 చలిదియన్నమును, పాసినపదార్థములను తినుటచే నొకవిధమగు భయంకరరోగోత్పత్తియగుచున్నది. ఇట్టి పదార్థములను పుచ్చుకొని కొన్నిగంటలలోనే చచ్చినవారి దృష్టాంతములున్నవి.

8 మనము భుజించు యాహార మెంతదనుక చక్కగ పచనమగుటలేదో నంతవఱకును అన్నకోశమునకు విశ్రాంతియే దొరకదు.

ఒకతూరిపుచ్చుకొన్న యాహారము పచనముకావలయునన్న సాధారణముగ 5 గంటలకాలము కావలయును. పసిబిడ్డలకు అప్పుడప్పుడు తినుటకేదియైన నిచ్చుట చాల చెడ్డయలవాటు. ఇందుచే బాల్యముననే మలబద్ధము మరియు అజీర్ణరోగములు కలుగుచున్నవి. ఇతరావయవములవలెనే అన్నాశయమునకును విశ్రాంతి యత్యంతావశ్యకముగనుక ఆహార

ముపైన నాహారమును పడవేసి పొట్టకుభారమును కలిగించరాదు. చాలతక్కువకాలమన్నను భుజించిన యనంతరము 5 గంటలకే మరొక యాహారమును భుజించవచ్చును.

9 సంతోషకరముగ మాటలాడక మెక్కుట పొట్టకును అంతఃకరణమునకును నపాయమే.

10 మనుష్యుని శారీరక, మానసిక మరి నైతిక స్థితులతడు భుజించునట్టి యాహారమునుబట్టియుండును.

11 అజీర్ణము కలుగక మిక్కిలి హెచ్చరికతోనుండుట బుద్ధిశాలియొక్క ముఖ్యకర్తవ్యము.

12 ఈక్రింద వివరించినరీతి నాచరించినచో అజీర్ణము కలుగదు.

(1) మొదటితూరి భుజించిన యాహారము జీర్ణమై సహజమగు యాకలికలుగుదాక నెట్టిపదార్థమైనను భుజింపకుండుట.

(2) ఒకతూరి భుజించినయనంతరము మరియొక క్లుప్తభోజనసమయముదాకను మధ్యమధ్య నేమియు పుచ్చుకొనక యుండుట.

(3) ఆహారమురుచియని, జిహ్వాపేక్షచేత తినక అట్టి పదార్థముల భుజించు ప్రమేయమే కలిగినప్పుడు మిక్కిలి మితముగ పుచ్చుకొనవలయును.

(4) మిక్కిలి యాతురముతోగాని, త్వరితముగగాని నెక్కువ నిదానముగగాని భోజనముచేయకూడదు.

(5) ఆహారము చక్కగనమలి ఉమ్మినీటితో కలిసి నతరువాతనే మ్రింగవలయును.

(6) ఆహారసేవనానంతరము అల్పవిరామమొందియే నేకార్యమైనను ప్రారంభించవలయును.

13 ఏ వ్యాయామముచే బాహ్యప్రదేశమందలి పరిశుద్ధవాయు సేవనము ఉత్సాహపూర్వకముగ పీల్చుకొన నను వగునో యట్టి పరిశ్రమమే శ్రేష్ఠమగునది. అట్టిదానినే ప్రతిదినమును చేయుచుండవలయును.

14 మిక్కిలి యాయాసముగలుగునట్లు వ్యాయామముచేయుటచే హితమునకుమారు యహితమే అధికము.

15 ప్రతిదినమును పరిశుద్ధమైనగాలి దొరకుచోటులలో క్లుప్తకాలమందు మితవ్యాయామము చేయుదానికన్న శ్రేష్ఠతరమగు ఆరోగ్యమార్గముగాని మందుగాని ప్రపంచమున మరొకటిలేదు.

16 కసరత్తుచేసిన స్థలమునకన్న హెచ్చువేడిమిగల చోటునందు, దేహపరిశ్రమానంతరము విశ్రాంతినొందవలయును. ఈసులభమగు నియమమును బహుజాగరూకతతో ననుసరించిన ప్రతి సంవత్సరమును రోగులసంఖ్యతగ్గి నూరారుమంది ప్రాణములు మిగులును.

17 ప్రతి ఋతువులోను, ప్రతిస్థలములోను మరి ప్రతిసమయమందును నాసికామూలముననే శ్వాసోచ్ఛ్వాసములను నడుపవలయును. ఇట్లుచేయుటచేత ముక్కురంధ్రములద్వారా గాలి నతిమితముగ లోపలకుపోవుచుండును.

ఱొమ్ము వెడల్పగును. నిద్రకాలమందు క్రిమికీటకములు నోటినుండి కడుపున ప్రవేశించుట అవవకాశము గలుగదు.

18 సుఖనిద్రకావలయునన్న దేహాయాసమగు పరిశ్రమము చేయువలయును.

19 మానసిక పరిశ్రమము చేయువారికి సుఖనిద్రయొక్క ఆవశ్యకత మిక్కిలిగయున్నది. 50 సం॥ మీరినయనంతరము ప్రతిదినము 8 గంటలసేపు నిద్రించవలయును.

20 తను మనస్సులకు విశ్రాంతి నిచ్చుటకు రాత్రియే బహుసమంజసమగు కాలము.

విద్యార్థులకు నెక్కువ కాలము విశ్రాంతికావలయును. నిద్ర పోవునప్పుడెవరును తొందరపెట్టి లేపరాదు. నిద్రాభంగము చేయుటచే ఆయుక్షీణత నొందును.

21 ఏగదిలో సూర్యప్రకాశము పడుటలేదో అట్టిగది యెంతసుందరముగను స్వచ్ఛముగను యుండినను నట్టిగదిలో పరుండుటకుగాని లేక కూర్చునియుండుటకుగాని యోగ్యముకాదు.

22 ఒకనికి పరుండుటకు 10 అడుగుల పొడుగు 10 అడుగుల వెడల్పు 10 అడుగుల ఎత్తుగలదిగ కావలయును.

23 స్వాభావికమగు నిద్రకన్న శ్రేష్ఠతరమగు విశ్రాంతియే లేదు.

24 రాత్రివేళలో మనము నిద్రించుదానికన్న నెక్కుడు నిద్రకావలయునన్న పగలు బహిర్భూములందు విహరించుచుండవలయును.

25 పొగాకు మరియు మైకముకలిగించు నితరపదార్థసేవనమువలనను దౌర్బల్యము కలుగుచున్నది. తలనొప్పి చిత్తవిభ్రమణము కలిగి నిద్రాభంగమేర్పడును. ఇట్టి దుష్టపదార్థసేవనమువలన తలయందురక్తము అతివేగమున హెచ్చుగ చేరి జ్ఞాననాడుల కషాయము కలుగఁజేయును.

26 ఔషధములందు సయితము మద్యము నుపయోగింపకుండుట మంచిది. ఎందుకనన నొకతూరి దానిరుచి నాలుకను లోబరచుకొనినదనిన మరల దానిబారినుండి విడుదలయగుట కడుదుస్తరము.

27 మత్తుపదార్థ మెన్నడైనగాని నొక బొట్టుకూడ నుపయోగింపకుండుటచేత కాలువలలోను జలదారిగుంటలలోను పడిమరణమందుట తటస్థించదు.

28 పొగాకు మరి మద్యముయొక్క రుచి నస్వాభావికములైనవి. వాటిరుచి వాసనలు కృత్రిమములైనవి. గనుక నవి దేహమున కమితాపాయ మొనరించును.

29 పొగాకుసేవనమువలన అంధత్వము అశక్తి కరతరోగములు మొదలగునవి సంప్రాప్తములగుచుండును. కొందరికీదుర్గుణములు కలుగవని భావించిచినవాడుట మిక్కిలి పొరపాటు.

30 కోపావేశముయొక్క తాపముతోనే చాలమంది మృతిచెందినారు. కనుక నెప్పటికిని శాంతహృదయులై ఆనందముతో నుండవలయును.

31 అమితదేహపరిశ్రమముచే నెంతదేహము క్షీణించుచున్నదో నంతకన్న నెక్కుడు చింతాక్రాంతులగుటచే కలుగుచున్నది.

32 దుఃఖమును త్వరగ మరువక మనస్సునందే యుంచుకొనుటచేత దేహము తప్పక క్షీణించుచుండును.

33 మనస్సతి యుత్సాహముతోను, ఉల్లాసముగను నుండిన తినిన యాహారమతిత్వరగ జీర్ణమగుచున్నది.

34 జలుబు కలుగగనే బహుజాగరూకతతో నుండవలయును; నెందుకనన నది పుప్పుసపుజాతును ఏమేనియా యను భయంకర రోగమును కలిగించును. మరియు నదియొక వారము దినములలోనే నది గుణముకాజాలనంత బలకరమగు స్థితిని జెందుచున్నది.

35 నాడి నిమిషమునకు ౯౦ కన్న నెక్కువగ నాడుటయు మరియు 8-10 దినములవఱకును ప్రతినిత్యము ప్రాతఃకాలమున దగ్గువచ్చుటయు, క్షయరోగలక్షణములై యున్నవి.

36 ప్రతిప్రాతఃకాల మొకమారు మలవిసర్జనము చేయవలయును. అట్లుకానిచో నాటిదినముపవసించి చల్లని నీరుగాని ధనియాల కషాయముగాని త్రాగి మలవిసర్జనము కలుగఁజేయవలయును.

చెమట వెడలునట్లు బహిర్భూమియందు వ్యాయామము చేయవలయును. మరుదినము సయితము క్రమవిరేచనము కానిచో ఫలములను (నారింజ, అరటి, ద్రాక్ష) ఇత్యాది మల శుద్ధిగుణముగల పండ్లనుమాత్రము భక్షించవలయు.

37 మరణకాలము సమీపించగ నాడి నిమిషమునకు 140 సార్లు ఆడుచుండును. తదనంతరము నల్లే క్షణక్షణమునకును నెక్కువగుచు తుదకు నిలిచియేపోవును.

ఉపవాసచికిత్స.

రెండవభాగము.

అమెరికాదేశపు సుప్రసిద్ధ డాక్టరు బర్నార్ మెక్ ఫెడన్ గారు ఈయుపవాసచికిత్సను చాలవరకు ప్రచారపరచి దానియమోఘలాభమును జనులకు తెలియజేసినారు. ఇంతేకాదు. ఉపర్యుక్త విషయమై పెక్కు పొత్తములను వ్రాసి ప్రపంచమునకు మహోపకారము చేసినారు. ఈచికిత్సా పద్ధతులను నేర్పునొక విద్యాలయమును వీరు నెలకొల్పినారు. డాక్టరు శావక్ బి. మూదనయనువారు ఆ విద్యాలయములో నధ్యయనము చేసివచ్చి, ఇపుడు బొంబాయిపట్టణమున ఉపవాసచికిత్సాలయమొకదానిని స్థాపించినారు. ప్రపంచమున సకలభాగములలోను ఈ చికిత్సనుండి లక్షాంతర జనులు రోగబాధనుండి విముక్తులగుచున్నారు. అమెరికాదేశపు యీ ప్రాకృతచికిత్సా పండితుడు చెప్పునదేమనగా "మనుష్యునికి సంభవించు ప్రతి వ్యాధిని కుదిర్చి యారోగ్యమును ప్రసాదించు దివ్యగుణము ప్రతివాని దేహములోనున్నది. ఔషధమందు లేదు. (Healing lies in persons and not in medicine.) అను నీతత్వమిప్పటి ప్రపంచమునకు నూతనమైనదిగా నుండవచ్చును. కాని నిజముగా సనాతనమైనది. మనయాయుర్వేదము లంఘనమునుగురించి బోధించుచున్నది. మన ప్రాచీనులు యాచరించి జూపించిన పవి

త్రిచికిత్సయు నిదియే. ఇంతియేకాదు. ప్రతి మతధర్మ బోధకులును వారివారి ధర్మానుయాయులకు నాజ్ఞాపించిన ధర్మచికిత్సయు నిదియే. మరియు, నోరులేని మూగప్రాణుల సయిత మీ చికిత్సనే యెప్పటికిని నాచరించుచున్నవి. ఇందుచే సర్వవ్యాధులు నివారణమగుచున్నవి. కనుకనే ప్రపంచమందలి సకల ప్రాణులును, తరులతాదులు సయితమీచికిత్సను బొంది యారోగ్యమును బడయుచున్నవి. కాబట్టి యియ్యది సర్వత్రశ్రేష్ఠతమమగు ప్రాకృతచికిత్సయై యున్నది.

రోగమునకు ముఖ్యకారణము.

దేహమందుకలుగు సమస్తరోగములకును అగ్నిమాంద్యమే ముఖ్యకారణమని మన యాయుర్వేదము చెప్పుచున్నది. డాక్టరు ఎ. బి. సాక్ హామ్ అను పాశ్చాత్యపండితుడుకూడ మనుష్యదేహములో కలుగు ప్రతిరోగమునకును అజీర్ణమే కారణమని చెప్పినాడు. (Indeed there is no disease of the human organism which may not be traced to constipation) మనము భుజించునట్టి యాహారము చక్కగ జీర్ణము కానిచో నది యున్నకోశములో కుళ్లి దుర్గంధముతో దూషితపదార్థముగ నేర్పడుచున్నది. అది రక్తములో మిళితమగుటచే నాదూషితమగు రక్తమే నానావ్యాధులను కలిగించుచున్నది. అందుచే నెట్టిరోగము కలిగినపుడు దానిమూలకారణమును కనిపెట్టి యోగ్యమగు ప్రాకృతచికిత్సతో దానిని నివారణ చేయవలయునే కాని ఇచ్చవచ్చినట్లు పనికిమాలిన యౌషధములసేవించి పలుకష్టములకు బాల్పడరాదు.

ఔషధములనుండి కలుగు యహితములు.

మనుష్యేతర ప్రాణులన్నియు ప్రకృతి నియమముల ననుసరించి ప్రవర్తించుటచేతనే యవి నానారోగములం జిక్కక సుఖమనుభవించుచున్నవి. మనుష్యజాతిలో సయితము అరణ్యవాసులగు కొందరు ప్రకృతినియమానుకూలముగ నుండుటచే నిపుడు నాగరికతజెందితిమని చెప్పుకొనువారికన్న నెంతయో బలాధిక్యులుగను, ఆరోగ్యవంతులుగను నున్నారు. ప్రకృతి నియమముల నతిక్రమించినకొలది రోగములు ప్రబలుచువచ్చెను. వానిని నివారించుటకు కృత్రిమోపాయము లధికముల య్యెను. అవియే ఔషధములు. ఆర్యులు కనిపెట్టిన యనేకౌషధములనుగూర్చి వ్రాయబడి యదొక శాస్త్రముగానే పరిగణింపబడెను. ఈ ఆయుర్వేదాధారమునుండియే యునాని వైద్యశాస్త్రము అనంతర మాంగ్లవైద్యశాస్త్రము నేర్పడెను. బహుకాలముగ అసంఖ్యాకములగు జనులు ఔషధోపచారములను బొందుచునే వచ్చినారు. మహాబుద్ధిశాలురు కొందరు వైద్యశాస్త్రములలో ననేక సుధారణలు చేసినారు. శస్త్రచికిత్సయు ఔషధచికిత్సయు చాల ప్రయోజనకారిగ తోచినను తాత్కాలికసుఖము నిచ్చునుగాని రోగమును నితాంతముగ కుదుర్చదు. అదేవ్యాధి మరొకరూపమున మరియొకచోట తప్పక కలుగును. కనుక నిప్పటి వైద్యశాస్త్రజ్ఞులు యౌషధసేవనము నిజమైన చికిత్స కాదని చెప్పుచున్నారు. ప్రకృతిచికిత్సనుండి నేవ్యాధియైనను

నెట్లు నిశ్శేషముగ నడుగంటుచున్నదో అట్లు ఔషధోపచారమునుండి ఖండితముగ కలుగదు.

ఔషధములనుండి కలుగు ననర్థములనుగుఱించి యనేక పాశ్చాత్యపండితులిచ్చియుండు అభిప్రాయములను కొన్నిమాత్రమిచ్చుట సంక్షేపింపఁబడుచున్నవి.

1 డాక్టరు రాబర్టుసన్ గారు:—రోగనాశనమునకు మనమిపుడిచ్చు ఔషధము పిచ్చితనమువంటిది. ప్రపంచమున నిట్టి వైపరీత్యము మఱియొకటియుండదు.

2 డాక్టరు ట్రాల్ గారు:—ఔషధసేవనముచే ప్రత్యేక ప్రత్యేకవ్యాధులు కలుగుచున్నవి. కాఁబట్టి యౌషధమిచ్చి గుదుర్చుటయన్న అనేక రోగములను కలిగించినటులే యగును.

3 డాక్టరు బేకర్ గారు:—జ్వరపీడితులై యెంతమంది మృతులగుచున్నారో దానికన్నను నెంతయోమంది ఎక్కువరోగులు వారిరోగనివారణార్థమై యిచ్చు నౌషధములనుండియే మరణించుచున్నారు.

4 డాక్టరు ఫోవెల్ గారు:—ఇప్పుడుండు వైద్యవిజ్ఞానవేత్తలెల్ల లేకుండినట్లయిన మనుష్యజాతికి అత్యంత ప్రయోజనమగును.

5 డాక్టరు ఫ్రాంక్ గారు:—వైద్యాలయములమూలకముగ వేనవేలు జనులు మృతులగుచున్నారు.

6 డాక్టరు మెసన్ గుడ్ గారు:—యుద్ధము, ప్లేగు మఱి క్షామమును వీటిచే నెంతమంది మృత్యువునోటఁబడుచున్నారో

దానికన్నను నెన్నియోరెట్లు యెక్కువమందిని ఔషధము చంపుచున్నది.

7 డాక్టరు ఎమ్స్ గారు:—ఔషధమును పుచ్చుకొని గుణమును బొందక మరణించిన రోగుల దేహమును కోసి పరీక్షించి ఔషధములనుండి కలిగిన నానాయనర్థములను జూచి నాటినుండియు ఔషధ మిచ్చుటయే మాని ప్రాకృత చికిత్సను జేయనుపక్రమించితిని. ఈచికిత్సనుండి యొకరోగియైనను మరణించలేదు.

వైద్యశాస్త్రమును నెంతో పరిశీలనజేసి మిక్కిలి అనుభవజ్ఞులిచ్చు ఔషధములనుండియే యెంతో నపాయములు సంభవించుచుండ యిప్పుడెక్కడెక్కడను నెగడియుండు నామమాత్రక వైద్యులిచ్చు మందులచే నింకెంత యహితము వాటిల్లుచుండునో పాఠకులే యూహింతురుగాక!

ఏయుద్యోగమైనను దొరకకపోయినతోడనే అనేకులు వైద్యులగుచున్నారు. జీవనోపాయమునకిది యొకసులభమార్గమైనది. వర్తమానపత్రికలలోనిచ్చు ప్రకటనలన్నియు నిట్టివారివేయైయున్నవి. ఇట్టివైద్యులు బ్రబలినందుననే రోగుల సంఖ్య యత్యధికమాయెను. జనులైననో వారివారి రోగస్థితిని వైద్యుల పాండిత్యమును పాటించకనే యిచ్చినదంతయు నవౌషధమని పుచ్చుకొనుచున్నారు. ఎవరు కొంచెము చౌకగా విక్రయింతురో వారియొద్దనే ఔషధమును నెక్కువగ కొనెదరు. ప్రియతమముగు ప్రాణమైనను నేమియు నెఱుఁగని వైద్యుల్లకర్పింతురు. ఇదెట్టి మూర్ఖత?

రొక్కమిచ్చి రోగమును కొందురుగదా? ఇట్టి యకటవికటపు వైద్యుల ప్రకటనలకును మోసపుమాటలకును మనసిచ్చి ధనమును, కొసకు ప్రాణమును సయితము గోల్పోవుదురుకదా? అనేకులు రామబాణమువంటి దివ్యౌషధమని చెప్పియిచ్చినది తుదకు నిజముగా యమబాణమే యగుచున్నది. ఇట్టి వైద్యులను గురించి నొకకవి వీరిని యమరాజ సోదరులని చెప్పిన దెంతయో సత్యముకదా? కనుక రోగిష్ఠులందరును సులభముగ ప్రాకృత చికిత్సను పొంది ఆరోగ్యము బడయుదురు. మందులన్నియు విషమువంటివని మఱువకుడు.

ప్రాకృత చికిత్సలు.

ఔషధప్రణాళికి తరువాత కేవలము పైయుపచారముల వలన రోగమును శాంతింపజేయు పద్ధతులకు ప్రాకృత చికిత్సలని పేరు. వీనిలో జలచికిత్సా, విద్యుత్ చికిత్సాదులు ప్రాముఖ్యములని వైద్యులు తలంచియున్నారు. అయినను సూక్ష్మదృష్టితో చూచినయెడల వానియందు బాహ్యమైనను ముఖ్యమగు క్రియలు చేయబడుచున్నందున నంతమాత్రముచేత నవి ప్రాకృత చికిత్సలని చెప్పుట కవకాశముండదు. ప్రాకృతమున నేవిధమైన యుపచారక్రియలు జరుపకయుండు చికిత్సలై యుండవలయును. ఈ చికిత్సకులు తాము ప్రకృతికి తోడుపడుచున్నామని చెప్పుచున్నారు. కాని వీరి చికిత్సలనేకవ్యాధులందు ప్రకృతికి వ్యతిరేకించుచున్నవి. ఔషధములిచ్చువారు సయితము తమ యౌషధములు ప్రకృతికి సహాయము చేయునని చెప్పుదురు. ఈ వ్యాఖ్య మాటలవలనను వ్రాతలవలనను ముగియదు. అనుభవమువలన ఫలితమును కనిపెట్టవలసియున్నది. ఇద్దరికి పాచనశక్తి క్షీణించి అజీర్ణవ్యాధి సంభవించునప్పు డిట్లు పరీక్షింపవలయును. అందొకనికి జీర్ణవర్ధకమగు ఔషధముల నిచ్చియు మరియొకనికి యుపవాస చికిత్స చేసియు వారిద్దరి యారోగ్యమును నిరీక్షించినప్పుడు యౌషధములు ప్రకృతికి సాహాయ్యము చేయునదియు లేనిదియు తేటపడును. ఔషధసేవనము చేసినవానికి ప్రకృతి యస్వాభావిక స్థితిలోనికిదిగి యుండుట మనకు ప్రత్యక్షమగును. వాని శారీరకదశ పలువిధములై యౌషధము సేవింపకున్న నిర్వహించుట కష్టతరమైయుండును.

క్రమక్రమమున వానికి తీవ్రమగు నౌషధములు సేవింపదగిన రోగములు తప్పక సంభవించును. వా డారోగ్యపదవికి చాలాదూరముగ వచ్చి నిలుచును. కనుక చికిత్సలనేకములు ప్రకృతికి సహాయము చేయునని యనుకొనుట కేవలము భ్రాంతియగును. నిజమైన ప్రాకృతచికిత్సయందు శరీరము స్వయముగ నారోగ్యమును పొందును. శరీరాంగములన్నియు నుత్తమస్థితియందుండును. పాచనశక్తి సర్వవిధముల నున్నతి నొందును. మనస్సునకు ప్రఫుల్లతయు చాకచక్యమును కలుగును. శారీరక క్రియలు సరళమగును. ఏవిధమైన పౌష్టికౌషధములు సేవింపకనే సరళతకలుగును. కనుక నౌషధములు ప్రకృతికి సహాయములు కానేరవు. ఇప్పటి రూఢిననుసరించి విషవస్తువులకు ఔషధములని పేరువచ్చినది. ఇప్పు డౌషధనామధారక పదార్థములన్నియు రోగమున కాహారమై

యున్నందున నట్టి యాహారమువలన రోగము పోషింపబడు చుండుటయేగాక వృద్ధియగుచున్నది. కనుక నౌషధరూపము లగు నాహార మియ్యకనుండినచో రోగము తిండిలేక చనిపోవు చున్నది. ఉపవాసచికిత్సవలన రోగము లనేకములు నిర్మూల మగుచున్నవని సిద్ధాంతము.

మతము—ఉపవాసము.

ప్రపంచమునగల మతములన్నిటియందును యేదో యొక విధమున నుపవాసవ్రతముండుట సర్వజనవేద్యము. ఈ యుపవాసము నిరాహారము ఫలాహారమని రెండువిధములు. ఫలాహారమన పండ్లను అర్థము. ఈ యర్థమును మనవారు పాటింపక నాచరించుచున్నారు. మిఠాయి మొదలగుపదార్థము లు సయితము ఫలాహారమని సంబోధించుట మనము జూచు చున్నారము. మతమధ్యాత్మికము; దానికి మానసముతో సంబంధమధికము; మానసశుద్ధి ఆరోగ్యమున కావశ్యకము. ఆరోగ్య ముపవాసము ననుసరించుచున్నది. కనుకనే మన ప్రాచీన ఋషులు ఉపవాసవిధులను మతగ్రంథములందు చేర్చిరి. కాని వారి యుద్దేశ్యమునకు విరోధముగ స్వార్థులు వ్రతాదులు కల్పించి తిండినధికముచేసి తమ స్వార్థమును దీర్చుకొనుట కారంభించిరి. భీష్మపంచకము మున్నగు వ్రతములందు నీరును, నాహారమును రెండును సేవించకుండ దేశకాలశరీరవయస్స్యాది భేదములను పాటింపనీయక అనేకులను జంపి వారి యాస్తి యంతయు దానములక్రింద వ్యయము జేయుచున్నారు. అందరును

నీయుపవాసపద్ధతి యారోగ్యప్రాప్తికి ప్రధానాంగమని నితాం తముగ నెరుంగరు. పశుపక్ష్యాదులు సయితము తమకు వ్యాధి సంభవించినపు డుపవాసముందును. "లంఘనం పరమౌషధం" అనునట్లు తమ యారోగ్యమును కాపాడుకొనుచున్నవి. లంఘ నమువలన జఠరాగ్ని దీప్తవంతమగునని వైద్యగ్రంథములు చెప్పుచున్నవి. దోషాధిక్యమందు రోగికి మొదట విరేచనమున కౌషధమిచ్చి కడుపునందేమియు నాహారపదార్థములుండకుండఁ జేయుదురు. కనుక మతము మరియు నాయుర్వేదము రెండును ఉపవాసము నంగీకరించుచున్నవి.

వీర్యము—ఉపవాసము.

ప్రాకృత నియమప్రకారము ఇరువదియైదు సంవత్సర ములవరకు పురుషులును, పదునారు సంవత్సరలవరకు స్త్రీలును వీర్యపాతము చేయకూడదు. అట్లు బ్రహ్మచర్యమును పాలించి సంతానాపేక్షతో గృహస్థుడై సత్సంతానముకొరకే తమవీర్య ములనుపయోగించి తరువాత పురుషులు యేబదిసంవత్సర ములకనంతరమును స్త్రీలు నలువది సంవత్సరములకనంతర మును వీర్యపాతముజేయక బ్రహ్మచర్యమవలంబించవల యును. ఇట్టివారు తీవ్రమగు నుపవాసవ్రతమును మనోనిగ్రహ ముతో నాచరించి యమోఘారోగ్యమును బడయుదురు. ఈ విషయమందు లోపముగ చరించినవారు సాధారణయుపవా సము మాత్రము చేయగలుగుదురు. ఉపవాసకాలమందు వీర్య ము సయితము దేహమును రక్షించి రోగమును నశింపజేయు

ను. కామమును దీర్చుకొనుటకొరకు సంగమము జరుపుచు వీర్యనష్టము జేసికొనినవా రుపవాస చికిత్సయొక్క వేగమునకు తాళజాలరు. వీర్యము శరీరరాజ్యమునకు రాజై యున్నది. రాజు బలహీనుఁడైనప్పుడు రాజ్యమందు చోరులు, క్రూరులు, వంచకులు మొదలగు వారధికముగ వృద్ధినొంది రాజ్యమును పాడుచేయువిధమున, వీర్యపుష్టి లేనివారి దేహములందు నానావిధములగు వ్యాధులు చేరి శరీరమును పాడుచేయును. ఇప్పుడు ప్రత్యక్షముగ నపక్వవయస్సులో సంతానముల బడసినవారి దుస్థితి కన్నులారఁ జూచుచునే యున్నారము. ఉపవాసచికిత్స నవలంబింపఁ గోరువారు చికిత్సకులుఁ జెప్పినట్లు ముందుగ కొంతకాలము బ్రహ్మచర్య మవలంబింపవలయును. ఇందుచే వీర్యసంపాదనము కలిగి సహనశక్తియు, దృఢసంకల్పమును హెచ్చుచుండును.

ఒకడొక గులాబివనమును బెంచి దానినుండి బండ్లకొలది పుష్పములను సేకరించి, వానిని బట్టీలోనుంచి రోజాపన్నీటిని తయారుచేసి యాపన్నీరునుండి మేలైన గులాబి యత్తరును సిద్ధపరచి, ఆ యత్తరును వృథాగా పిచికారిలలో నింపి జలదారి గోతులలోనికి చిమ్ముగొట్టి సంతోషించిన విధమున, మనుష్యులనేకులు కష్టార్జితమగు నాహారమును తమ దేహయంత్రమునందు నింపి దానినుండి సిద్ధమైన యమూల్యవీర్యమును వ్యర్థమగు కర్మలవలన పాడుచేసి, తాము పాడగుచున్నారు. ఇట్టివారొకపూట యుపవాసమున్న నీరసించిపోవుదురు. నిస్తేజులును నిరుత్సాహులును మరి దుర్బలులును నగుదురు. ఇట్లున్నటచేత

నిర్వీర్యులకు నుపవాసచికిత్స నితాంతముగ పనికిరాదని యర్థము కాదు. అవశ్యముగ నట్టివారికిని యుపవాసము పనికివచ్చును. కాని యట్టివారు సాధారణముగ చికిత్సయందు పూర్ణవిశ్వాసముంచక చికిత్సను మధ్యలో వదలివేయుటయు సంభవించును. అవిశ్వాసమును దానికిదోడు దౌర్బల్యమును కలుగుటవలన చికిత్సవలన పొందవలసిన లాభమును పొందకపోవచ్చును. వీర్యబలముగలవా రుపవాసమందు స్వచ్ఛసంతుష్టహృదయులై యుందురు.

వీర్యరక్షకులకు నీ చికిత్స యక్షిణివలె పనిచేసి అచిరకాలములోనే ఆరోగ్యానంద మొందజేయును.

ఈయుపవాస చికిత్సకు వెనకముందు 3 మాసములైనను బ్రహ్మచర్యమును వహించియుండవలయును. ఉపవాససమయమున వీర్యపాతమగుట నపాయమే. కనుక చికిత్స జేసికొనువారందరు వీర్యమును కొంతకాలము రక్షించవలయును.

వీర్యహానిచే కలిగెడుకీడులు:—1 దుర్బలత్వము 2 నిస్తేజత్వము 3 నిర్బుద్ధిత్వము 4 నిరుత్సాహము 5 ప్రీతిరాహిత్యము 6 ఆయుక్షీణము.

ఇత్యాదిదుర్గుణములకు మూలమగు వీర్యహానికలుగుచుండినను నేచికిత్సయు పట్టక కృశించవలసివచ్చును. ఏ చికిత్సయొక్క అమోఘసుగుణమును పొందవలయునన్నను వీర్యతత్వముండవలయును.

"ధర్మ్యం యశస్యమాయుష్యం లోకద్వయరసాయనమ్।
అనుమోదామహే బ్రహ్మచర్యమేకాంతనిర్మలమ్॥

లోకమంతు ధర్మమునకు హితకారకమును, కీర్తిని, ఆయువ్రను వృద్ధిపరచునదియును, ఇహపరలోకములందును సుఖదాయకమగునది బ్రహ్మచర్యమేయని తెలియుచున్నది.

ఉపవాసముచే స్వప్నస్ఖలితము నిలుచుచున్నది.

ఉపవాసభేదములు.

(1) క్రమక్రమముగా నాహారమును తగ్గించుచు నుపవాసముండుట.

(2) మొదట యొకదినము, మరి వారముజరిగిన తరువాత రెండుదినములు, తరువాత మూడుదినములు, ఈవిధమున నలవాటుచేసికొనుట.

(3) కొన్నివారములు నేకభుక్తితోయుండి, యనంతర ముపవాసము ప్రారంభించి నడుపుట.

(4) ఒక్కసారిగా నుపవాసము ప్రారంభించుట.

(5) కొన్నిదినములు, పాలు, పండ్లు, నాహారముగ భుజించి యనంతరముపవాసముండుట.

(6) చికిత్సకులు చెప్పినట్టి అల్పాహారమునే పుచ్చుకొని కొంతకాలముగడుపుట.

(7) నెలకునాలుగుదినములవంతున సంవత్సరమునకు 48 దినములుపవాసముచేయుట.

(8) ఒక్కప్పొద్దులు నిజతత్వమెరిగి క్రమముగ నాచరించుట.

ఇవి ముఖ్యభేదములు. ఈభేదములు వయస్సు, రోగము, శరీర బలాబలస్థితి నిత్యాదినిబట్టి యాచరింపదగి యుండును. ఉపవాసకాలమున యథారీతి నిత్యకృత్యములగు పనులు చేయవలయును. వ్యాహ్యాళి వెడలవచ్చును. వ్యాయామము చేయవచ్చును. వ్రాయవచ్చును. పఠించవచ్చును. స్నానమాచరింపవచ్చును. అయితే ప్రతిదినముదికి శుభ్రపరచిన బట్టలను ధరించుచుండవలయును.

ఉపవాస చికిత్సాలయములు.

ఉపవాసచికిత్సాశాలలు నీళ్లు సమృద్ధిగ గలప్రదేశములందు, పట్టణములకు కొంచెముదూరముగ నుండవలయును. ఆశ్రమములిందుకు నుత్తమమైన స్థానములు. ఎప్పుడుకావలసిన నప్పుడు పాలుకావలయును. కాన కొన్ని పుష్టిదాయకమగు పాలనిచ్చు గోవులు శాలయందుండవలయును. కొందరు చాకచక్యముగల సేవకులు, వ్యాధిగ్రస్తులకు మంచములు, ఉన్నివస్త్రములు నుండవలయును. సూర్యరశ్మి యథేచ్ఛముగ సిద్ధించుచోటుగ నుండవలయును. పుష్పలతాదులు పెరిగి రమ్యమైనరించు చోటుగ నుండవలయును. బహిర్వాయువులోనుండి వెట్టి విశాలముగ వాకిళ్లును, కిటికీలును కలిగియుండు మందిరములుండవలయును. అచ్చోటనొక ప్రకృతివైద్యగ్రంథాలయముండవలయును.

కొన్ని సమయములలో కొందరికి కేవలము మలబద్ధకముచేయును. అందుకు వస్తికర్మచేయవలసిన సాధనములుండ

వలయును. తమ స్వగృహమందే చికిత్సను ప్రారంభించు వారు చికిత్సకులతో యోచించి, అనుకూలము లమర్చుకొని, చికిత్సనవలంబించవలయు. భయపెట్టువారును, ప్రకృతవైద్య మెఱుగని నవీన డాక్టరులును, రోగికి నిరుత్సాహము కలిగించు వారును, రోగినిజూచి దుఃఖించువారును చికిత్సాలయములకు రాకూడదు.

ఉపవాసము - వికారచిహ్నములు.

ఉపవాసచికిత్సను ప్రారంభించిన యొకటిరెండు దినములలోనే రోగికి బహుకష్టసంకటములు సంప్రాప్తమైనట్లు కానుపించును. ఒక్కొక్క సమయమున నిమిషమునకు 90 మార్లు నాడి కొట్టుకొనును. ఆరోగ్యదశలోనుండు మానవునకు నిమిషమునకు డెబ్బది మార్లు నాడికొట్టుకొనును. ఉపవాసకాలమున నాడికొట్టుట హెచ్చినదని భయపడకూడదు. కడుపులో చాల సంకటముగ నున్నట్లుండును. తల తిరుగ ప్రారంభించి కాలుచేతులు తీయును; శక్తి లేక యుండినట్లుండును. తలనొప్పి, కన్నులు మబ్బులుక్రమ్ముట మొదలగు కొన్ని వికారములు గలుగును. అయితే భయమెంతమాత్రమును పడనక్కరలేదు. ఉపవాసము చేయుటకుముందుగ తమ తూకమెంతయని చూచుకొని యుండవలయును. తదనంతరము ప్రతిదినమును తనయొక్క భారమును గుర్తించుచుండవలయును. దినదినమునొకటి రెండు పౌనులు తూకము తక్కువ కావచ్చును. ముఖవికాసము

లేక వికారముగ నుండవచ్చును. కన్నులు లోపలికీడ్వబడి దేహబలమంతయు నశించినట్లు తోచవచ్చును. అప్పుడప్పుడు వాంతిభేదులు సయితము కలుగవచ్చును. నోరుచెడి దేహమంతయు దుర్గంధయుక్తముగ నుండవచ్చును. ఇన్ని వికారములు నందరికిని కలుగుచున్నవని చెప్పశక్యముకాదు. వారివారి రోగదేహస్థితులనుబట్టి వేర్వేఱు వికారచిహ్నములు పొడగాంచవచ్చును. వికారములన్నియు జఠరాగ్నియొక్క తీవ్రతను సూచించుచున్నవి. ఈ చిహ్నములవలన దోషపూరితమగు నన్నకోశమును శుభ్రపఱుపనెంచి నానాకలుష పదార్థములను బహిష్కృతము చేయుచుండును గనుక సంతోషపడవలయునే గాని భయపడరాదు. ఈ వికారముల నోర్పుతో కొంతకాలము మాత్రము సహించినయనంతరము, శాంతియు, నానందమును, ప్రాప్తమై, పూర్ణారోగ్యమును బొందుదుము. ఉపవాసకాలమున నిట్టిభయంకర చిహ్నము లెన్ని కనుపించిననంత దేహము దోషయుక్తమైయుండెనని, నమ్మవలయును. మఱియు జాగ్రతగ గుణమును కలుగును. రోగము పచనేంద్రియముచే జీర్ణమగుటయే వికారచిహ్నములు. చాలదినములుగ స్థానమేర్పఱచుకొనియుండు రోగపదార్థము కదలి నశింప మొదలిడుటే వికారచిహ్నములు. వికారచిహ్నములన్నియు శుభసూచకములేయని భావించవలయును. ఉపవాసవ్రతమన్న నీదుష్టదోషములను తొలగించుటే కాదా? కనుక ప్రథమమున కలుగు భయంకరమగు కొన్ని చిహ్నములకు భయమొందుటకు? రోగి యనుభవించుచుండు సంకటతాపములను బంధుమిత్రులుజూచి భుజించుమని చాల

నిర్బంధము చేయవచ్చును. కాని వారి దాక్షిణ్యమునకు లోబడి మధ్యకాలమున భోజనము చేయ సమకట్టిన ఉపవాసము వలన కలుగవలెనని యెంచిన నొకసుగుణమైనను కలుగదు. కాబట్టి నెవరిహితోక్తులకును, భయోక్తులకును చెవియొగ్గక, స్థిరచిత్తము కలిగి, శాంతముతోను, ధైర్యముతోను, హర్షహృదయముతోను, పవిత్రమగు నుపవాసవ్రతమును పూర్ణము చేయవలయును.

స్థూలదేహముగలవా రుపవాసములను ఆచరించినన్ని దినములు అల్పదేహులు ఆచరించకూడదు. ఎందుకన, జఠరాగ్నికి స్థూలదేహమందు పోషణపదార్థము నెక్కువగ దొరకును. ఉపవాసకాలములో కొందరికి నెక్కువ నిద్ర మరి కొందరికి అల్పనిద్ర కావలసియుండును. కనుక నిద్రను నే విధముననూ ఆటంకపరచరాదు. నిద్రనెక్కువయని చింతించను కూడదు. దినమునకొకతూరియైనను చన్నీళ్లతోగాని లేక వేడి జలముతోగాని స్నానమాచరించియే తీరవలయును. స్నానము చేయునపుడు దేహమును ప్రతియవయవమును చక్కగ రుద్దవలయును. చన్నీళ్ల స్నానమతిశ్రేష్ఠము. అయితే సూర్యోదయమునకు పూర్వమే చేయవలయును.

రోగి—భోజనము

మనుష్యుడు రోగగ్రస్థుడైనప్పుడు వానికి భోజనమందు రుచియుండదు. ఇష్టముండదు. జీర్ణముకాదు. అయినను సంబంధులు మిత్రులు మున్నగువారు దానిని భుజించుమని బల

వంతము చేయుచుందురు. భుజింపకున్న చనిపోదువని చెప్పుదురు. కాని రోగికి జిహ్వయందు విపరీతమగు గుణము కలిగి యాహారమందు రుచియు భోజనమందయిష్టము కలుగుటకు హేతువేమని యెవరును సాధారణముగా నూహించరు. వానికి యాహారమందు రుచి జనించుటకును, నాకలి కలుగుటకును, జీర్ణమగుటకును, తగిన యౌషధముల నిప్పించుదురు. భోజనము చేయకున్న మరణము కలుగునను భయము పుట్టించుదురు. ఆకలి యగు కాలమందు భుజింపకున్న కొన్ని రోజులలో మరణము కలుగును గాని యాకలి లేని సమయమందు తిండి తినకున్న చనిపోవుననుట భ్రమ ప్రమాదము. రోగము కలిగినప్పుడు భోజనము చేయకుండుటచే చనిపోవుట కలదు. కనుక సాధారణముగా తిండి లేక చనిపోయెనని యనుకొందురు. వాస్తవముగా రోగియొక్క మరణమునకు రోగము వృద్ధిజెందుట ముఖ్యమైన కారణముగా నుండును. ఆహారము లేకుండుటవలన కాదు. కొందరికి జ్వరము వచ్చును. వారు నీటిని త్రాగగోరుదురుగాని ఆహారమును గోరరు. అది ప్రకృతియొక్క లక్షణమని తెలియక అనేకులు దాహమును పుచ్చుకొననియ్యక ఆహారమును తినుమని బలవంతము చేయుదురు. ప్రకృతి యేమి కోరినదో దానిని య్యరు. అనేకములగు నకాలమృత్యువులకిది కారణమైయుండును. ఒక రోగి తనకు త్రాగుటకు దాహమియ్యనందున తన మూత్రమునే త్రాగినది మేమెఱుంగుదుము. ఆ రోగి దాహమువలన దోషము కలిగి చనిపోయెను. రోగికి ప్రకృతిసిద్ధముగా కలిగిన కోరికను బోగొట్టుటకు మందులనిచ్చుటయును గలదు. అది

యు గొప్పలోపమే యగును. మనుష్య శరీరమునకు నేయే తత్వ ములావశ్యకములో యాయా తత్వములు లభింపక భిన్నమైన తత్వ ములు లభించినప్పుడు తప్పక మరణము సంభవించును. ఆవ శ్యక వస్తువులకంటె భిన్నమైనవి యెంత యెక్కువగ లభించి నను శారీరక కార్యము నిరాంతముగా జరుగదు. ఆహార మావ శ్యకమైనప్పుడు వాస్తవమగు నాకలి కలుగుచున్నది. అప్పుడా వశ్యకముగా నాహారము బుచ్చుకొనవలయును. రోగికి రుచి యు, నాకలియు లేనప్పుడు బలవంతముగా నాహారము తిను టయు విషమును భక్షించుటతో సమానమగును. రోగమున కితర కారణములున్నను అమితాహార సంబంధమైన కారణములు పెక్కు వ్యాధులందు వైద్యులు కనుగొనియున్నారు. రోగము సంభవించి యాహారమందు రుచి కలిగినప్పుడు శరీరము స్వమాంస భాగములవలన తనను తాను రక్షించుకొనుచున్నది. మాంస భాగములు సమాప్తమగుటకు కొన్ని వారములు పట్టును. మేము మీ విషయమున ననుభవముగల వారము. కేవలము జల పానము జేయుచు రెండు వారములున్నారము. మా శరీరమున కేమియు హాని సంభవించలేదు. కనుక నుపవాసమువలన జచ్చుటకును ఆకలివలన జచ్చుటకును మిక్కిలి భేదము కలదు. వ్యాధివలన నాకలి లేక నేమియు దినక నరువది దినములవరకు నుండి బ్రతికినవారెందరో గలరు. కొన్ని వ్యాధులందు రెండు మూడు వారములు నాహారము పుచ్చుకొనకయుండినవార నేకులు గలరు. ఇది ప్రకృతి యొక్క మహిమ. భోజన మెప్పుడా వశ్యకమో అప్పుడు రోగికి ఆకలి పుట్టుచుండును. అంతవరక

కును శరీరమును ప్రకృతి కాపాడుచుండును. ఆకలిలేనప్పుడు భుజించుట ప్రకృతి విరోధము. ఆకలి ప్రాకృతము, అప్రాకృతమని రెండు విధములు. ప్రాకృతమగు నాక లిచే వానిశరీరము స్థూలముగాకను, కృశింపకను, ఉచిత పరిమాణముందుండును. అప్రాకృతమగు నాకలిగలవా రధి కముగ తినుటవలన వారిశరీర మతిస్థూలమై అథవా మిక్కిలి కృశించియుండును. మరియు ననేక రోగము లప్పు డప్పుడు పీడించుచుండును. వానికౌషధములు కావలసివచ్చును. అనేకౌషధములు ప్రకృతికి విరోధములై యున్నవి. మనము భుజించెడు శాకధాన్యాద్యాహారములన్నియు నోషధిసంబంధ ములు నౌషధములై యున్నవి. తదితరములగు ననేకములు ప్ర కృతి విరోధములైనవి. వానివాసన గ్రహించుటకు సయి తము ప్రకృతి యిష్టపడకుండును. ప్రకృతి యభిలషించని పదా ర్థముల నన్నింటిని మానవులు త్యజింపవలెను. ఈ సమీచీన పద్ధతి పశుపక్ష్యాదులందును గలదు. మానవసాంగత్యదోష మువలన పశ్వాదులందును ప్రకృతి జీవనభంగ మేర్పడియుం డుట జూచుచున్నారము. కనుక సహజక్షుద్బాధ నెరిగి తనకుకా వలసినంత నాహారము తానే తినవలయునుగాని బలవంతము చేయకూడదు. రోగి యెప్పుడును నాధారపడి ప్రకృత్యాను సారము నడచిన రోగము త్వరగా కుదురును. రోగికి ఫల దుగ్ధాహారము మిక్కిలి యనుకూలించునదై యున్నది. అయిన రోగి కోరినప్పుడు మితముగ నివ్వవలయును.

శరీరము - ఉపవాసము.

మనశరీరము సక్రమముగ తనపనిని చక్కగ నెరవేర్చుటకు దాని జీవనశక్తిపై తగినంత భారము వేయవలెను. కాని వ్యర్థముగను, ఆవశ్యకమైన దానికంటె నధికముగను శరీరముపై భారము నునిచి దానిని బాధించుట యొకవిధమగు నాత్మహత్య యగుచున్నది. మనశరీర మొక వంటయిల్లు. ఈ పాకశాలలోనుండు పక్వాశయ మొక వంటవాడు. వాని కన్నిపరికరములు చక్కగనుండవలెను. పదార్థములు శుద్ధమై పాకగృహము సమీచీనదశలో నుండవలయును. పాకములు సిద్ధము చేయుపనియు మితమై యుండవలయు. ఇందులో నేది సరిగా లేకున్నను పాకము చెడిపోవును. అనేకు లీయంశము నెఱుంగ జాలక ఆకలిలేకపోయినచో నదియొక రోగమని భావించుచున్నారు. శరీరములోని జఠరాగ్ని మనకిట్లు సూచనచేయుచున్నది. "వంటియిల్లు శిథిలమైనది; దానిని చక్కచేయవలయును; నేనిపుడాపనియందున్నాను; పాకశాల చక్కబడువఱకును పాకము చేయుటకు వీలులేదు." అని జఠరాగ్ని చెప్పెడు దానిని మనము గమనించుటలేదు. ఉపవాససమయమందు ప్రకృతి మనశరీరమందలి దోషములను నష్టముచేయు విధముననే మానసమందలి వికారములను సయితము నష్టము చేయుచున్నది. కనుక నుపవాసచికిత్స మనశరీరము, మనస్సు, ఆత్మ, ఈమూటిని శుద్ధముచేయుచున్నది. ఇందువలననే మన ఋష్యాదు లుపవాసమును తపస్సులలో నొకభాగముగ స్వీకరించియున్నారు.

ఎవరు తరతరములనుండి దినమునకు మూడుసార్లు భుజించుచు, మధ్య మధ్య చిల్లరయాహారములను బుచ్చుకొనుచున్నారో అట్టివారికి యుపవాసమనిన భయంకరముగ తోచుట స్వాభావికమై యుండును. సాధారణ భోజనముచేయువారికి యుపవాసము కించిత్తయినను లక్ష్యముగనుండదు. ఉపవాసము చేయుదినములలో శరీరము క్షీణించును. కారణమేమన నట్లు క్షీణించు భాగమే పోషణపదార్థముగ నుండును. దేహము క్షీణించుటకు ప్రారంభించినప్పుడే రోగపదార్థము పూర్తిగ క్షీణించిన యుత్తరక్షణముననే యథార్థమగు ఆకలి కలుగును. అట్టి వాస్తవమగుక్షుత్తు కలుగుటకు పూర్వము రోగకారణములను వికారాది దోషములన్నియు పూర్ణముగ తొలగిపోవును. ఈ కాలమందు దేహము కృశించి బలహీనముగ నుండునుగాని భయమేమియు లేదు. అట్లు క్షీణించుట లాభకరముగ నుండునుగాని హానికరము కానేరదు. కొన్ని ప్రాయశ్చిత్తములలో నుపవాసము విధించియున్నారు. వానికి శుద్ధిసంస్కారములనిపేరు. ఉపవాసము ప్రధానముగ విధించు శుద్ధిసంస్కారమువలన దేహశుద్ధియు, మనశ్శుద్ధియు, నాత్మశుద్ధియు తప్పక కలుగును. అవియన్నియు నిప్పుడు ఆచరణములో లేవు. మనపూర్వు లుపవాసమును మోక్షసాధనములలో నొకటిగ యాచరించుచుండిరి. ఇప్పు డాచరణమందున్నను తప్పుగాను ఉపవాసపద్ధతికి విరోధముగను అప్రాకృతముగ నున్నది. దీనికి కారణము శరీరము క్షీణించి మరణము సంభవించునను భయమైయున్నది. నేనుపవాసచికిత్స నవలంబించు

నప్పుడు శరీరము కృశించినదిగాని దేహబల మెంతమాత్రము క్షీణించియుండలేదు. నేను ప్రతిదినమును చన్నీళ్ళస్నానము చేయుచును దినకృత్యము లన్నిటిని విడువక చేయుచుంటిని. నేను 5వ ఫారము విద్యార్థిగ నుంటిని. తరగతికి నెప్పుడును తప్పినవాడను కాను. చిత్రదుర్గముయొక్క కొండను ఉదయము సాయంత్రము నెక్కి దిగుచుంటిని. కనుక మంచి దేహపరిశ్రమము కలిగి మిక్కిలి యానందముగ నుండెను. కట్టెలుకొట్టుట, మన్నుత్రవ్వుట మొదలగు పనులను సునాయాసముగ చేయుటగని నా అత్తమామలు మిక్కిలి యాశ్చర్యము చెందిరి. కాని నా ఉపవాసము 8 దినములు జరుగునప్పటికి మా అత్త భయపడి నన్ను నిర్బంధముతో పాలు త్రాగునట్లు చేసెనుగాని నాకెంత మాత్రము సమాధానముగ నుండలేదు. 20 దినములు ఉపవాసమును నే కష్టమును లేక యాచరించినాను. మా ప్రధమోపాధ్యాయులు మాత్రము నా దేహక్షీణమును గురించి పలుమారు ప్రశ్నించిరి. నిజము తెలుపక రాత్రిపూట జ్వరము వచ్చుచున్నదని చెప్పినాను. తరగతిలోను డ్రిల్లుక్లాసులో సహితము నాకేలాటి యాయాసముగాని బలహీనతగాని కలుగలేదు. మరియు మస్తిష్కమునకుగాని మనస్సునకుగాని యేవిధమైన బాధయు సంభవింపలేదు. ఉపవాసమును ప్రారంభించిన దినము మొదలుకొని మూడునాలుగు దినములవరకు కష్టము గగదోచుచుండును.

హేతువేమనగ అంతకుపూర్వము మాచరించుచుండిన యభ్యాసములును కర్మలును మున్నగువానిని బొత్తిగ త్యజించుట మిక్కిలి

కష్టముగ నుండును. మొదట కన్నులకు చీకటులు క్రమ్ముకొనుచుండును. తలతిరుగుటయు నప్పుడప్పుడు సంభవించును. వాంతికలుగును. ఇట్టి చిహ్నములు రెండుమూడుదినములు సంభవించి తరువాత మనలను బాధించుచుండిన కృత్రిమమగు నాకలి నష్టమగును. భోజనమందు రుచితప్పిపోవును. అప్పుడు కొంచెము జ్వరమువచ్చుటయు విడుచుటయు కలుగును. శరీరము కేవలము కృశించినను, బలముమాత్రము తగ్గదు. అయితే అందరికిని ఇట్లు సంభవించుననుకొనరాదు.

ఈ కష్టములన్నియు మనశరీరమందలి రోగపదార్థములను వెలికిత్రోసివేయు ప్రయత్నములని తెలియవయును. ఇట్టి కష్టముల ననుభవింపజాలని వారి యభ్యాసముకొరకును నుపవాసచికిత్స కొన్నిభాగములుగ భాగింపబడియున్నది. అయినను ఉపవాసచికిత్సలో ప్రవేశించిన వారికెట్టి వికారములు గలిగినను శరీరమునకుగాని, మనస్సు, మస్తిష్కములకుగాని యేవిధమైన నష్టము సంభవింపదు. శరీరము కృశించుట మాత్రము తప్పక సంభవించును.

పశువులు - ఉపవాసచికిత్స.

అనేక ప్రాణులు నేదైన వ్యాధికలిగినపుడు ఉపవసించుట యందరెరిగిన విషయమైనది. పెంపుడు లేక యడవిమృగములు కారోగ్యలోపమైనపుడు తక్షణమేను యాహారపానీయములను విడుచుచున్నవి. సర్పములు కుబుసము విడుచుటకుముందు కొన్ని

దినము లేయాహారమును ముట్టదు. కొన్నికౄరమృగములు యుష్ణకాలమున చల్లనిగుహలలో జేరి యనేక దినములపర్యంత మాహారమును దినక యుండి యనంతరము వనవిహారము వెళ్లుచున్నవి. ఈరీతి ననేకజీవజంతువులు సయితము రోగము సంభవించినతోడనే సూర్కొన్ని యప్పుడప్పు డుపవసించి యారోగ్యమును గాపాడుకొనుచున్నవి. "డాక్టరు మెక్ ఫెడక్" గారు గాయముతగిలి మృతినొందు స్థితిలోనుండిన నొక కుక్కకు యీ చికిత్సనుచేసి బ్రతికించి యనంతరము, ఆ డాక్టరిపుడు ఇతర ప్రాణులకు సయితము ఈచికిత్సను జేసి రోగమును పరిహారము చేయుచున్నారు. ఇదుచే నిది పశుగణమునకును ఉపయోగమగు చికిత్సయైయున్నది.

ఆయుర్వేదము—ఉపవాసచికిత్స.

మనప్రాచీనపు ఆయుర్వేదజ్ఞులీయుపవాసమహాత్మ్యమును చక్కగ నెరిగియుండిరి. మరియు నన్నివిధౌషధములకన్న నిది ఎక్కువైనదగుటచే (లంఘనం పరమౌషధమ్) యని చెప్పినారు. లంఘనాచరణముచే దేహమందలి రోగమలినము నష్టమగుచున్నదనియు జఠరాగ్ని ప్రదీప్తమై జీర్ణశక్తి హెచ్చుచున్నదనియు భావప్రకాశమును వైద్యగ్రంథములలో చెప్పబడినది. అంతియేకాక దేహములో రోగదోషము సాధారణాముగ అథవా మధ్యమస్థితిలో నుండునప్పుడే లంఘన మాచరించవలయునని కూడా నీగ్రంథమున చెప్పబడినది. మనుష్య

దేహములో వాత, పిత్త, కఫములు, సరియైన స్థితిలోనుండుటే యారోగ్యమనియు, వీటిలో నేదైన వ్యత్యాసముకలుగుటే రోగమనియు మన యాయుర్వేదజ్ఞులు సిద్ధాంతీకరించినారు. కాబట్టి వాతరోగము ౩ దినము లుపవాసముతోను పిత్తరోగము ౧౦ దినము లుపవాసముతోను కఫరోగము ౧౩ దినములుపవాసముతోను నివారణ యగుచున్నవనియు భావప్రకాశ గ్రంథమున స్పష్టముగ వివరించినారు.

ఉపవాసములో నగ్నిమాంద్యము నివారణమై జ్వరము గుణమగుచున్నదని సుశ్రుతములో చెప్పబడినది. మరియు నాకలి దప్పులకు సహించుట, మలమూత్రాదులు క్రమముగ విసర్జనమగుటయు, ఇంద్రియములు నిర్వికారమొందుటయు, ఉపవాసము క్రమమైనరీతిని నడచినదని నెరుగు లక్షణములనికూడా నీగ్రంథములోనే చెప్పబడినది.

ఆమమునుండి కలుగు దోషమును నశింపజేసి జఠరాగ్నిని ప్రదీప్తమగునటుల జేసి రోమరంధ్రములను శుభ్రపరుప జేయుటకై ఉపవాసము నాచరింపవలయునని చరకము, మరియు వాగ్భటము, యీరెండు గ్రంథములును చాటుచున్నవి. కాబట్టి మనప్రాచీనాయుర్వేదజ్ఞులకు నీలంఘనచికిత్స పరమసామాన్యముగ యుండెడిదని స్పష్టముగ తెలియుచున్నది. డాక్టరు హెచ్. డి. బి. అను పాశ్చాత్య పండితుడు ఉపవాసమును గురించి చెప్పునదేమనగా "అన్నకోశమున ఆహారమును నిలుపకుడు. ఇట్లుజేసిన అప్పటి రోగ మప్పుడే ఆకలిచేత హింసించి నశించిపోవును." ఇష్టే అభిప్రాయమును ఆహారాపచతి

శీచీదోషానాహారవర్జితః" యను శ్లోకార్థమున మనయాయుర్వేదజ్ఞులు చెప్పినారు. ఆహారమును జీర్ణముచేయు జఠరాగ్నియు ఆహారములేనప్పుడక్కడనుండు రోగదోషమునే జీర్ణముచేయునని ఉపర్యుక్త శ్లోకార్థము. కనుక నన్నివిధములఁజూచిన లంఘన చికిత్స పరమోత్కృష్టమైనది. మరి పుష్టీకరించవలసినదిగయున్నది.

ఉపవాసము — ఆధునికులబోధ.

గడచిన నర్ధశతాబ్దమునుండియు నీయుపవాసచికిత్స పాశ్చాత్యదేశములలో బహుజనప్రియమై దినదినప్రవర్ధమానమగుచున్నది. చాలమట్టుకు దేహారోగ్యమున కాశించియే నీయుపవాసమును నడుపుచున్నారు. ఈ చికిత్సనుండి యనేకవేల రోగులు గొప్పగొప్ప వ్యాధులనుండి విముక్తులైనారు. మరియు వారివారి స్వానుభవములను వ్రాసినారు. ఇట్టి యనుభవసమాచారములను 3000 ల పుటలుగల యొక గొప్ప పుస్తకమును ప్రకటించిరి. ఇందుచే నీయుపవాసపద్ధతి రోగనివృత్తికి సంజీవినియని స్వాచకులకు తెలియకమానదు. ఉపవాసచికిత్సావిశారదుడగు డాక్టరు మెక్ ఫెడన్ గారు వారి యనుభవము నిటుల వ్రాసియుండిరి.

"నాకును ఏమేనియా (కఫజాడ్యము) రోగమేకాకయింకను చిన్నచిన్న రోగములుండెను. అప్పుడు నేను కేవలము స్వంతవిచారముతోనే నీయుపవాసచికిత్సను చేసికొన ప్రారంభించితిని. ఈవిషయమై యిప్పుడు కొన్ని గ్రంథములు ప్రకటింపబడియుండినను నేను వాటి నెంతమాత్రమును చదివియుండలేదు. ఈ చికిత్సనుండి నాకమితప్రయోజనము కలిగిన కారణమున గడచిన ౧౫ సంవత్సరములనుండియు నేనిదే చికిత్స ననుసరించుచుంటిని. మరియు నప్పుడు ఫలములనే తినుచుంటిని. తదనంతర మేమియు తినక ౭ దినము లుపవసించితిని. మొదటి దినము ౨౪ శేర్లు, రెండవదినము ౨ శేర్లు ఈ ప్రకారముగ తూకము తక్కువగుచు ఏడవదినమునుండి ౭౪ శేర్లు తూకము తక్కువయయ్యె. కొందరికి తూకము దీనికన్న నెక్కువగాని తక్కువగాని యగుచున్నది. అయితే నాయొక్క బరువు యింత తక్కువగుటకు నేను లంఘనకాలములో ప్రతిదినము పదిమైళ్లు సంచరించుచుంటిని. అదియే యిందుకు కారణము.

ఏడుదినము లుపవాసములో రెండవదినము మాత్రము నాకు చాలా నిస్త్రాణ కలిగినట్లు తోచెను. రెండు మైళ్ల దూరము పోయినతరువాత నెంతో శక్తి వచ్చెను. అయినను కూర్చుండిన కొంతసేపునకు ఆశక్తి కలిగినట్లు కనుపించుచుండెను. ఆనాడు నాకు కొంచెము భయమును తోచెను. అయితే నా నిత్యకర్మములను కొంచెమైనను వ్యత్యాసము చేయలేదు. మానసిక కార్యములను జేయుటకితర దినములకన్నను ఆదినములు మిక్కిలి యనుకూలముగను సుఖముగ నుండెను. చల్లని నీటిని అప్పుడప్పుడు త్రాగుచునే యుంటిని. కనుక కడుపులో కలుగుచుండిన సంకటము శాంతించుచుండెను. మరియు మదికి నెమ్మదియు ప్రాప్తమగుచుండెను. లంఘనముయొక్క 6 వ

మఱియు 7వ దినములను బహుసంతోషముతో గడిపితిని. అప్పుడింకను 3-8 దినము లుపవసింతునా? యను యుత్సాహముతోచెను. అయితే లంఘనముయొక్క యుద్దేశ్యము పూర్ణమై యుండినందున ముందు హెచ్చుదినము లుపవాసము చేయుదలంచి ప్రస్తుతము నిలిపితిని.

నాలవదినము నేమైన దినవలయునను కోరిక మెండయ్యెను. అయితే నామనస్సును బిగబట్టి యాపితిని. ఆ దినము నాకేకార్యముండలేదు. కనుక స్నేహితులతో కాలమును బుచ్చితిని. నాడు యాకలియు మిక్కుటముగా నుండెను. క్షుద్బాధకులోంగి భుజించవలయునని భోజనశాల ప్రవేశించితిని. కాని నచ్చ లేమియు లేనందున వంటశాలనే ప్రవేశించ నెంచి వెళ్లితిని. అంతలో బుద్ధిని వేరువిధముగ మార్చుకొంటిని. వంటశాల ప్రవేశమును మాని వ్యాయామశాలకు వెళ్లితిని. అచ్చట అరగంట వ్యాయామము చేసినందున భుక్తాపేక్ష తక్కువయ్యెను. ఆదినము నాముఖకాంతి నశించి నేత్రములు లోపలికీడ్వబడియుండె. అయితే కొంతసేపటికి మరల ముఖము తేజోవంతమయ్యెను.

రెండవదినమందు నాకాశ్చర్యము కలిగించునంత శక్తి వచ్చెను. ఉపవాసమధ్యకాలమున 5 పౌనుల భారమును లంఘనానంతరము 60, 70 పౌనుల భారమును మఱియు తుదకు 100 పౌనుల భారమును సహా గాంచుచుంటిని. లంఘనముచేత మనుష్యుడు శక్తిహీనుం డగుచున్నాడనుట శుద్ధ అబద్ధమని నేనును నాయనుభవమును బట్టి నిశ్చయించినాను. డాక్టరు

మెక్ ఫెడన్ గారి రీతి అనేకమా ర్లనేకదినములదాక యుపవాసమాచరించియున్నిరోగములనుండి విముక్తులై యీయుపవాస చికిత్స బోధించుచున్నారు. మరి యిరువది సుప్రసిద్ధ గ్రంథముల నురచించి ప్రపంచ ప్రసిద్ధులైనారు.

"డాక్టరు షైనర్" యనువారు 40 (నలువది) దినము లుపవాసము నడిపి యిప్పటికి 30 సంవత్సరములైనది. వీరు మొదటి 15 దినములు నీరుసయితము పుచ్చుకొనియుండలేదు. అనంతరము కేవలము నీటితోనె 25 దినములు గడిపినారు. అట్టి సమయమున వీరు పరుగెత్తు పందెములో గెలిచిరి. అప్పుడు యూరోప్, అమెరికా పత్రికలలో నిదియొక వింతచర్చగనుండెను. వీరు ఉపవాసమును ముగించిన తరువాత నేకాంతవాసమునకై యరణ్యమునకు వెళ్లిరి. అప్పు డుపవాసమునుగురించి యనేకులు వీరినడుగగ పెక్కుప్రయోజనముల దెలియజేసిరి. ఇపుడీ డాక్టరుగారు బహువృద్ధాప్యములోనుండినను, మిక్కిలి ఆరోగ్యవంతులుగను పుష్టిదేహులుగనునున్నారు.

"రిచర్డ్ఫాసెట్" యనువారు డాక్టరు మెక్ఫెడన్ గారి వద్ద యేకకాలమున 3 నెల లుపవాసవ్రతము నాచరించిరి. ఇంత దీర్ఘకాలల మీవరకెవరును నుపవాసము జేసియుండలేదు.

వీరికి జలోదరమను నొక భయంకరమగు దీర్ఘవ్యాధి యుండెను. వీరితోకూడ పుడ్డిదుమనుష్యులతోకూడ మంతల యధికముగ నుండెను. వీరెందరెందరో ప్రసిద్ధవైద్య వేత్తలకడ మందులు పుచ్చుకొని నిష్ఫలితమును గానక తుదకీ లంఘనచికిత్స నాచరించి స్వస్థతనొందిరి. అయితే యీయుపవాసమును విడుచునపుడు

యమున భోజనోపచారములందు కొంచెము క్రమము తప్పినందున మరల రోగపీడితులైరి. అప్పుడు మరల 90 దినములు యుపవాసచికిత్స నాచరించి పూర్ణారోగ్యమును బడసిరి. వీరు రెండవతూరి యుపవాసము చేయునపుడు మొదలు 80 (ఎనబది) దినములు ప్రతిదినమును 15 మైళ్లు తిరిగివచ్చుచుండిరి. మొదటి 2 దినములు వీరికి బహుకష్టముగదోచి మనస్సునకు మిక్కిలి యసమాధానము కలిగియుండెను. తరువాత మిక్కిలి సంతోషముతో కాలమును గడపిరి. ఉపవాసకాలములో ప్రతిదినమును 5, 6 పెద్దలోటాల చల్లని నీరు త్రాగుచుండిరి. ఆనీటిలో మాత్రము అప్పుడప్పుడు నిమ్మపండు రసమును వేసికొని త్రాగుచుండిరి.

ఈప్రకారముగ ఒకటినుండి [illegible] సప్తములవరకును వారి వారి రోగమున కనుగుణముగ హెచ్చు అథవా తక్కువదినములుపవాసచికిత్సను పొంది జ్వరము, కడుపుశూల, మస్తకశూల, గండమాల, ప్లీహావర్ధనము, యకృత్తాకర్షణ, జలోదరము మొదలగు నన్నివిధముల రోగములనుండి వేనవేలు మంది ముక్తినొంది స్థిరారోగ్యమును బొందిన దృష్టాంతములు పెక్కులున్నవి. వాటినన్నిటిని వివరింప నెంచిన పెద్దగ్రంథమగును.

ధర్మబోధకులు — ఉపవాసము.

ఉపవాసము మానవుని యారోగ్యరక్షణమునకావశ్యకమగునది యగుటచేతనే దీనినితప్పక యాచరించవలెనను సదుద్దేశ్య

ముతోనే ప్రపంచమందలి ధర్మోపదేశకులందరును వారివారి ధర్మాచరణములందు నేదైననొక విధమున నీ యుపవాసాచరణమును నడుపు యాచారముంచియే యున్నారు. ఇంతియేకాదు. దీనిని పవిత్రవ్రతముగదలచి యనేకులనేకవిధములుగ ఋతాగమనములనుబట్టి యాచరించుచుండ రెరింగినదే. మన వైదికధర్మమందైననో నీయుపవాస వ్రతమున కెంతయో ప్రాశస్త్యమును, గౌరవము నిచ్చి ఆచరణవిధుల నేర్పరచినారు. వైదికాచరణములందు సాధారణముగ నీ యుపవాస వ్రతములు 550 యున్నవి. వీనిలోనన్నియు ప్రాయశః నిరాహారముతోనే యాచరించునవియై యున్నవి. వీనిని మన స్త్రీలె పురుషులకన్న నెక్కువయాచరించు విధానమున్నది. కారణమేమన పురుషులకన్న స్త్రీలకు వ్యాయామము, పరిశుద్ధవాయుసేవనము, బహిర్భూమిసంచారము దొరకుట దుర్లభము గనుక వీరు తరుచుగ నజీర్ణవ్యాధితో బాధపడుచుందురు. కనుక మన పూర్వులు స్త్రీలకే పురుషులకన్నను నెక్కువ వ్రతాచరణములను విధించినారు.

ఇది యెంతయో హితకరమైనది యోసుమా. ఈవ్రతములన్నిటికన్న నేకాదశీవ్రతము అత్యంత మహాత్మ్యమైనదనియు మహాపుణ్యప్రదమైనదనియు మన పెద్దలు తెలిపియున్నారు. ఈవ్రతాచరణముచే ననేకులనేకసుఖసంపత్తులు కలిగెనని వ్రాసియున్నారు. కొందరు దీనిని నమ్మకపోయినను మన ప్రాచీనులే సదభిప్రాయముతో దీనికింత ప్రాశస్త్య మిచ్చినారనుట యైనను వ్యక్తముకాకమానదు. ఇట్టి ఫలాపేక్షతోనైన నీయా

రోగ్యసూత్రమును దప్పక నాచరించవలయునను ప్రేమాభిప్రాయముతోనే దీనిని వ్రాసియుండవచ్చును. అయితే నిప్పు డెందరు దీనిని యాచరించి యారోగ్యమును బొందుచున్నారు? ఏకాదశీవ్రతదినమున యిష్టమున్న పదార్థముల నెంతో కష్టముతోనైనను దెచ్చి యిచ్చవచ్చినంత దినుచున్నారు. కనుక కోరినపదార్థముల దినువ్రతముగ పరిణమించినది. అటుకులేమి చలిమిడియేమి? వేపుడుపిండి, పప్పుబేడలు, కాయలు మొదలగు నజీర్ణపదార్థములనే యథేచ్ఛముగ భుజించువా రెందరు లేరు? ఇట్టివారు ప్రతిదినమువలె కడుపార భుజించుటయైనను కొంచెముత్తమముగాని, ఈడాంబికపు యేకాదశీవ్రతమును మానుటెంతయో మేలు. జిహ్వాచాపల్యమునఁ జిక్కి వివిధపిండిపదార్థములను కడుపునఁ జేర్చి జీర్ణాశయమునకు నెక్కువ పనికల్పించి యజీర్ణమును నశింపఁ జేసికొనుట కేర్పడియుండు యేకాదశీ సదుద్దేశ్యమును చెడగొట్టు సదాచారమునకన్న పూర్వాచారము పోయినను యథావిధి భుజించు టెంతయో యుత్తమము. మన వారు కడుపునకును, నాలుకకును గులాములై యారోగ్యమునకై యేర్పడియుండు నెన్నియో సదాచారములను నడుగంటఁ జేసినారు; చేయుచున్నారు. ఈ పాపముచే నల్పాయుష్కులు ననారోగ్యులును నుద్భవించి దేశమునకు మితిలేని చెరుపును కలుగ జేయుచున్నారు.

సాత్వికాహారులు నెలకు రెండుమారు లుపవాసము నాచరించిన నట్టివారి కెట్టిరోగమును గలుగదని యిప్పటికి యుపవాసశాస్త్రజ్ఞులు నిర్ధరించి చెప్పుచున్నారు. ఈ సత్యతత్త్వమునే

మన ధర్మశాస్త్రజ్ఞులు యేకాదశీవ్రతములో నిమిడ్చినారు. నిజమైన ధార్మికవివేచనతోగాని లేక యారోగ్య సంపాదనోద్దేశ్యముతోగాని యోచించి నిజమగు యేకాదశీవ్రతమును జరిపినవారికి తప్పక ఫలప్రాప్తి యగుచున్నది.

జైనధర్మములో నీ యుపవాసమును గురించి చాల విస్తారముగ వివరింపఁబడినది. భాద్రపదమాసములో నెనిమిది దినములు కేవల ముడుకనీటినే సేవించవలయుననియు, చైత్ర కార్తీకమాసములలో తొమ్మిదిదినములు నొకేపూట భుజించవలయుననియు, మరియు నీదినములలో శుద్ధపఱచిన వేడినీటినే త్రాగవలయుననియు, విధివత్తముగఁ జెప్పియుండుటంజూడ నుపవాస చికిత్సనే వివరించినారేమో యన్నట్లు తోచకమానదు.

మహమ్మదీయ ధర్మమందును సయితము రంజాన్ (జేష్ఠ) మాసములో నొక నెలదినములు రాత్రిమాత్రము నొంటిపూటనే యాహారమును పుచ్చుకొనునట్టి యాచారవిధినింజూడ నుపవాసమును మరియొకరీతితో చేయుటయని యే చెప్పవచ్చును. క్రైస్తవ బౌద్ధమత ధర్మములందును నీ లంఘనోపచారమే వివరింపఁబడినది. ప్రతిమత ధర్మసంస్థాపకులును ధార్మికవిషయమున నేకోద్దేశ్యమునే నెరవేర్చుటకు దేశకాలానుగుణ్యముగ భిన్నభిన్న యాచారధర్మముల బోధించుటకెట్లవకాశముగల్గెనో అట్లనే యీ యుపవాసమును సయితము దేశకాలముల ననుసరించి జనుల యారోగ్యత్రాణముల సదుద్దేశ్యముతో నానారీతుల బోధించినారు. అయి

నను నందరి యభిప్రాయమును క్రోడీకరించి యోచించగ నీ యుపవాసమును నందఱేకగ్రీవముగ నొప్పుకొన్నట్లును, నారోగ్యమున కిది మహత్తరమగు ప్రకృతి చికిత్సయనియు తేటపడుచున్నది. ధార్మికదృష్టితో నైనను నీ యుపవాసాచారము నాచరించియుండిన ఆరోగ్యస్థితిలో నిట్టి శోచనీయ స్థితి సంభవించియుండదు. మఱియు దీనినొక చికిత్సయని ప్రత్యేకముగనొక పాత్రమును రచించు ప్రమేయమబ్బుచుండనేలేదు.

ప్రాచీనులు-ఉపవాసము.

వివేకములేని పశువు లీలంఘనచికిత్స నాచరించుచు నారోగ్యమును బడయుచుండినను నాయుర్వేద మీ చికిత్స నింతప్రబలముగ బోధించుచుండినను నెవ్వరైన దీనిని నాచరించి నారా? యని కొందఱడుగవచ్చును. దీని దివ్యమాహాత్మ్యమును తెలిసి యనేకమహాత్ములు సాధారణజను లాచరించి యారోగ్యభాగ్య మందినారు. (ఛాందోగ్య ఉపనిషత్తులో అ. ౬ ఖ. ౬) అరుణి తన కుమారుడైన శ్వేతకేతు యనునతనికి ౧౫ దినములవఱకును కేవలము నీటినుండియే జీవించుట కాజ్ఞాపించియుండెను. ధ్రువుడు నారదోపదేశమైనతరువాత మొదటి నెలలో 3 దినము లుపవాసముచేసి అనంతరము ఫలములనే సేవించి రెండవమాసములో 6 దినములును, మూడవమాసములో 9 దినములును, నాలుగవమాసములో 14 దినములు సంపూర్ణోపవాసమును జేసి మిగతదినములందును జలపానముతో మాత్రమేయుండి తన తపస్సునుపూర్తి జేసెను గౌతమబుద్ధుడు, యేసుక్రీస్తు 40 దినములవఱకు నుపవాసము చేసియుండిరని తెలియుచున్నది. క్రైస్తవ ధర్మోపదేశకు లనేకులు అరణ్యవాసులై 7-8 వారములవఱకును లంఘనము నాచరించిన దృష్టాంతములు పెక్కులున్నవి. ఒకతూరి క్రైస్తవభక్తు డొకడు తన సతి మృతినొందినందుకు బహు దుఃఖితుడై తన ప్రాణమును నెట్లులైన పోగొట్టుకొన నపేక్షించి యొక కొండగుహలోనికి వెళ్లి కూర్చుండెను. ఆహారము పుచ్చుకొనక పోయిన ప్రాణములు కొన్నిదినములలో పోవునని వాడు నమ్మియుండెను. కాని 70 దినములవఱకును ప్రాణము పోవక మానసికదుఃఖము నశించి జ్ఞానోదయమాయెను. అనంతర మొకవారము గడిచినతరువాత ఒకేతులమెత్తు యన్నమును భుజింపయత్నించి తుదకు దృఢకాయుడై 14 సంవత్సరములవఱకును జీవించి యుండెను. లంఘనము కేవలము శారీరకదోషమునే కాక మానసికమలినత్వమును పోనాడును. ఈ యుద్దేశ్యముచేతనే ప్రాచీనకాలపు మహాతాపసులు శ్రేష్ఠతరమగు నీ లంఘనవ్రతము నాచరించుచునే తపస్సు చేయుచుండిరి. తపస్సిద్ధికీలంఘన మొక ముఖ్యసాధనమైనది. ఇపుడు మన మీ పవిత్రాభిప్రాయముతో నుపవాసవ్రతము నాచరించకపోయినను దేహారోగ్యమునకైన నాచరించియే తీరవలయునుగదా? రోగనాశనమునకై విధివత్తుముగ నాచరించవలయును.

బిడ్డలు-ఉపవాసము.

ఉపవాసముచే పసిపాపలకు గలుగునంత యధిక లాభము వయస్కులగువారి కబ్బుటరుదు. పాలుత్రాగు పసికూనలు మొదలుకొని 14-15 వత్సరముల యువకులందరికిని యుపవాసముచేత నమోఘలాభ మబ్బుచున్నది. సాధారణముగ బాలురకు బాల్యమున నెక్కుడు రోగములు గాన్పించుచున్నవి. వివమాతాపితృలప్పుడు తగు చికిత్సలను జేయక యారోగములను పెంపొందించుచున్నారు. ఇట్టి తరుణవ్యాధుల కుపవాసము రామబాణము. లఘులంఘనముచేతనే యావ్యాధులు తాత్కాలికముగ దూరమగుచున్నవి. బాల్యమున వచ్చు వివిధ రోగములు తల్లిదండ్రుల దురాచార, దుర్భ్యాసముల కుపథ్యముల చేతనైన నుండవలయును అథవా జననానంతరము యాశిశువునకొసగబడవలసిన ఆహార, పానీయ, నియమము నెరుగని దోషముచేతనైన నుండును. కనుక ప్రకృతిచికిత్సయగు నుపవాసచికిత్సయే దివ్యమగు సంజీవిని.

నాలుగైదు దినములధికముగ నుపవాసముచేయు నిచ్ఛగించిన నీశాస్త్రానుభవముగలల చికిత్సకుని సమ్మతితోనే యాచరించవలయును. ఎందుకనగ నుపవాసనియమము నెరుగక దీర్ఘకాలమాచరించిన ప్రమాదము వాటిల్లవచ్చును. చిన్నవయస్సుగల బాలబాలికలకు నేయౌషధోపచారము నక్కరలేకనే స్వభావముగ నుత్తమ దేహారోగ్యము మితాలంఘనోపచారముచేతనే కలుగుచుండును.

ఏబాలునకైన వ్యాధి సంభవించినప్పు డాహారము నాపివేసి, దప్పికయైనప్పుడెల్ల, నిర్మలోదకముల ద్రాగనిచ్చి యారోగి ప్రకృతిదేవి కాధీనము చేసిన, అచిరకాలములోనే యద్భుతమగు స్వస్థతను గాంచును. ఇందును గురించి భయసంశయాదు లక్కరలేదు. ఎందుకనగ నిదియే సర్వోత్తమచికిత్స. రెండుమూడుసారులైన దీనిని యాచరించియుండువారికీ విషయమున భయముండదు. మరియు పూర్ణనమ్మకముండును. శిశువులకు సయితము వారే తమ యుపవాసకాలపరిమితిని నిర్ణయించుకొందురు. మొదటితూరి యీచికిత్స విచిత్రముగ దోచినను కాలక్రమమున చాలసుగమమై మిూచిన ముచిని జూపకమానదు.

రోగకారణమెరుగని కొందరు దాని నివారణార్థై యౌషధముల జేకొని యారోగ్యకర్త్యాగారమనదగు పచనేంద్రియము నిర్మూలముసు జెడగొట్టుకొని, ధాతుశక్తి లేక జీవచ్ఛవములై యుండువారికిది పనిచేయునని జెప్పజాలము; కాని కొంతవరకు శాంతిని మాత్రము ప్రసాదించును. ఎవరి నాడీమండల మితాకను దృఢతరముగ నున్నదో, ఎవరి దేహములో నానావిధౌషధములు చేరక యున్నవో, అట్టివారికీ యుపవాసము యత్యుత్తమముగ పనిచేయును. పుట్టుకతోవచ్చిన వ్యాధులేవైననుండినను బాలశరీరమునందుత్పన్న వ్యాధులను నిరాయాసముగను, నేయౌషధోపచారములు లేకను స్వస్థతనొందజేయును. అయితే మన దౌర్భాగ్యులగు మాతాపితృలజ్ఞానముతో మనయుటుదినబెట్టి రోగకారణమగు నవ్యవస్థితాహారమును బెంపొందును. మరియు సత్యస్థిత ర

లేని యాహార పానీయములను బలవంతముతో నిచ్చి రోగమును వార్ధిక్య మొందజేయుచున్నారు.

రోగమని మందుతినిపింతురు. కాని యందుచే నిద్ర పట్టకపోయిన కొంచెము అఫీమ్ అథవా నేదైన మాదక ద్రవ్యమును ద్రావింతురు. లేక భూతవైద్యుల సలహాలను బొంది దాటులని మూడుదారులుచేరుచోట ముగ్గులువేసి, కోళ్లగొంతుల గోయించుటయు, తామ్రపురేకులపై మంత్రములు లిఖించి మెడలకు కట్టుట మొదలగు పిచ్చిభ్రమ ప్రమాదములఁజిక్కి భారతీయ బాలురను వ్యాధిమందిరములుగ మార్చుచున్నారు.

ప్రకృతి శాసనానుసారము ప్రతిశిశు జననానంతరము నించుమించు 3 దినము లేవిధమైన యాహారమక్కర లేదు. ఏతద్విషయము తల్లికి లేక దాదికి చక్కగ తెలిసియే బిడ్డకు 3 వ దినమున కొంచెము పాలిచ్చును. అయితే మొదట కొంచెము కొంచెమునిచ్చి క్రమేణ యేడ్చినపుడెల్ల నిర్బంధముతో పాలు త్రాగించుట విధియని తెలిపినారు. ఇది తెలియని మూర్ఖము.

ఈరీత్యా బాల్యమునుండియే బిడ్డల పచనక్రియను జెడిచి, రోగపూరితులుగ జేయుచున్నారు. వీరికి యాకలియన నెట్టిదో దాని ప్రభావమే తెలిసియుండదు.

చిన్నబిడ్డలకు పగలు మాత్రము రెండుగంటలకొక తూరి కొంచెము కొంచెముగ పాలు త్రాగించవచ్చును. ఇది శ్రేష్ఠమగు సమయము. రాత్రిపూట నెన్నటికిని త్రాగించరాదు. బిడ్డ యేడ్చినచో పాలకు మారు ఒకటిరెండు ఉద్ధరిణలు

నీరు త్రాగించిన నిద్రించును. ఇందును గురించి యే సందేహమును పడనక్కర లేదు. తల్లిదండ్రులచే నే బిడ్డలు ఆకలిని సహించుకొనదగు శిక్ష నొందియుందురో, అట్టివారికి రోగమే రాదు. తల్లిదండ్రు లుపవాసమును దానిగుణములు నెరిగి యుండిన వారికుటుంబములో రోగములు పేరునకైనను గన్పింపకుండును. చిన్నతనమున గలుగు రోగములన్నియు నధిక భోజనముచేత కలిగియుండినవే. వాస్తవముగ శరీరమున స్వయముగ రోగము కలుగదు. ఆహార నిద్రా పానీయ పరితోల్లంఘన, కుపథ్య, పరిస్థితి, యిత్యాది కారణములే రోగములకు మార్గములు. కనుక సదా మన బాలబాలికల యారోగ్య మపేక్షించువారికి తగు యాహారమిచ్చి పోషించిన మనకే చికిత్సలతో పనియేయుండదు.

ఆహారములేక బ్రదుకుట సాధ్యమా?

మాసములకొలది నిరాహారమాచరించి నిరోగులైరను సమాచారము బహుజనులకాశ్చర్యముగ నుండును. ఇది యొక అసంగత ప్రలాపమని అనేకులనుచున్నారు. ఒక రాత్రి భోజనము చేయకుండిన మరుదినమే మిక్కిలి యాకలియై యెంతయో సంకటమగుచుండగ మాసములకొలది యాహారములేక బ్రతుకుట సాధ్యమా? సాధ్యమనిన క్షామకాలమున బ్రజలు చచ్చుచుండుటకు? రెండుమూడు నెలలు నీరే త్రాగి జీవించవచ్చునుగదా? ఈ మొదలగు ప్రశ్నలెల్ల నడుగవచ్చును. క్షామకాలములో అనర్వాహ్యావశ్యముతో చేయు లంఘనమునకును రోగకాల

మున యుద్దేశ్యపూర్వకముగ చేయు లంఘనమునకును మహదంతరమున్నది. రోగకాలమందన్ననో, అన్నకోశములో నిలువయుండిన దుష్పదార్థజీర్ణమునకై లంఘనము చేయవలసివచ్చుచున్నది. క్షామకాలములో జనులాహారములేక మడియుచున్నారు. అపుడు వారికాహారపానీయములులేక "బిడ్డపాపలందరమును సన్నగిల్లుచున్నారమే! నాదేహము నశించుచున్నదే!" యను మొదలగు మానసిక వ్యథలు కలిగి ఆత్మోన్నతికిని, దేహోన్నతికిని, నాటంకములు తటస్థించి, మృతులగుచున్నారు. ఉపవాసములో ఆరోగ్యభాగ్యసంపాదనకై "పవిత్రవ్రతమాచరించుచున్నాను." అను సంతోషచిత్తయుత్పన్నమై యారోగ్యము కలుగుచున్నది.

అజీర్ణజన్యరోగముతో బాధపడు రోగులమితాహారమువలన జచ్చుచున్నారు. కాబట్టి క్షామకాలములో నెట్లు జనులకాహారమిచ్చి రక్షించుచున్నారో అట్లే రోగులకు నిరాహారముచేసి వ్యాధినిమర్చవలయును. రోగి లంఘనచికిత్సతో బ్రారంభమున నాహారమును మానినతుదకు నాకలినిపొందుచున్నాడు. అయితే క్షామకాలములో కడుపునకు తిండిలేక మృత్యువు నొందుచున్నాడు.

ప్రథమతః క్షుద్బాధాపీడితులైన తుదకు మృత్యువు జెందుచున్నారని మిక్కిలి యనుభవముగల యుపవాసచికిత్సకులు చెప్పినారు. ఆహారములేక మనుష్యుడు బ్రదుకుట సాధ్యమే కాదనుట సత్యమే! అయితే ఏ పదార్థము భుజించని మాత్రమున నాహారము శరీరమునకు చేరలేదని తలంచుట తప్పు. అప్,

తేజోవాయువులు సయితము లాహారములే! ఉపవాస కాలములో చేయు జలపానము రోగికి ముఖ్య ఆహారముగ పరిణమించుచున్నది. ఇంతియే కాదు. బహుదినములుగ నన్నకోశములో చేరియుండునట్టి యాహారశేషమగు పదార్థమప్పుడప్పుడు తప్పక యాహారముగ గ్రహింపబడి జీర్ణమగుచుండును. కనుక నాహార నియమోల్లంఘనముచే నెన్నియో దినములుగ స్వీకరింపబడియుండు రోగకారణమగు దుర్మాంసాది దుష్టపదార్థమును పచనముచేయును. జఠరాగ్ని కెన్నిదినము లావశ్యకములో ప్రకృతి చికిత్సకులును, రోగులును సులభముగ గ్రహించి దినముల సంఖ్య నిర్ణయించుకొందురు.

ఉపవాసకాలములో దేహము, కరగించిన బంగారమువలె పరిశుద్ధముగాను, నిర్దోషముగను, పసిపాపయదేహముగను నుండును. మెరుగుబెట్టిన బంగారమునకువలె దేహమునకు నొకవిధమగు దివ్యతేజస్సు కలుగును. చర్మము మృదుత్వము నొంది బిడ్డల దేహములవలె నవనవలాడు కాంతికలిగియుండును. జీర్ణకోశమునకు సహజశక్తి కలిగి ప్రతిపదార్థమును పచనముచేయును. బుద్ధిమాంద్యము తొలగి జ్ఞాపకశక్తి వృద్ధినొందును. ఇట్లగునని ప్రతివారును వారివారి యుచ్ఛానుసారముగ నుపవాసములు చేయక, రోగి తారతమ్యమును నెరిగి యాచరించుట యుక్తము. ఉపవాసమును నెంతకాలమెట్లాచరించుట ముందు వివరింపబడును. రోగి యుపవాసకాలమున నాహారమును పుచ్చుకొనకపోయినను అతని జఠరాగ్ని లోపలనుండు నాదోషయుక్తమగు నన్యపదార్థమును జీర్ణముచేయుచుండును.

కాబట్టి రోగి యాహారములేక బ్రతికెననుట యుక్తముకాదు. ప్రతిరోగికిని కొంతపరిమాణము అన్యపదార్థము దేహమున చేరియేయుండును. ఆ యన్యపదార్థమే రోగబీజము. ఆబీజరూపమగు నన్యపదార్థమును నశింపఁజేయకున్న వ్యాధి యెన్నటికిని కుదురదు. ఆదుష్పదార్థము ఆపరేషనుగాని మందులకుగాని లొంగక పెరుగుచునే యుండును. అయితే యుపవాసముతో జఠరాగ్ని ప్రదీప్తమై యారోగపదార్థమును దహింపజేయును. కనుక యుపవాసమను నగ్నిని ప్రజ్వలింపజేసి అప్పుడప్పుడన్నకోశములోని మరియు దేహములోని కల్మషమును కాల్చుడు.

ఉపవాసము నెవరు చేయవలయును?

1. ఎవరు ఆహార, విహార, బ్రహ్మచర్యాది విషయములందు నియమబద్ధులై, నిరోగులై విరాజిల్లుచున్నారో, యెవరి అన్ననాళము విశుద్ధముగనున్నదో, యెవరి పచనేంద్రియము తన కార్యమును తృప్తికరముగఁ జేయుచు, నిరాయాసముగనున్నదో అట్టివారుపవాసము నాచరించుట యావశ్యకము.

2. దినరాత్రము లేకభుక్తముతో కాలముగడపి ప్రకృత్యాన్నకాలమగు నాహారమును పుచ్చుకొనువారును,

3. పక్వాన్నములవర్జించి ఫలభక్షణముతో జీవించువారును,

4. ఏకాదశీవ్రతమును తప్పక యాచరించిచి మాసమునకు రెండుపర్యాయములు పూర్ణోపవాసము చేయువారును,

5. వానప్రస్థాశ్రమముగాని లేక సన్యాసాశ్రమముగాని

పుచ్చుకొని ధర్మప్రచారము చేయువారును,

6. ఏడు, ఎనిమిది, తొమ్మిది మాసముల గర్భిణీస్త్రీలును, ఉపవాసమును చేయనక్కర లేదుగాని ఆహారమితమును నీరక మాత్రముండవలయును.

అయితే యజీర్ణ జన్యరోగగ్రస్తులకును, స్థూలదేహులకును, మిక్కిలి యుపయుక్తమై, ఫలకారియైనది యుపవాసచికిత్సయే. రోగమేదియైన నభ్యంతరముండదు. రోగస్థితిగతుల ననుసరించి చాలదినములు లేక కొద్దిదినములైన నుపవాసము నాచరించవలయును. సర్వవ్యాధులకును నిదియే సిద్ధౌషధము. అన్నకోశము కుళ్లి దుర్గంధయుక్తమగు జీర్ణేతరపదార్థమంతయు పచనమై యన్నకోశము శుభ్రమగుచున్నది. మరియు జీర్ణేంద్రియమునకు కలిగియుండిన నాయాసమంతరించి దానికొక నూతనోత్సాహమును పనియందు చాకచక్యమును కలుగుచున్నది.

మానవసమూహమునందు సంభవించు వివిధవ్యాధులు $\frac{3}{4}$ భాగమునకన్న నధికముగ నజీర్ణముతోనే సంభవించుచున్నవి. కనుక దాదాపు సర్వరోగ నివారణమునకీయుపవాసచికిత్సయే బహు ప్రయోజనకారియైనది.

ఆహారవిహారములందెంత క్రమబద్ధుడై యుండినను నాకానాక వేళ నతిక్రమించుటయు తటస్థించుచున్నది. ఒక్కొకతరి జిహ్వాచాపల్యమనివార్యమగును. మనోదౌర్బల్యము, దేశాటనము మొదలగునవి కారణములని కొందరనుచున్నారు. కనుక కనిరోగిగనున్న బలశాలిగను, వృద్ధాంగుడుగను, బుద్ధిశాలి

గను నుండినను నెలకు రెండుపర్యాయములకన్న తక్కువలేక నిరాహారము చేయవలయును. ఇందువలన చాలమేలు వాటిల్లును. తిలాంశమైనను యహితము సంభవించదు. బహుకాలము పనిచేయు లోహపుయంత్రములకే యప్పుడప్పుడు విశ్రాంతినిచ్చి శుభ్రపరచుచుండ నిరంతరము పనిచేయుచుండు పచనేంద్రియమునకు నెలకు కనీసము రెండుమార్లయినను నాహారభారము వేయక విశ్రాంతినిచ్చుట ప్రాకృత నియమోక్తముకాదా? పాకీదొడ్డిని శుభ్రముచేయుట కవకాశమేదొరకక నొకరివెంబడి నొకరందులో కూర్చుండి యుండుమన్నచో పాకివాడెప్పుడు దానిని శుభ్రపరచగలడు? అట్లుచేయక పోయిన నెట్లుండును? కాంబట్టి యుపవాసకాలముననే జీర్ణేంద్రియము పాకివానివలె పనిని జక్కంజేసికొనును. శుభ్రమైన తక్షణమే పవిత్రమగు నాహారపదార్థమును పుచ్చుకొనుటకు నిచ్ఛగించును.

తనుమనశ్శుద్ధికై యారోగ్యవంతులు సయితము పక్షమునకొకతూరియైన నుపవాసము నాచరించవలయును. బాహ్యేంద్రియనిర్మలతకు స్నానమెట్లావశ్యకమో యట్లే యన్నకోశమునకును, రక్తసంచలనమునకును, నాడీసముదాయమునకును నంతరేంద్రియముల కుపవాసమును ప్రక్షాళనము నావశ్యకములు. ఇందుచే మనోవికాసమబ్బును. చిన్నబిడ్డలకన్ననో ఒకటి రెండుపూటలు నిరాహారము చేయుటయే బహుఫలప్రదాయిని. పడిశము, దగ్గు, వాంతి, భేదిమొదలగు వ్యాధులతో బాధనొందుచుండు బిడ్డలకు ఆహార

మియ్యక త్రాగుటకు అప్పుడప్పుడు కొంచెము నీరు యిచ్చుచుండిన తోడనే రోగనివృత్తియగుచున్నది.

ఉపవాస మెవరుచేయకూడదు?

అజీర్ణమువలనగాక వేఱుకారణములవలన గలిగిన కొన్నిరోగములు చాలదినములవఱకును కుదరవు. అట్టివారుపవాసముచేయుటంతయనుకూలముగాదు. డాక్టరు మెక్ ఫెడన్ గారు కొన్ని క్షయరోగములనుసయితము ఈచికిత్సతోనే కుదిర్చినారు. అయితే క్షయరోగము ప్రబలమైనప్పుడుమాత్రము దీనితో ప్రయోజనముండదు. అజీర్ణముతో కలిగిన వ్యాధులైనను రోగి చాల దుర్బలుడైనప్పుడు లంఘనము చేయకూడదు. గర్భవతులకీచికిత్సతో నపాయము గలుగునట్లుండిన నట్టిసమయమున చేయరాదు. దుఃఖితులు, చింతాక్రాంతులు, ఎల్లప్పుడు ద్వేషాసూయలతోనే ముఖమునింపుకొనియుండువారును నుపవాసముచేయరాదు. ఈచికిత్సలో దృఢనమ్మకములేనిది చికిత్సనుచేయరాదు.

ఈ చికిత్సాచరణులకును ధైర్యమావశ్యకము. ఉపవాసచికిత్సనుచేయించువారు మొదటనే రోగికి దీనివిషయమంతయు విపులముగంజెప్పి నమ్మకమును పూర్ణవిశ్వాసమును గలిగించవలయును. లేనిచో నంతత్వరగా ఫలము కానుపించదు. భోజనముచేయకున్న బ్రదుకుటే కష్టమని నేరోగి నమ్మియుండునో అట్టిరోగి ఒకటిరెండుపవాసములతోనే ధైర్యముగోల్పోయి రోగమును పెంచుకొనుచున్నాడు. ఇట్టిదృఢ

విశ్వాసము ధైర్యములేనిచో రోగులకు గుణమగుట కొంచెము కష్టసాధ్యము.

చాలమంది యుపవాస మధ్యకాలమున నాహారములు లేక యిన్నిదినములాయెనే! యని భయమొంది యనర్థములకు గురియైనారు. కాబట్టి ఈ చికిత్సావిషయమున పూర్ణనమ్మకము గలుగునందాక దీర్ఘోపవాసములు చేయకూడదు. పక్షమున కొకతూరిమాత్ర మెట్టివారుచేసినను చేయవచ్చును. ఇదేమి? పాడుచికిత్స. ఏమైన యపాయము సంభవింపవచ్చునని మధ్యకాలములో తొందరలు పెట్టి బలాత్కరించు స్నేహితులు, బంధువులు మొదలగువారి దాక్షిణ్యమునకు లొంగువారును చాంచల్యచిత్తులై యుండువారును దీర్ఘలంఘనము చేయకూడదు.

ఉపవాసమే రోగముల కెక్కువ ఫలకారి.

ఉపవాసము అజీర్ణమువలనగలుగు సమస్తవ్యాధులకును దీర్ఘరోగములకును నత్యంతప్రయోజనకారియైనది. ఈవిషయమున నెంతమాత్రమును సందేహ ముండనక్కర లేదు. కొన్నివ్యాధులకు తత్క్షణమే యుపవాసము నాచరించిన నతిత్వరితముగ కుదురుచున్నవి. కొన్నివ్యాధులకు దీర్ఘోపవాసము చేయవలయును. అట్టితరుణమున చికిత్సనెరిగినవా రొకరుండ వలయును. అనుభవజ్ఞులొకరిని సమీపమందుంచుకొని చికిత్సను పొందవలయును. కాని కేవలము పుస్తకసహాయమున దీర్ఘలంఘనముచేయు సాహసమునకు గడంగరాదు.

అతిసారమునకును అన్నివిధములగు జ్వరములకును, కడుపుశూలలకును, చర్మరోగములకును, శీతమునకును, తలనొప్పికిని మొదలగు నన్నివ్యాధులకును నుపవాసచికిత్స శీఘ్రఫలకారియై యున్నది. దేహముబరువుగా దోచి మనస్సునకుదాసీనము కలిగినప్పుడు పచనేంద్రియములో దోషము కలిగినదని నెరుగవలయును. అప్పుడు జఠరాగ్ని ప్రదీప్తమగుటకు, ఒకటి రెండుదినములుపవాసము చేసినచాలును. ముందు బహుకాలము చేయు ప్రమేయమే యుండదు.

ఉపవాసము—దాని యాచరించు విధము.

ధాన్యాహారముకాని, ఫలాహారముకాని కొంచమైనను సేవించక నీరుమాత్రమే అప్పుడప్పుడు పుచ్చుకొనుచుండుట "ఉపవాసము." నీరైన నొకేమారుగ నెక్కువగ త్రాగరాదు. దాహమైనప్పుడుగాని లేక ఆకలియని తోచినప్పుడుగాని శుద్ధమగు చల్లనినీటిని మాత్రము త్రాగుచుండవలయును. ఉపవాసకాలములో నీరేముఖ్యాహారము. అన్నకోశమును శుభ్రపరచి మలవిసర్జనము క్రమముగ జరుగులాగు చేయుచున్నది. మరియు దేహదోషముల నెల్లను రోమరంధ్రముల మూలమున బయల్పడులాగున చేయును. కాబట్టి యపేక్షయైనంత నీరు త్రాగుటలో నేమాభ్యంతరమును లేదు. నీరు త్రాగకుండిన నపాయముసంభవించును. రెండుగంటలకొకమారు త్రాగుచుండవలయును. (10, 12) తులములనీరు మొదటియుపవాసదినమున నిమ్మపండురసముతో త్రాగుట, చాలకున్న మరియు నంత త్రాగ

వచ్చును. ఇది పచనక్రియకు చాల తోడ్పడుచున్నది. తరుచుగ నీరు త్రాగుచుండుటవలన అప్పుడప్పుడు మూత్రవిసర్జనము కలిగి దేహమందలి దోషములు మూత్రమూలమున బయటకు పోవుచుండును. కనుక ఉపవాసకాలమున జలపాన మావశ్యకము.

ఉపవాసము-దినకృత్యములు.

లంఘనకాలమున తమతమ నిత్యకృత్యముల నేమాత్రము నిలుపక యథారీతి చేయుచునే యుండవలయు. ఇందుచే త్వరితముగ గుణమబ్బును. ఆహారలేమిచే నూరకుండవలయునని మూలకూర్చుండి లేనిపోని చింతనలకు లోనుగారాదు.

ప్రాతఃసాయంకాలముల రెండిటను నిర్మలవాయుసేవనమునకై బయటకాని తోటలయందుగాని, విహరించవలయును. ఉపవాసకాలమున శుద్ధజలమెంత యావశ్యకమో నిర్మలవాయువంత యావశ్యకము. ఉత్సాహము, తేజస్సు, నేత్రవికాసమును గల మనస్సునకు ఆనందమును, ఆరోగ్యమును, తృప్తిముగ కలుగుచున్నవి. కనుక ప్రాతఃసాయంకాలముల గాలివిహార మత్యావశ్యకము.

ఉపవాసకాలమున దినమున కొకమారు ఎనిమా.

* ఎనిమా (Enema) యను యంత్రసహాయమున మలవిసర్జనము గావించియే తీరవలయును. లేనిచో చికిత్సనుండి కలుగు నిజప్రయోజన మబ్బక కాలయాపనమగును. ఈయంత్రమునకు ఆయుర్వేదమున "బస్తి" యని చెప్పినారు. ఇందుకు మారు భేదికి ఔషధమును పుచ్చుకొనుటనుకూలమని కొందరందురు. అది యెంతమాత్రమును విహితముకాదు. మరియు నహితమే కలుగును.

అమెరికాదేశపు "డాక్టరు రాయిట్" అనువారు చెప్పియుండుట దేమనగా భేదికి ఔషధమును పుచ్చుకొని పొట్టను శుభ్రపరచు ప్రాతపద్ధతి తాత్కాలిక గుణము కనపించి హితముగా నుండినను పరిణామములో మిక్కిలి చెరుపుచేయునదే యైనది. కాబట్టి నట్టి యవుషధములను సేవించి మలకోశమును శుద్ధిజేయ ప్రయత్నము చేయరాదు.

మలవిసర్జనమున కింకొక ప్రాకృతోపాయమున్నది. అది బస్తి యంత్రమునకన్న యుపయుక్తమైనదియు ననుకూలమగునదియు నైయున్నది. మంచి శుభ్రమగు సముద్రపు లేక

* ఈ ఎనిమా యను యంత్రము క్రింది చిరునామాకు వ్రాసి బడయవచ్చును. దాని క్రయము 15 రూపాయలు. ఉపయోగించు విధమును వారే తెలుపుదురు.

మానేజరు, సంకల్ప కార్యాలయము,
నం. ౨ బొంబాయి.

నదిలో దొరకు సన్నని ఇసుమును సేవించుటే. ఈయుపాయము "డాక్టరు మెక్ ఫెడన్" గారు వేనవేల రోగులకీయిసుమునే యిచ్చి యుపవాసకాలమందు మంచిఫలమును పొందినారు. ఇది చాల పరిశీలించి యనుభవముతో చెప్పబడినది. చాలమందికాశ్చర్యముగ నుండవచ్చును. "ప్రొఫెసర్ విలియం ఎండరసన్" అను బోస్టన్ పట్టణపు పండితుడీమార్గమును కనిపెట్టి ప్రకటించినపుడు డాక్టరు మెక్ ఫెడన్ గారు సయితమాశ్చర్యమొందిరి.

మనుష్యేతర ప్రాణులన్నియు వాటి యాహారములో కొంచెము మిసుముసయితమును జేర్చుకొనియే సేవించుచున్నవని యాపండితమాన్యుడు చెప్పినాడు. శుభ్రమగు సన్నని యిసుకను రవవలెం జేసికొని నుడకబెట్టి ఆరవేసినతరువాత భద్రపరచుకొని "ఒక చెమిచెడు" తీసి నాలుకమీద వేసికొని వెంటనే నీరు త్రాగవలయును. అప్పుడీపదార్థము నీటితో కడుపున ప్రవేశించి మలవిసర్జనమునకు తోడ్పడుచున్నది. ఇసుము పచనేంద్రియములో కాని, మూత్రాశయములో కాని, నిలిచి యపాయము చేయవచ్చునని చాలమంది తలచవచ్చును. గడచిన 30 సం॥ లనుండి పండితులుపయోగించి జూచినను నొక యపాయమైనను సంభవించలేదు.

ప్రతిదిన మీరీతి నొకమారు దీనిని సేవించుటచే మిక్కిలి ఫలముకలిగినది. కోడి, వారివాళము మొదలగు నల్పప్రాణులుసయుత మీసైకతముయొక్క చిన్నచిన్నముక్కలను మింగుచున్నవి. కనుక మనుష్యుడుకూడా యిసుకను సేవించవచ్చు

ననియు, లంఘనకాలమందిది మలవిసర్జనమున కొక శ్రేష్ఠతరమగు సాధనమనియు ప్రకృతిశాస్త్రజ్ఞులు చెప్పుచున్నారు. డాక్టరు మెక్ ఫెడన్, న్యూయార్కు (అమెరికా) వీరికి నాలుగణాల స్టాంపులను బంపిన లేక బరోడాపట్టణపు సురతరవీధిలోనుండు "సంకల్పకార్యాలయముయొక్క ప్రతినిధులకు ఒక అణా స్టాంపునుం బంపిన సేవించవలసిన యిసుకమాదిరిని పంపుదురు. ఉపవాసచికిత్సను ప్రారంభించువారు యిసుకను అథవా ఎనీమాను తెచ్చి యుంచుకొనియే లంఘనమారంభము చేయవలయును."

రోగి విడువక ఏడుదినములలోపల నెన్నిదినములు లంఘనముచేసినను నది లఘులంఘనమనబడును. రోగియొక్క శక్తి క్షీణత నొందక యుండినప్పుడు ఏడుదినములదనుక నెవరిసహాయమును లేక తానే స్వతంత్రించి యుపవాస చికిత్సను పొందవచ్చును. దీనికన్న నెక్కుడుదినములు చికిత్సను యాచరించు నిచ్ఛగించువారీ చికిత్సానుభవముగల నొకరిసహాయముతో వారియుపచారపద్ధతికిలోనై హెచ్చుకాల మీచికిత్సను చేయవచ్చును. ఒకవారమునకన్న నెక్కుడుకాలమాచరించు చికిత్సకు దీర్ఘోపవాసమని పేరు. ఒకేతూరి ౬, ౭ దినములైనను నుపవాసము చేయనేరికి ధైర్యములేదో అట్టివారు నొకదినముపవాసముండి యనంతరము రెండుదినములు సాత్వికాహారమును (ఉప్పు, కారము, పులుసు, తీపిలేని చప్పిడి యాహారము) అథవా పాలు లేక ఫలములను మితముగ సేవించవలయును. తదనంతరము రెండుదినములు లంఘనముచేసి నాలు

గుదినములు సాత్వికాహారసేవనము చేయువలయును. ఈవిధముగ నుపవాసకాలపరిమితిని యొక్కొక్క దినమువంతున హెచ్చించుచు 7 దినములవరకు చేయవలయును. దీనినుండి కష్టనష్టముకాన్పించక ప్రయోజనముమాత్రము హెచ్చుచున్నది. ఉపవాసకాలములో నిసుకనుగాని ఎనిమానుగాని ప్రతిదినమొకతూరి వాడియే తీరవలయును.

ఉపవాసము పూర్తిచేయుట.

ఉపవాసచికిత్సను చేయుటకన్న దానిని పూర్ణము చేయుట చాలమహత్వమైనదియు, కష్టతరమైనదియునై యున్నది. కాఁబట్టి యుపవాసముచేయువారీవిషయమును బహుశ్రద్ధతో జ్ఞాపకముంచుకొని యుండవలయును. మఱియు నట్లే యాచరించవలయును. లేనిచో నుపవాసమునుండి కలుగు హితమునకు మాఱుగ నహితమే వాటిల్లును. ఉపవాస నియమోల్లంఘనమువలన కొన్నిసమయములలో ప్రాణాపాయము వాటిల్లవచ్చునుగనుక పూర్తి చేయుటలో చాలజాగరూకత కలిగియుండవలయును. ప్రాణాపాయమని చికిత్సనుబూనక యుండవలదు. నియమములను పాటించి పాలించవలయును. లంఘనము తీరిన యనంతరము బహు హెచ్చరికతో నాహారమునుగొని శారీరకోన్నతిని పొందవలయును.

ఈక్రిందిలక్షణములు కనుపించినదినమే యుపవాసము పూర్తియైనదని యెఱిగి యాహారముగైకొనుట కారంభించ

వలయును. ఉపవాసము ప్రారంభించిన 2-3 దినములలోగాని అథవా 5-6 దినములలోగాని పై లక్షణములు కనుపించిన ఆదినమే యుపవాసమును మానవలయును. ముందుగ నెంత మాత్రమును జికిత్సను ప్రారంభించకూడదు. అట్లుజేసిన ఖండితముగ నపాయము సంభవించును.

ఈ లక్షణములు బొడగాంచకముందు చికిత్సను నిలిపినను దానివలన పొందవలసినంత ప్రయోజనము పొందజాలముగనుక లంఘనముచేయు ప్రతివారు ననుదిన మీలక్షణము లేవైన కలిగినవేమోయని చూచుకొనుచుండవలయును.

1 ఉపవాసకాలమున నాలుకమీఁద నొకవిధమగు తెల్లని పిండిపదార్థము జేరుచున్నది. అది యెన్నఁడు తగ్గి నాలుక స్వచ్ఛమగుచున్నదో మఱియు మొదటివలె నెప్పుడును గులాబిరంగువలె కాంతిగలిగినదగుచున్నదో ఆనాఁడు లంఘన చికిత్స ముగిసినదని తెలియవలయును.

2 ఉపవాసకాలమున నాడి విశేషతీవ్రముగ అథవా మందముగ నడచుచుండును. ఈక్రమము తప్పి నిమిషమునకు 70-75 సార్లు ఎన్నఁడు నాడి నడచునో నాఁడుపవాసవ్రతము ముగిసినదని యెఱుగవలయును.

3 ఉపవాసకాలమున నోరు దుర్గంధవిశిష్టమైనదై యుండును. ఉపవాసవ్రతము పూర్ణమైనతోడనే దుర్వాసన యడుగంటి నోరు స్వచ్ఛమగుచున్నది.

4 సరియైన యాఁకలి కలిగి భోజనము చేయువలయునను సహజేచ్ఛ కలుగుచున్నది. అప్పుడు నోటిలో నొకవిధమగు

రసోత్పత్తి యగుచున్నది. ఆహారము నోటిలో వేసికొన్న మిక్కిలి రుచిగను, చాల హితముగను తోచును. ఇదే నిజమగు యాకలిలక్షణము.

ఉపర్యుక్త నాలుగులక్షణము లెపుడు గ్రాహ్యమగునో యప్పటికి యుపవాసము తీరినదని తెలియవలయును.

మరుదిన ముదయమున నొక కిత్తలిపండు రసమును శుభ్రమగు నొక గాజుగిన్నెలోనికి తీసి యారసమును కొంచెకొంచెముగ నోటిలో వేసికొని చప్పరించి మ్రింగవలయును. అప్పుడు మిక్కిలి యాకలియైనట్లు తోచును. ఏ పదార్థమైనను తినవలయునను ప్రబలమగు కోరిక తప్పక కలుగుచున్నది.

అన్నము నెప్పుడు భుజింతునోయని మనస్సు చాల యాతురపడుచుండును. మొదట యుపవాసమును ప్రారంభించునప్పుడు మనస్సులో తీర్మానించుకొన్న సంకల్పములందు లక్ష్యము వీడును. ఎవరును లేనిసమయమును, చికిత్సకుడుండిన, వానిని మోసగించియైనను నేదైన తినిబుద్ధిపొడమును. కనుక నప్పుడు మాత్రము మనస్సును చాల శ్రద్ధతో బిగబట్టవలయును. అట్లు చేయక ఉపవాసచికిత్స ముగిసినతోడనే మొదటిపళ్లరసముప్రతిదినము, అన్నము రొట్టె మొదలగు వాటిని భుజించిన నజీర్ణమగుటయేకాక కనేకకష్టసమయమున నప్రాణాపాయమైనను కావచ్చును. అప్పుడు పచనేంద్రియములు చాల సూక్ష్మస్థితిలో నుండును. పసిబిడ్డలకెటుల యాహారమును క్రమక్రమముగ హెచ్చించుచుందురో యట్లు యుపవాసము చేసినవారు చాల క్రమము

నను, కొంచెము కొంచెముగను, ప్రారంభించి మొదట భుజించుచుండినంత యాహార పరిమాణమునకు రావలయును.

ఒకదినము మొదలుకొని నాలుగుదినముల వఱకెని దినము లుపవాసము చేసినను, చికిత్సానంతరము, రెండు కిత్తలి పండ్ల రసమును, శుభ్రమగు నొక గ్లాసునందుంచుకొని కొంచెము కొంచెము చప్పరించి మ్రింగవలయును. మరియు 40 తులములంత శుద్ధమగు నావుపాలను పచ్చివిగానె కొంచెము కొంచెము త్రాగుచుండవలయును. ఆనాడీ రెండుపదార్థములు తప్ప మరేపదార్థములును లోపల పోనివ్వరాదు. గటగట త్రాగక నిదానముగ చప్పరించి మ్రింగుచుండవలయును. ఉపర్యుక్త యాహారము రెండుపూటల కుపయోగించవలయును. రెండవదినము అదేవిధి యాహారమును మూడవదిన మతిస్వల్పముగ నన్నమును ఫలములను వాడవచ్చును. నాలుగవదినము చికిత్సకుపూర్వము తినుచుండిన యాహారములో నర్ధము భుజించవచ్చును. ఇట్లే దినదినము హెచ్చించి కుస్త్వాహారమును నిర్ణయించుకొనవలయును.

ఉపవాసకాలము 4 దినములకన్న నెక్కుడుగ నొకహారముదినములలో నెన్నిదినములాచరించినను కిత్తలిపండ్ల రసమును మాత్రమిపై వివరించిన విధముగ సేవించవలయును. కాని మరేపదార్థమును ముట్టకూడదు. 3 వ దినమున సాధ్యమైనఫలాహారమునే నేజేసిన మాటెంతయుత్తమమే. నాలుగవదినము సాధారణముగు సాత్త్వికాహారమును చాల మితముగ భుజించవలయును. 5 వ దినము మొదట తినుచుండిన యాహారములో

$\frac{3}{4}$ వ భాగమువరకు భుజించవచ్చును. లంఘనము ముగించిన తరువాత మరల యన్నము తినువరకును రొట్టె, ముద్దకుడుము, పప్పు మొదలగు అజీర్ణపదార్థములను బొత్తిగ సేవించరాదు.

ఉపవాస ప్రయోజనము:—దానిని పూర్తిం జేసిన పిమ్మట నాచరించు నియమముల మీదనే నిర్భరమైనదనుట ముఖ్యముగ గమనించి యుండవలయును.

నాలుక రుచికి లోబడి కొంచెమమితముగ భుజించిన లంఘనమునుండి పొందవలసి యుండిన బహుప్రయోజనమును నశింపజేసికొనిన వారమగుదుము.

లంఘనమును నెంత యాశతోను, పట్టుదలతోను నాచరించితిమో అంతకన్న నెక్కువ శ్రద్ధతోను, నియమానుసారముగను ముగించవలయును. ఉపవాసానంతరము జిహ్వా చాపల్యమునకు లొంగక నాహారక్రమమును దినదినము హెచ్చించుటమాత్రము చాల ముఖ్యముగను, యుపయుక్తముగను నుండవలయును.

ఉపవాసాంతమున దేహము తేలికగ నుండి పథ్యకాలములో భారమెచ్చుచున్నది. చికిత్సాకాలములో తగ్గుచుండినదానికన్న పథ్యకాలములో హెచ్చుచుండును. ఒకవారముకన్న నెక్కు డుపవాసము చేసినవారు మిక్కిలి జాగరూకతతో నాహారమును ప్రారంభించవలయును. మరియు నీ చికిత్స నెరిగి అనుభవముండువారొకరు దగ్గర యుండవలయును. సాధ్యము కానిచో దీర్ఘోపవాసములు చేయక లఘూపవాసములతోనే యనుభవమును పొందిన యనంతరము యిచ్ఛవచ్చి

నట్టు యాచరించవచ్చును. ఒకవేళ యేడుదినములలో నుపవాసము పూర్ణమైన లక్షణములు కానరాకుండినచో కడుపులో దోషమింకను నున్నదని యెరిగి యుపవాసమును నిలిపి పైపద్ధతి ప్రకార మాహారమును పుచ్చుకొన మొదలిడవలయును. తరువాత ౨-౩ మాసములు తాళి మరొకతూరి చికిత్సను పొందవలయును. ఈ చికిత్సానుభవము గలవారు లేని చోట్ల నెమ్మది నెమ్మదిగ కొద్దిరోజులు చికిత్సనుజేసి యనుభవమునకు తెచ్చుకొనిన పిమ్మట చాలకాలము చేయవచ్చునుగాని మొదటనె యెక్కువకాల ముపవాసము నాచరించు సాహసమునకు పోకూడదు.

జ్ఞప్తియందుంచుకొనవలసిన ముఖ్యవిషయము.

ఉపవాసము చేయు ప్రయత్నము మొదలుపెట్టుటకు ముందుగనే యాహార విహార పానీయములందు చాల మితముగను యుక్తాయుక్తమెరిగి యుండుటే యుక్తమైనపాయము. మాసమునకు నొకటి రెండుమార్లైనను ఖండితముగ లంఘనము సర్వులు తప్పక చేయుట యారోగ్యరక్షణకావశ్యకము. ఎవరైనను మాసములను విచారి రోగపీడితులగుచున్నారో అట్టివారు రోగము కలిగిన తక్షణమే యీ చికిత్సను విధిగ నాచరించవలయును. లంఘనారంభమందుగాని అర్థభాగము గడచిన యనంతరముగాని నే యౌషధమును సేవించరాదు. ఎప్పటికిని నేమందును పుచ్చు

కొనకయుండుట సర్వశ్రేష్టము. ఈచికిత్సానంతరము దేహ మతి సూక్ష్మస్థితిలో నుండును. కనుక నౌషధమును పుచ్చు కొన్నతక్షణము మిక్కిలి యపాయమును చేయకమానదు. మలవిసర్జనము క్రమముగ జరుగుటకై దినమున కొకతూరి యినుకనుగాని లేక బస్తియంత్రమునుగాని యుపయోగించియే తీరవలయును. ఉపవాసకాలమున నప్పుడప్పుడు శుద్ధజలము నొకటి రెండుబొట్లు నిమ్మరసముతో తప్పక త్రాగుచుండవల యును. దినమున కొకటి రెండుగంటలు తప్పక గాలివిహారము చేయవలయును. సాధ్యమైన యెండలో గాలిలో బాహాటముగ పని చేయుట మరింత యుత్తమము.

ఉపవాసము గడపిన పిమ్మట మొదట కిత్తలిపండ్ల రస ము లేనిచో కొద్దినీటితో అంజూరఫలముల రసమును అటుమీదట మంచియావుపాలును తదనంతరము మృదువైనజాగ్రత్తగ జీర్ణమగు నాహారమును ముందు వివరించిన విధముగ సేవించవలయునుగాని నొకేసారి ఖండితముగ భుజించ రాదు.

ఈచికిత్సను చలికాలములో ప్రారంభించుట చాలా యుత్తమము. ఉపవాసచికిత్సకు చలికాలము శ్రేష్ఠతమమైన దని చికిత్సకర్తలు చెప్పినారు. వానకాలము మధ్యమము వేసవికాలము కనిష్ఠము. వేసవికాలములో చికిత్సను ప్రారంభించినచో మిక్కిలి తాపము కలుగును. ఈకాలమున నవ దిన ములు చేయుచికిత్సవలన కలుగునంత సుగుణము చలికాల ములో నొకేదినములో కలుగుచున్నది. ఈరీతిగ నుపవాస

చికిత్సను చక్కగ నెరిగి సకాలములో విధిగ నాచరించిన అజీర్ణసంబంధమగు వ్యాధులు, దీర్ఘరోగములు, క్షయ వివిధ జ్వరములు మొదలగు అన్నిరోగములు ఖండితముగ నిర్మూ లమై యారోగ్యభాగ్యమును పొందుటలో నేమియభ్యంతర మును యుండదు.

ఈ ప్రాకృతచికిత్సను మన యాంధ్రదేశ జనులందరు యాచరించి శాశ్వతారోగ్యమును సత్సంతానమును బొంది దీర్ఘాయురారోగ్యభాగ్యములతో దనరుచు దేశమాతను యుద్ధ రింతురని నమ్ముచున్నాను.

సమాప్తము.

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః.

ఆరోగ్యవాక్యరత్నములు.

---

1 శరీరముగలవారికి భాగ్యమేది? ఆరోగ్యము.

—శంకరాచార్యస్వాములు.

2 శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్యమే వేదాంతము. —రామతీర్థస్వాములు.

3 ఆరోగ్యధర్మములను మీరిన ఈశ్వరాజ్ఞోల్లంఘన గావించినట్లేయగును. —బ్రహ్మానంద కేశచంద్రసేనులు.

4 నిరోగశరీరమున నిర్మలాత్మగల మనుజుడే నిజమైన పూర్ణారోగ్యవంతుడు. —గాంధి.

5 అన్యపదార్థమే రోగకారణము. —కూనె.

6 మందులవలన రోగములు కుదరనేరవు. —గాంధి.

7 ఆహారమును బాగుగా ద్రవమగువరకు నమలవలెను.

—ఫ్లేచర్.

8 మత్స్యమాంసములు మానవుని కాహారములు కావు.

—వేగ్.

9 జిహ్వేంద్రియ నిగ్రహము గావించినవారు సర్వేంద్రియములను సులభముగ జయింపగలరు. —గాంధి.

10 నల్లమందు, పొగాకు, గంజాయి మున్నగువానివలన జీర్ణశక్తి క్షీణించును. —గాంధి.

11 మనుష్యజీవితమున కవసరమగు సమస్తపదార్థములు ఫలములలోనున్నవి. —గాంధి.

12 ఆహారములో మిగుల బలకరపదార్థములు పచనము వలన నశించుచున్నవి. —గాంధి.

13 నారికేళము మానవునకు పూర్ణాహారము.

—ఏన్‌గల్ హార్టు.

14 తమరోగములను తామే చికిత్సలను గావించుకొన జనులెల్లరు నేర్చుకొనవలెను. —జస్టు.

15 దళసరిగ బురదకట్టు కట్టిన తేలుబాధపోవును.—గాంధి

16 గర్భోత్పత్తికాలము మొదలు శిశువుస్తన్యపానము విడుచుపర్యంతరము స్త్రీపురుషులొండొరులను సమీపింపరాదు. —గాంధి.

17 ఉప్పు, పంచదార, తినుట నిజముగ నవివేకమే.

—గాంధి.

18 ఎట్టి శీతాకాలమందైనను పరిశుద్ధవాయుసంచారముగలచోట పరుండవలయును. —గాంధి.

19 ఎనిమా తాత్కాలికముగా మలబద్ధమును, జ్వరమును మూర్ఛ మొ॥ వానిని నివర్తిచేయును. —విల్సన్.

20 పక్షమునకొకరోజయినను ఉపవసించుట ఆరోగ్యదాయకము. —గాంధి.

21 ఉపవాసచికిత్స సర్వచికిత్సలలోనమోఘమైనది.

—క్యారింగుటన్.

22 దీర్ఘవ్యాధులందు తక్కువగను, తీవ్రవ్యాధులందు పూర్ణముగను నుపవసింపవలెను. —హెజార్డు.

23 దుర్గుణములు, దురాలోచనలు వ్యాధియొక్క రూపభేదములే. —గాంధి.

24 కాఫీ, టీ, సోడా, కోకో, సారా, బ్రాంది మున్నగు వానియందు విషపదార్థములు గలవు. —గాంధి.

25 మితిమీరి భుజించుటయు పాపమే. —గాంధి.

26 చన్నీటి స్నానమువలన కామోద్రేకము చల్లారును. —గాంధి.

27 వివాహితులు పరిణయముయొక్క గూఢార్థధర్మమును గ్రహించు వంశాభివృద్ధికై పుత్రోత్పాదనమునకుదక్క బ్రహ్మచర్యమునకు భంగము కలిగింపకుండ ప్రవర్తింపవలెను. —గాంధి.

28 మలవిసర్జన చేసినపిదప దానిని రెండడుగులలోతుగల గోతిలోనికిద్రోసి దళసరి మట్టిపొరతో గప్పవలెను. —గాంధి.

—ప్రకృతి పంచాంగము.

ప్రకృతిగ్రంథమాల.

ఇందుండి పాశ్చాత్య (విదేశీయ వైద్య ప్రకృతి)చికిత్స, శాంత (స్వాభావిక) జీవనవిషయిక గ్రంథములు వెలువడును. గ్రంథములన్నిటిని ఎప్పటి వప్పుడు తప్పక తీసికొనుటకు కోర్చుకొని ప్రవేశరుసుము 0-4-0 ముందుగ చెల్లించినట్టి వారిని ప్రకృతిగ్రంథమాలకు శాశ్వతచందాదారులుగ చేర్చుకొనబడుదురు. వారికి ప్రకటింపబడిన గ్రంథములను రు 1-0-0 కు 0-4-0 చొప్పున తగ్గింపు ధరల కీయబడును. పోస్టేజి వేరు. ఈ తగ్గింపుధరలు ప్రకృతిపత్రికా చందాదారులకు కాదుసుమీ!

1. సూర్యకిరణచికిత్స.

పండిత జ్వాలాప్రసాద్ గారి అంగ్ల గ్రంథమున కాంధ్రీకరణము. రు 2 ల రంగు సీసాలు, అద్దములతో సకలరోగములను కుదుర్చుకొను మార్గ మిందు బోధింపబడినది. ఆరోగ్యప్రభాకరమను అనుబంధ సహితము 7 రంగు పటములు గలవు.

అనేకగ్రంథములసారము. రెండవకూర్పు

వెల 0—12—0

2 తొట్టిస్నానములు.

ఇదిఅనేక గ్రంథముల సారము. తొట్టిస్నానముల విషయమై మరి యొకగ్రంథమును చదువనవసరములేదు. వెల 0—8—0.

3 మలబద్ధకము

సకలరోగములకు మూలకారణమగు నీరోగమును అనేక విధములగు చికిత్సా పద్ధతులు చిత్రపటములతో వివరింపబడినది. వెల 0—8—0.

4. ఆరోగ్యాదర్శము

గాంధిమహాత్ముని గ్రంథము. ప్రకృతి వైద్యునిచే తెనిగింపబడినది. కూనె, గాంధిమహాత్ములపటోలు. ఆరోగ్యపటములు గలవు. ఆరోగ్యచికి

త్సావిషయములు సమగ్రముగ వ్రాయబడినవి. ప్రతియింట నుండదగినది. ద్వితీయకూర్పు వెల రు 0—[illegible]—0

తయారగుచున్న గ్రంథములు.

1 ఉపవాసచికిత్స, (2) మైథున చికిత్స, (3) [illegible] (4) హైందవాహారశాస్త్రము (5) ప్రకృత్యభిగమనము (6) ప్రకృతి వాక్కు సంచిక (ఇందు)అనేక విధములగు చికిత్సాపద్ధతులు, వ్యాసములు, పటములు నుండును.

ఇతర గ్రంథములు.

అహింస జాతకము, మాంసభక్షణము, మద్యపానాద్యనేక దురభ్యాసము లిందు ఖండింపబడినవి. జాలిగొలుపు కీర్తనలు, పద్యములుగలవు.

వెల 0—4—0

2 కూనెమహర్షి చరిత్ర, బోధయు 0—4—0

3 ఋషిజీవనప్రకాశము 0—4—0

మతి, నీతి, ఆరోగ్య వ్యనేక విషయములనుగూర్చిన మహాత్మునివాక్యములు.

4 Rishi Jivan Prakasam 0-4-0

(Sacred sayings of saints, sages & seers. Splendid selections, rare collections on various topics for serious reflection.)

5 రోగారోగ్యవివేకము (కూనెమహర్షి) 0—8—0

6 ఆరోగ్యమార్గబోధిని(గాంధిమహాత్మునిది) 0—8—0

7 అద్వైతబోధిని 2—8—0

ఇందులో కొన్ని యాహారమునుగూర్చి అగస్టు ఇంగల్ హార్టుగారు రచించిన (Care free Future) నిర్విచారజీవనము, అను అంగ్లగ్రంథము నకు భాషాంతరీకరణముకలదు. అపూర్వ వేదాంతగ్రంథము

8 కర్మయోగము(స్వామివివేకానంద) 1—0—0

శ్రీ రామతీర్థస్వామి లేఖలు

ఇవి శ్రీ రామతీర్థ స్వాములవారు తమ గురువులవారికి ఉద్యోగావస్థలో వ్రాసిన జాబులు. ఇవి తెనిగింపబడి శ్రీ చెరువు రామకృష్ణరావుగారిచే పరిష్కరింపబడి ప్రతినెల ప్రకృతి పత్రికలో ప్రకటింపబడుచున్నవి. ప్రకృతి పత్రికను తెప్పించుకొని చూడుడు.

యుక్తిప్రకాశము

ఇది విచార సాగర గ్రంథకర్తయగు సాధు నిశ్చలదాసుగారి హిందీ వేదాంతగ్రంథము. ఇది తెనిగింపబడి ప్రతినెల ప్రకృతి పత్రికలో ప్రకటింపబడుచున్నది. ప్రకృతి పత్రిక తెప్పించుకొనుడు.

అ ను భ వా నం ద ము

ఇది శ్రీ పొత్తూరు రామరాజ యోగీంద్రులవారిచే వ్రాయబడిన 13 అధ్యాయముల గ్రంథము. అనేక దురాచార దురభ్యాసములను నిరసించుచు సదాచార సదభ్యాసములను ప్రకృతి జీవనవిధానమును బోధించును. ఆంధ్ర పత్రికలో "సాక్షి" శైలివలె నుండును. 1921 అక్టోబరు నెలనుండి ప్రకృతి పత్రికలో ప్రకటింపబడుచున్నది. ప్రకృతి పత్రిక తెప్పించుకొని చదువుడు.


ఇంకను అనేక గ్రంథములు గలవు.

☞ ఆంధ్రపరిషత్తువారి గ్రంథములన్నియు మావద్ద దొరకును. క్యాటలాగు ఉచితము.

వలయువారిట్లు వ్రాయవలెను.

మేనేజరు, ప్రకృతి ఆఫీసు, బెజవాడ.

ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్, బెజవాడ.



తొట్టిస్నానములు.

తొట్టిస్నానములు, వస్త్రము, ఎనిమా, ఇతరవస్తువులు
సకలరోగములకు సులభచికిత్సలు మొదలగునవి ప్రకృతి పత్రి
కలో ప్రకటింపబడుచున్నవి. ఈ పత్రికలు తెప్పించుకొనిన
యెడల యితరగ్రంథములు చదువ నవసరములేదు.

ఒకటవ సంపుటము (3 సంచికలు)	0—6—
రెండవ సంపుటము (12 సంచికలు)	1—8—
మూడవ సంపుటము (12 సంచికలు)	1—8—

ఇంగ్లీషు అనుబంధముకూడ కావలసినయెడల 0-4-
ఎక్కువ ఖరీదగును.

అడ్రెసు:—

మేనేజరు, ప్రకృతిఆఫీసు,

బెజవాడ.

END OF TITLE